ప్రతినిత్యం తాజా సమాచారంతో నిజాలు నిగ్గుతేలుస్తూ సమకాలిన అంశాలను విశ్లేషణతో ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక
అక్షరం సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక
ADVERSITING HERE
ప్రకటనలకు(అడ్వర్టైజ్‌మెంట్స్ ) కొరకు సంప్రదించండి.
Publisher & Editior:9391690609,office:7893003409
aksharamtsnews@gmail.com https://www.facebook.com/aksharamnewspaper/ https://epaper.aksharamtelugudaily.com/

www.aksharamtelugudaily.com
# సుభ అక్షరం
సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక
బుధవారం 8 నవంబర్ 2023 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా
పేజీలు : 12+12 సంపుటి : 06 సంచిక : 232 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ
CIRCULATED BY : ADILABAB,, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## రాష్ట్రంలో నాలుగు రోజుల పాటు వానలు



# అభ్యర్థిని చూడండి.. అభివృద్ధినీ చూడండి

-తెలంగాణకు దశాబ్దాలుగా కాంగ్రెస్ ద్రోహం
-తెలిసీ పొరపాటు చేస్తే భవిష్యత్తు అంధకారమే
-వాళ్లొస్తే ధరణి ఉండదు, రైతుబంధు రాదు
-3 గంటల కరెంటిచ్చి, మళ్లీ చీకటి రోజులు తెస్తరు
-సింగరేణిని ప్రైవేటుపరం చేసేందుకు బీజేపీ కుట్ర
-49శాతం వాటా కేంద్రానికి వదులుకున్నది కాంగ్రెస్సే
-పదేండ్లలో ఈ పదేండ్లే ప్రశాంతంగా తెలంగాణ గడ్డ
-అంబేద్కర్‌ను కాంగ్రెస్ ఓడిస్తే.. బీఆర్ఎస్ ఆకాశానికెత్తింది
-దళితబంధు పాలిటిక్స్.. ఇలాంటి పథకం ఎక్కడాలేదు
-చెన్నూరు, మంథని, పెద్దపల్లి సభల్లో సీఎం కేసీఆర్



**పెద్దపల్లి/చెన్నూరు/మంథని నవంబర్ 7 (అక్షరం న్యూస్ :**
తెలంగాణ ప్రజల ఆకాంక్ష ఏమిటి? ప్రజలు ఏం కోరుకుంటున్నారు? అనేది బీఆర్ఎస్‌కు మాత్రమే తెలుసు. ఢిల్లీలో బాసులుండే పార్టీలకు, అక్కడోళ్ల అనుమతి లేనిదే అడుగు కూడా వేయని దద్దమ్మలకు తెలంగాణ ప్రజలకు ఏం కావాలో ఎలా తెలుస్తుంది? ఢిల్లీలో బాసులుంటే ఏం జరుగుతుందో కాంగ్రెస్ టికెట్ల పంచాయితీ చూస్తే అర్థమవుతుంది. ఇక్కడోళ్లది ఇంకేమీ ఉండదు. తోలు బొమ్మల లెక్క ఢిల్లీయే నడిపిస్తది. గతంలో కాంగ్రెస్ ఏం చేసింది? పదేండ్లలో బీఆర్ఎస్ ఏం చేసిందో బేరీజు వేసుకుని ఓటెయ్యండి. 'వ్యవసాయానికి 3 గంటలు కరెంటు చాలు అని కాంగ్రెస్‌వాళ్లు అంటున్నారు. మరి సరిపోతదా? రైతుబంధు దుబారా అంటున్నా రు.. దుబారానా? ధరణిని బంగాళాఖాతంలో కలిపేస్తామంటున్నారు.. ధరణి ఉండొద్దా? కాం గ్రెస్‌కు ఓటేస్తే కరెంటు పోతది.. రైతుబంధు పో తది.. ధరణి పోతది.. ఇప్పుడు మీరే ఆలోచించండి.. అభివృద్ధి, సంక్షేమాన్ని తీసేసే కాంగ్రెస్ కావాలా? తెలంగాణ ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న బీఆర్ఎస్ కావాలా? ఏ పార్టీ విధానం ఏమిటనేది కూడా చూడండి. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలవటం పక్కా.. మీ ఎమ్మెల్యే కూడా బీఆర్ఎస్ వ్యక్తి అయితేనే అభివృద్ధి వేగంగా జరుగుతుంది.









# బీజేపీ బీసీ సీఎం నినాదం హాస్యాస్పదం

**ప్రధాని మోదీ వ్యాఖ్యలు అసంబద్ధం**
**పార్టీ అధ్యక్షుడిగా ఉన్న బీసీని తొలిగించి ఇప్పుడు ముఖ్యమంత్రిని చేస్తామంటారా?**
**మీడియాతో ఎమ్మెల్సీ కవిత**

**నిజామాబాద్ , నవంబర్ 7 (అక్షరం న్యూస్):**
బీసీని ముఖ్యమంత్రిగా చేస్తామని బీజేపీ చెప్పుకోవడం హాస్యాస్పదంగా ఉన్నదని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పేర్కొన్నారు. బీసీ సామాజికవర్గానికి చెందిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిని మార్చేసి, ఓసీకి పదవి కట్టబెట్టి ఇప్పుడు ముఖ్యమంత్రిగా బీసీని చేస్తామంటే ప్రజలు నమ్ముతారా? అని ప్రశ్నించారు. మంగళవారం ఆమె నిజామాబాద్‌లో మీడియాతో మాట్లాడుతూ.. తెలంగాణ పర్యటనలో భాగంగా కేసీఆర్ సర్కారుపై ప్రధాని మోదీ చేసిన వ్యాఖ్యలను తప్పుబట్టారు. మోదీ మాట తీరు పూర్తిగా అసంబద్ధంగా ఉన్నదని మండిపడ్డారు.తెలంగాణకు బీజేపీ చేసింది ఏమీ లేదని ఆగ్రహం వ్యక్తంచేశారు. బీజేపీ సబ్ కా సాత్ సబ్ కా వికాస్‌లో తెలంగాణ ప్రస్తావనే లేదని దుయ్యబట్టారు. రాహుల్‌గాంధీ కూడా కాంగ్రెస్ భారత్ జోడో యాత్రలో తెలంగాణ ప్రస్తావన చేయలేదని, మన హక్కుల గురించి మాట్లాడలేదని విమర్శించారు. అటువంటి పార్టీలు మనకు అవసరమా? అని ప్రశ్నించారు. ఈ ఏడాది రాష్ట్ర బడ్జెట్‌లో సీఎం కేసీఆర్ బీసీల కోసం రూ.6,200 కోట్లు కేటాయించారని చెప్పారు.

బీఆర్ఎస్ గెలుపును ఎవ్వరూ ఆపలేరు

మైనార్టీల సంక్షేమానికి బీఆర్ఎస్ ప్రభు త్వం ఎంతో చేసిందని ఎమ్మెల్సీ కవిత వివరించారు. గత పదేండ్లలో 204 పాఠశాలలు పెట్టి లక్ష మందికి విద్యను అందిస్తున్నదని చెప్పారు.బీఆర్ఎస్‌తో పోల్చుకునేంత గొప్ప పనులేవీ కాంగ్రెస్ చేయలేదని విమర్శించారు. నిజామాబాద్ అర్బన్‌లో బీఆర్ఎస్ అభ్యర్థి గణేశ్‌గుప్తాను ప్రజలు ఆదరిస్తారని, బీఆర్ఎస్ గెలుపును ఎవ్వరూ ఆపలేరని చెప్పారు.



## నేటి నుంచి కేటీఆర్
# రోడ్ షోలు

**జీహెచ్ఎంసీ పరిధిలో రోడ్‌షోలు**
**నియోజకవర్గాల్లో రోడ్‌షోలు, బహిరంగ సభలు**

2లో..



## టికెట్లు అమ్మినోడు..
# రాష్ట్రాన్ని అమ్మడా?

**వంద కోట్లకు పటాన్‌చెరు టికెట్ విక్రయం**
**రేవంత్‌పై సొంత పార్టీ నేతల ఆగ్రహం: హరీశ్**
**కాంగ్రెస్ అధిష్ఠానంపై దామోదర అలక**
**హస్తం పార్టీతో జరభద్రం.. నమ్మితే రిస్కే**
**అందోలులో క్రాంతికిరణ్‌ను గెలిపించాలి**
**వైద్యారోగ్యశాఖల మంత్రి హరీశ్‌రావు**




## తెలంగాణ ప్రభుత్వానికి
# హైకోర్టు నోటీసులు

**హైదరాబాద్, నవంబర్ 7 (అక్షరం న్యూస్):**
తెలంగాణ ప్రభుత్వానికి హైకోర్టు నోటీసులు జారీ చేసింది. ఇంటర్నేషనల్ ఆర్బిట్రేషన్‌కు స్థలాన్ని కేటాయించడాన్ని సవాల్ చేస్తూ హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. రూ.3.70 కోట్ల రూపాయల స్థలాన్ని ప్రభుత్వం జీవో విడుదల చేసి ఆర్బిట్రేషన్‌కు ఉచితంగా ఇవ్వడంపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ న్యాయవాది కోటి రఘునాథ్ రావు పిటిషన్ దాఖలు చేశారు. రాయదుర్గ, శేర్లింగంపల్లి మండల పరిధిలో ఆర్బిట్రేషన్‌కు మూడెకరాల స్థలాన్ని ప్రభుత్వం కేటాయిస్తూ జీవో జారీ చేసింది. అయితే ఎలాంటి డబ్బులు తీసుకోకుండా ఆర్బిట్రేషన్‌కు స్థలాన్ని ఇవ్వడంపై పిటిషనర్లు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఆర్బిట్రేషన్‌కు స్థలాన్ని కేటాయిస్తూ ప్రభుత్వం విడుదల చేసిన జీవో నెంబర్ 126పై స్టే ఇవ్వాలని కోర్టును పిటిషనర్లు కోరారు. పిటిషన్‌పై విచారణ జరిపిన కోర్టు... తెలంగాణ ప్రభుత్వానికి కోర్టు నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణను నవంబర్ 21కి హైకోర్టు వాయిదా వేసింది.



# మోదీ.. బీసీలకు చేసిందేంది?

**బీసీ అధ్యక్షుడిని తొలిగించిన ఘనత మీదే**
**కుల గణనపై పదేండ్లుగా దొంగాట**
**బీసీ మంత్రిత్వ శాఖపై మౌనం**



**హైదరాబాద్, నవంబర్ 7 (అక్షరం న్యూస్):**
బీసీలకు పదేండ్లుగా తీవ్ర అన్యాయం చేస్తున్న ప్రధాని మోదీ ఇప్పుడు 'బీసీ సీఎం' హామీ ఇవ్వడం హాస్యాస్పదమని తెలంగాణవాదులు మండిపడుతున్నారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా ఉన్న బీసీ బండి సంజయ్‌ని పదవి నుంచి తొలగించిన విషయాన్ని గుర్తు చేస్తున్నారు. అలాంటి పార్టీ ఒకవేళ తెలంగాణలో గెలిస్తే బీసీని ముఖ్యమంత్రి చేస్తామంటే ఎలా నమ్ముతామని ప్రశ్నిస్తున్నారు. బీజేపీ బీసీలకు 36 టికెట్లు మాత్రమే ఇచ్చిందని గుర్తు చేస్తున్నారు. జనాభాకు తగ్గట్టుగా కనీసం సగం టికెట్లు కూడా ఇవ్వని పార్టీ.. సీఎంను ఎలా చేస్తుందని అడుగుతున్నారు. దీంతోపాటు బీసీ కులగణనపై ఎందుకు తాత్సారం చేస్తున్నారని ప్రశ్నిస్తున్నారు.

ప్రత్యేక మంత్రిత్వశాఖపై మౌనం

దేశ జనాభాలో 70 కోట్ల బీసీ జనాభా ఉన్నదని, కేంద్రంలో ప్రత్యేకంగా మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలన్న డిమాండ్‌ను ఎందుకు పట్టించుకోవడం లేదని బీసీ సంఘాల నేతలు నిలదీస్తున్నారు. తమకు కావాల్సింది ప్రజా ప్రతినిధుల సంఖ్య కాదని, ప్రజల జీవన స్థితిగతులను మార్చగలిగే మంత్రిత్వశాఖ అడుగుతున్నామని

# అభ్యర్థిని చూడండి.. అభివృద్ధినీ చూడండి

లేదంటే దెబ్బే.. అందువల్ల ఆలోచించి ఓటేయండి' అని ప్రజలకు ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు సూచించారు. మంగళవారం చెన్నూరు (మందమర్రి), మంథని, పెద్దపల్లి ప్రజా ఆశీర్వాద సభల్లో సీఎం కేసీఆర్ ప్రసంగించారు. గత వందేండ్ల కాలంలో తెలంగాణ ఈ పదేండ్లలోనే ప్రశాంతంగా ఉన్నదని తెలిపారు. 'కర్ఫ్యూ లేదు, పం చాయితీ లేదు, లొల్లి లేదు, మంచిగా ఉన్నది. అందరం కలిసిమెలిసి బతుకుతున్నాం. అదే కాంగ్రెస్ ఉన్నప్పుడు తెల్లారితే కర్ఫ్యూ, మత కల్లోలాలు. ఆ పంచాయితీలన్నీ ఎవరు పెట్టా రో ఆలోచించండి' అని సూచించారు.

తెలంగాణ ప్రజల ఆకాంక్ష ఏమిటి? ప్రజలు ఏం కోరుకుంటున్నారు? అనేది బీఆర్‌ఎస్‌కు మాత్రమే తెలుసు. ఢిల్లీలో బాసులుండే పార్టీలకు, అక్కడోళ్ల అనుమతి లేనిదే అడుగు కూడా వేయని దద్దమ్మలకు తెలంగాణ ప్రజలకు ఏం కావాలో ఎలా తెలుస్తుంది. ఢిల్లీలో బాసులుంటే ఏం జరుగుతుందో కాంగ్రెస్ టికెట్ల పంచాయితీ చూస్తే అర్థమవుతుంది. ఇక్కడోళ్లది ఇంకేమీ ఉండదు. తోలు బొమ్మల మాదిరే.

ఓటంటే ఆషామాషీ కాదు

ఓటు ప్రజల చేతుల్లో ఉండే వజ్రాయుధమ ని, అది ప్రజల తలరాతను మారుస్తుందని సీఎం కేసీఆర్ తెలిపారు. ఆషామాషీగా, తమాషాగా, నాలుగు పైసలకు ఆశపడి, ఎవడో చెప్పిండడి ఓటు వేస్తే ఐదేండ్ల కష్టపడాల్సి వస్తదని హెచ్చరించారు. చాలా జాగ్రత్తగా ఓటు వేయాలని సూచించారు. బీఆర్‌ఎస్ తెలంగాణ కోసం పుట్టిన పార్టీ అని, తమకు ఢిల్లీలో బాసులెవరూ ఉండరని, తెలంగాణ ప్రజలే బీఆర్‌ఎస్‌కు బాసులని స్పష్టంచేశారు. కాంగ్రెస్, బీజేపీ నేతలు ఢిల్లీ బాసులకు సలాం చేయాల్సిందేనని చెప్పారు. బీఆర్‌ఎస్ పార్టీ 15 ఏండ్లు ఉద్య మం చేసి, అనంతరం పదేండ్లు అధికారంలో ఉండి ఏమేమి పనులు చేసిందో మీ కండ్ల ముందే ఉన్నాయని, వాటిని గమనించాలని కోరారు. 'తెలంగాణ ప్రజల ఆకాంక్ష ఏమిటి? ప్రజలు ఏం కోరుకుంటున్నారు? అనేది బీఆర్‌ఎస్‌కు మాత్రమే తెలుసు. ఢిల్లీలో బాసులుండే పార్టీలకు, అక్కడోళ్ల అనుమతి లేనిదే అడుగు కూడా వేయని దద్దమ్మలకు తెలంగాణ ప్రజలకు ఏం కావాలో ఎలా తెలుస్తుంది' అని విమర్శించారు. గతంలో కాంగ్రెస్ ఏం చేసిం ది? పదేండ్లలో బీఆర్‌ఎస్ ఏం చేసిందో బేరీజు వేసుకుని ఓటెయ్యాలని సూచించారు. '13 లక్షల కుటుంబాలకు కల్యాణలక్ష్మి ఇచ్చాం.

కేసీఆర్ కిట్ తీసుకొచ్చాం. కంటివెలుగు పెట్టాం. చేనేతల ఉపాధి కోసం బతుకమ్మ చీరలు పం చుతున్నాం. దళిత జాతికి దళితబంధు, బస్తీ దవాఖానలు, పల్లె దవాఖానలు, అమ్మ ఒడి వాహనాలు ఎన్నో పెట్టాం. జిల్లాకో మెడికల్ కాలేజీ పెట్టి ఏడాదికి 10 వేల మంది డాక్టర్లను తయారు చేస్తున్నాం. బీసీలకు తలా రూ.లక్ష ఇస్తున్నాం. నాయీబ్రాహ్మణులకు, రజకులకు 250 యూనిట్ల ఉచిత విద్యుత్తు ఇస్తున్నాం. దేశాన్ని, తెలంగాణను ఏండ్ల తరబడి పాలించిన కాంగ్రెస్, బీజేపీ నేతలు ఇటువంటి వాటిగురించి ఏనాడైనా ఆలోచనైనా చేశారా?' అని ప్రశ్నించారు. బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలను గెలిపిస్తేనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యమని, వేరేవాళ్లు గెలిస్తే రాష్ట్రం మళ్లీ అధోగతి పాలవుతుందని అన్నారు. చెన్నూరు చైతన్యముండే, ఉద్యమాలు జరిగిన నేల అని, అందుకే అందరూ ఓటేసే ముందు అన్నీ ఆలోచించాలని కోరారు.

కాంగ్రెసోళ్లకు డిపాజిట్లు కూడా రావొద్దు

రాష్ట్రంలో మళ్లీ దళారీ రాజ్యం తెచ్చేందుకు కాంగ్రెస్ ప్రయత్నిస్తున్నది కేసీఆర్ విమర్శించారు. 'కేసీఆర్ మొండి కాబట్టి ..అనుకున్నది సాధిస్తాడు కాబట్టి.. రైతులు కచ్చితంగా బాగుపడాలని గట్టి నిర్ణయం తీసుకున్నడు కాబట్టి 24 గంటల కరెంట్ సాధ్యమైంది. ఇప్పుడీ దొంగలొచ్చి 24 గంటల కరెంట్ తీసేస్తాం అంటున్నారు. ఉత్తమ్‌కుమార్‌రెడ్డి రైతుబంధు దుబారా అంటున్నాడు. ధరణిని తీసేస్తే రైతుబంధు ఎట్లొస్తది? వడ్లమ్మిన పైసలు ఎట్లొస్తయ్? రైతు చనిపోతే రైతు బీమా ఎట్లొస్తది? ఇవన్నీ ఆలోచించి ఓటేయండి' అని సూచించారు.

ధరణి పోర్టల్‌ను తీసేందుకు కాంగ్రెస్ పార్టీ ఈరోజు గొడ్డలి భుజంమీద పెట్టుకుని బయలుదేరింది. గవర్నమెంట్ తన వద్ద ఉన్న అధికారాన్ని రైతులకు ధారపోసింది. ఈ అధికారాన్ని ఉంచుకుంటారా? పోగొట్టుకుంటారా? మీరే ఆలోచించుకోండి. ధరిణిని తీసేస్తే రైతుబంధు ఎట్లొస్తది? వడ్లమ్మిన పైసలు ఎట్లొస్తయ్? రైతు చనిపోతే రైతు బీమా ఎట్లొస్తది? ఇవన్నీ ఆలోచించి ఓటేయండి.

అంబేద్కర్‌ను బీఆర్‌ఎస్ ఆకాశానికెత్తింది

దళిత జనోద్ధారకుడైన బీఆర్ అంబేద్కర్‌ను కాంగ్రెస్ పార్టీయే ఓడించిందని సీఎం కేసీఆర్ గుర్తుచేశారు. నేటి తరం ఇలాంటి వాస్తవాలను గ్రహించాలని సూచించారు. 'అంబేదర్ మహాశయుడు అనేక పోరాటాలు చేశారు. ఆయనను పార్లమెంట్ ఎన్నికల్లో ఓడగొట్టింది కాంగ్రెస్ పా ర్టీయే. ఆయన చెప్పిన సిద్ధాంతాన్ని కాంగ్రెస్ అ మలు చేయలేదు. ఇవాళ తెలంగాణ ప్రభుత్వం అంబేదర్ ఆశయాలను సాధిస్తున్నది. ప్రపంచంలోనే ఎకడా లేనంత ఆకాశమంత ఎత్తు 125 అడుగుల అంబేదర్ విగ్రహాన్ని హైదరాబాద్‌లో పెట్టుకున్నాం. ముఖ్యమంత్రి, మంత్రు లు కూర్చుండే సెక్రటేరియట్‌కు కూడా బీఆర్ అంబేదర్ సచివాలయం అని పేరుపెట్టుకు న్నాం. ఏ రాష్ట్రంలో ఏ ముఖ్యమంత్రీ ఈ పనిచేయలేదు. కాంగ్రెస్ 75 ఏండ్ల క్రితమే ఏదైనా స్పెషల్ గ్రోత్ ఇంజిన్ పెట్టి అభివృద్ధి కార్యక్రమా లు చేపడితే అనాడే దళితజాతి బాగుపడేది. బీఆర్‌ఎస్ ప్రభుత్వం చేపట్టిన దళితబంధు దేశంలో నే పెద్ద పొలికేక కార్యక్రమం. దళితబంధు ప్రతి కుటుంబానికి అందేవరకు బీఆర్‌ఎస్ ప్రభుత్వం పని చేస్తుంది అని' కేసీఆర్ స్పష్టం చేశారు.

సింగరేణిలో 49% ఇచ్చింది కాంగ్రెసే

సింగరేణిలో 49 శాతం వాటాను కేంద్రానికి కట్టబెట్టింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని సీఎం కేసీఆర్ విమర్శించారు. ఇప్పుడు బీజేపీ సింగరేణిని ప్రైవేటీకరణ చేయాలని చూస్తున్నదని మండిపడ్డారు. 'తెలంగాణ కొంగు బంగారం సింగరేణి. ఈ సంస్థకు 134 ఏండ్ల చరిత్ర ఉన్న ది. ఇది మనకు ప్రకృతి ప్రసాదించిన వరం. తెలంగాణలో వెయ్యికోట్ల టన్నుల (10 బిలియన్) టన్నుల బొగ్గు ఉన్నది. ఇప్పటివరకు ఒకటిన్నర బిలియన్ టన్నుల బొగ్గు కూడా వెలికి తీయలే. ఇంకా 850 కోట్ల టన్నుల బొగ్గు ఉన్నది. అసొంటి సింగరేణిని మునగ గొట్టినోడు ఎవడు? నాటి కాంగ్రెస్ ప్రభుత్వం పరిపాలన చేతగాక కేంద్రం దగ్గర అప్పులు తెచ్చిం ది. ఆ అప్పులు తిరిగి కట్టలేక సింగరేణిలో కేంద్రానికి వాటాను కట్టబెట్టింది.

ఇంతచేసి ఇప్పుడు ఫోజులు కొట్టడానికి కాంగ్రెస్ పార్టీకి సిగ్గుండాలె. సింగరేణిని ఎవడమ్మిండు? 49 శాతం వాటాను కేంద్రానికి కట్టబెట్టింది కాం గ్రెస్ పార్టీ కాదా? ఓట్ల కోసం కాంగ్రెస్ నాయకులు సింగరేణి ప్రాంతాలకు వస్తే కార్మికులు నిలదీయాలి' అని సూచించారు. తెలంగాణ ఏర్పడక ముందు సింగరేణికి రూ.414 కోట్ల లాభం ఉండేదని, తెలంగాణ వచ్చినంక ప్రణాళికతో ముందుకు పోవడంతో ఇప్పుడు రూ.2,184 కోట్ల లాభానికి చేరుకుందని తెలిపారు. కార్మికులకు దసరా, దీపావళి బోనస్ మునుపెన్నడూ రూ.3-4 వందల కోట్లు కూడా ఇవ్వలేదని, ఈ ఏడాది రూ.1000 కోట్ల లాభాలను కార్మికులకు పంచుకున్నామని గుర్తుచేశారు. కాంగ్రెస్ పాలనలో లాభాల్లో కార్మికులకు 18 శాతమే వాటా ఇచ్చారని, ఇప్పుడు 32 శాతం వాటా ఇస్తున్నామని తెలిపారు. ఒకో కార్మికునికి సగటున రూ.2.5 లక్షల వరకు వస్తున్నదని పేర్కొన్నారు.

గతంలో సింగరేణి కార్మికులకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలంటే పెద్దపెద్ద పైరవీలుండేవని, ఇప్పుడు సింగరేణి వ్యాప్తంగా 45 వేల మంది కార్మికులకు ఇండ్ల స్థలాలు ఇచ్చామని చెప్పారు. 'డిపెండెంట్ ఉద్యోగాలను ఊడగొట్టింది కూడా కాంగ్రెస్ పార్టీనే. కాంగ్రెస్, కమ్యూనిస్టు యూనియన్‌లే డిపెండెంట్ ఉద్యోగాల ఫైల్ మీద సంతకం పెట్టినయ్. మళ్లీ బీఆర్‌ఎస్ అధికారంలోకి వచ్చినంకనే డిపెండెంట్ ఉద్యోగాలను పునరుద్ధరించినం. అంతకుముందు పదేండ్లు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ఇచ్చిన ఉద్యోగాలు కేవలం 6,400. గత పదేండ్లలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం కల్పించినవి 19,400. వాళ్లకు మాకు ఉన్న తేడా ఇదీ. కార్మికులు ఇండ్లు కట్టుకుంటమంటే రూ.10 లక్షల రుణం ఇస్తున్నం' అని కేసీఆర్ వివరించారు. ప్రధాని మోదీ సింగరేణిని ప్రైవేటీకరించాలని, రెండు గనులపై కేంద్రం గురి పెడితే బాల్క సుమన్‌తోపాటు అందరం కలిసే అడ్డుకున్నామని గుర్తుచేశారు.

నిఖార్సయిన నేతలు కావాల్నా? సూట్‌కేస్‌లతో వచ్చేటోళ్లు కావాల్నా?

నిఖార్సయిన నేతలు కావాలో.. సూట్‌కేస్‌లతో వచ్చే నాయకులు కావాలో ప్రజలు ఆలోచించి ఓటెయ్యాలని సీఎం కేసీఆర్ సూచించారు. బాల్క సుమన్ మీ మధ్యనే పెరిగిన, మీ రే పెంచిన నిజాయితీ గల బిడ్డ అని, కాంగ్రెస్ నుంచి పోటీచేసే వ్యక్తి సూట్‌కేస్‌లతో మిమ్మల్ని కొనేయ్యాలని చూసే వ్యక్తని ప్రజలకు తెలిపారు. బాల్క సుమన్‌ను 60 వేల మెజార్టీతో గెలిపిస్తే మందమర్రికి డిగ్రీ కాలేజీ మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. 'బాల్క సుమన్ తెలంగాణ ఉద్యమంలో కొట్లాడిండు. జైలుకు వెళ్లిండు. తెలంగాణ తెచ్చేదాకా కొట్లాడిండు. మీ ఆశీర్వాదంతో మొదట ఎంపీ అయిండు. ఆ తర్వాత చెన్నూరు ఎమ్మెల్యే అయిండు. సుమన్ రాక ముందు, వచ్చిన తర్వాత చెన్నూరు ఎలా అభివృద్ధి చెందిందో ఆలోచించాలి. సూట్ కేసులతో వచ్చే దోపిడీ దారులు కావాలో.. జేబులో పైసా లేకుండా వచ్చే సింహం లాంటి వ్యక్తి కావాలో ప్రజలే నిర్ణయించాలి' అని కేసీఆర్ సూచించారు. ఓటే వజ్రాయుధమని, విచక్షణతో ఓటెయ్యాలని కోరారు. అంతకంటే ముఖ్యంగా అభ్యర్థి వెనకున్న పార్టీ గురించి ఆలోచించాలని తెలిపారు.

బీసీ బిడ్డలకు అవకాశం రావడంలేదని అంటున్నారు. అవకాశం వచ్చినకాడ చైతన్యం ఏమవుతున్నది? ప్రతి బీసీ ఇంట్లో, ప్రతి ఎస్సీ ఇంట్లో, ప్రతి ఎస్టీ ఇంట్లో చర్చ జరగాలి. ఒక బీసీ నాయకుడు బలంగా ఎదిగి పనిచేస్తుంటే ఎందుకు ఆయన్ను ఇబ్బంది పెట్టాలి? అవకాశాలు వచ్చేదే తక్కువ మందికి. వచ్చినప్పుడు బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ తదితర బలహీనవర్గాల్లో ఐక్యత ఎందుకు లోపిస్తున్నది? బీసీ విద్యార్థులు, ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగులు చైతన్యాన్ని ప్రదర్శించాలి.

మధుని గెలిపిస్తే.. మంథని బాధ్యత నాదే

మంథనికి ఎవరు ఏం చేశారో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదని, పీవీ నర్సింహారావు హయాంలో మొదలుపెట్టిన రింగురోడ్డును పుట్ట మధు ఎమ్మెల్యే అయ్యాకే పూర్తిచేశారని సీఎం కేసీఆర్ గుర్తు చేశారు. మధు తన తో మాట్లాడి, బతిమిలాడి కొన్ని వందల కిలోమీటర్ల రోడ్లను అభివృద్ధి చేశారని తెలిపారు. మంథనిలో ఇప్పుడున్న ఎమ్మెల్యే మూడుసార్లు ఎమ్మెల్యేగా ఉన్నారని, మంత్రిగా పనిచేశారని, వాళ్ల నాయన అసెంబ్లీ స్పీకర్‌గా పనిచేశారని, మరి మంథనికి ఏం చేశారని ప్రశ్నించా రు. 'బీసీ బిడ్డలకు అవకాశం రావడంలేదని అంటున్నారు. అవకాశం వచ్చినకాడ చైతన్యం ఏమవుతున్నది? ప్రతి బీసీ ఇంట్లో, ప్రతి ఎస్సీ ఇంట్లో, ప్రతి ఎస్టీ ఇంట్లో చర్చ జరగాలి. ఒక బీసీ నాయకుడు బలంగా ఎదిగి పనిచేస్తుంటే ఎందుకు ఆయన్ను ఇబ్బంది పెట్టాలి? అవకాశాలు వచ్చేదే తక్కువ మందికి. వచ్చినప్పుడు బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ తదితర బలహీనవర్గాల్లో ఐక్యత ఎందుకు లోపిస్తున్నది? బీసీ విద్యార్థులు, ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగులు చైతన్యాన్ని ప్రదర్శించాలి' అని సూచించారు.

మట్టిపనికైనా ఇంటోడు కావాలని, హైదరాబాద్‌లో ఉండేవాళ్లకు ఓట్లు వేస్తే ఏం ఫలితం ఉం టదని ప్రశ్నించారు. 'ఎర్రిలో పడి ఓటువేస్తే లాభంలేదు. ఇక్కడే ఉండి ముడ్డికి మన్నంటంగ తిరిగినోడే సిపాయి. వాడే గెలవాలి. వాళ్లు గెలిస్తేనే మనం బాగుపడతాం. అంతేతప్ప టూరిస్ట్‌గా వచ్చి, చేతులు ఊపి మాట్లాడేవాళ్లతోని ఏం కాదు. ఒక బీసీ బిడ్డకు అవకాశం వచ్చింది. చైతన్యం చూపెట్టి తప్పకుండా పుట్టమధును గెలిపించండి. నేనే ఒకరోజంతా మం థనిలో ఉండి, అవసరమైతే ఒక వెయ్యికోట్లు మంజూరుచేసి మంథనిని తీర్చిదిద్దే బాధ్యత తీసుకుంటా' అని హామీ ఇచ్చారు. 'మంథని ప్రజల అవసరాలు పుట్ట మధుకు బాగా తెలుసు. మండల నాయకులను పిలుచుకొని అందరం కూర్చొని, ఆఫీసర్లను కూడా కూర్చోబెట్టుకొని ఏమేమి కావాల్నో చేసిపెట్టే బాధ్యత నాదే. ఈ విషయాన్ని గ్రామగ్రామాన చెప్పాలని కార్యకర్తలు, నాయకులకు విజ్ఞప్తిచేశారు. మంథని వెనుకబడిన ఏరియా కాబట్టి ప్రత్యేక నిధి సమకూర్చి మధు ఆధ్వర్యంలో అన్ని పనులు చేసుకుందాం' అని వివరించారు.

మనోహర్‌రెడ్డి గెలిస్తే.. పెద్దపల్లి మరింత పెద్దగైతది

తెలంగాణలో పదేండ్లలోనే వందేండ్ల అభివృద్ధి జరిగిందని, పెద్దపల్లి పదేండ్ల క్రితం ఎ ట్లుండేది? ఇప్పుడు ఎట్లయిందో చూస్తే ఈ వి షయం తెలిసిపోతుందని సీఎం కేసీఆర్ అన్నా రు. 'పెద్దపల్లి బరిలో ఉన్న మనోహర్‌రెడ్డి వి ద్యావేత్త.. ఎమ్మెల్యే అయ్యాడు. నిస్వార్థంగా పని చేస్తడు. ఈ పదేండ్లలో ఒకరోజు కూడా వ్యక్తిగత పనుల గురించి అడగలేదు. పెద్దపల్లి పనులు.. ఆయకట్టుకు నీళ్లు వస్తలేవు. మీద మోటర్లు పెడుతున్నారని నాకు చెప్పేవారు. ఓ దెల శ్రీరాంపూర్‌కు నీల్లు పోవాలని అడిగారు. రైతుల గురించి తపన పడిండు. పదేండ్ల కింద నే రూ.40 లక్షలు ఖర్చు పెట్టి ప్రతి ఊరికి మొ క్కలు పంపిణీ చేసిండు. నియోజకవర్గం బాగుపడాలని ఆలోచిస్తడు. ఆయనకు డ్రామాలు, నాటకాలు వేసుడు రాదు. దొంగ దీక్షలు చేసుడు ఆయనకు రాదు. సాదాసీదాగా మీ మధ్య ఉండే వ్యక్తి. మీ కోసం పనిచేసే వ్యక్తి. లక్ష ఓట్ల మెజార్టీతో మనోహర్ రెడ్డిని గెలిపించాలి' అని కేసీఆర్ కోరారు.

ప్రజల ఆలోచనా సరళి మారనంత వరకు సూట్‌కేసు బాపత్ గాళ్లు వస్తనే ఉంటరు. వాళ్ల బలమంతా డబ్బే. వాళ్లు ఎకడా కనిపించరు. కానీ ఎలక్షన్లు రాంగనే వస్తరు. రెండు సీసలు తాగిపో అంటరు. ఇంతకూ.. నీ ఇంట్లేమన్న లగ్గముందా? ఏమన్నా కార్యముందా? సీసలు ఎందుకిస్తున్నడన్నది ఆలోచించాలి.

తెలంగాణ దశాబ్దాల దుస్థితికి కారణం కాంగ్రెస్సే

ఉన్న తెలంగాణను ఊడగొట్టి ముం చిందే కాంగ్రెస్ పార్టీ అని సీఎం కేసీఆర్ మండిపడ్డారు. 'కాంగ్రెస్ పార్టీ ఈ దేశం లో, రాష్ట్రంలో ఏకబిగిన 50 ఏండ్లు అధికారంలో ఉన్నది. 1956 వరకు ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని ప్రజల అభీష్టానికి వ్యతిరేకంగా ఊడగొట్టిందే కాంగ్రెస్ పార్టీ. సిటీ కాలేజీలో ఇడ్లీ సాంబార్ గోబ్యాక్ అనే ఉద్యమం జరుగుతుంటే ఏడుగురు విద్యార్థులను కాల్చిచంపి, ఎన్ని విజ్ఞప్తులు చేసినా వినకుండా తెలంగాణను ఆంధ్రలో కలిపిం ది. దాంతో 58 ఏండ్లు గోస పడ్డాం. మలిదశ ఉద్యమాన్ని సైతం అణచివేయాలని ప్ర యత్నించింది కాంగ్రెస్ కాదా?చావు నోట్లో తలకాయబెట్టి మొండిగా పోరాడితే విధిలేని పరిస్థితుల్లో తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చింది. మీరంతా సాక్షులే' అని అన్నారు.

## మోదీ.. బీసీలకు చేసిందేంది?

చెప్తున్నా రు. మంత్రులుగా బీసీలు ఉంటే ఆయా శాఖలకే పరిమితం అవుతారని, బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఉంటే దేశంలోని 70 కోట్ల జనాభా అభివృద్ధి గురించి ఆలోచించి, పథకాలు అమలు చేస్తారని పేర్కొంటున్నారు. 2014లో తెలంగాణ తొలి శాసనసభ సమావేశాల్లోనే 'బీసీలకు ప్రత్యేక మంత్రిత్వశాఖ ఏర్పాటు చేయాలి' అని ఏకగ్రీవ తీర్మానం చేసిన విషయాన్ని గుర్తు చేస్తున్నారు. మోదీ బీసీ మంత్రిత్వ శాఖపై ప్రకటన చేసే అవకాశం ఉన్నదంటూ బీజేపీ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ చెప్పారని, అయినా ఎందుకు ప్రకటించలేదని బీసీ సంఘాలు ప్రశ్నిస్తున్నాయి. మెడికల్ కాలేజీలు, డెంటల్ కాలేజీల్లో బీసీలకు సీట్లు ఇస్తున్నామని మోదీ చేస్తున్న ప్రకటనపై తెలంగాణవాదులు మండిపడుతున్నారు. కేంద్రం తెలంగాణకు ఒక్క మెడికల్ కాలేజీ కూడా ఇవ్వలేదని గుర్తు చేస్తున్నారు. ప్రధాని మోదీ తెలంగాణను ఏవిధంగా అభివృద్ధి చేస్తారో చెప్పకుండా కుటుంబ పాలన అంటూ రొడ్డకొట్టుడు ఉపన్యాసాలకే పరిమితం అయ్యారని విమర్శిస్తున్నారు.

కులగణనపై చేతులెత్తేసిన బీజేపీ సర్కార్!

బీజేపీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు బీసీ కులగణన చేయాలని డిమాండ్ చేసిందని, అధికారంలోకి వచ్చిన తర్వాత చేతులు ఎత్తేసిందని పలువురు ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. 2018లో కుల గణన చేస్తామని హామీ ఇచ్చి, మూడేండ్లలోనే మాట మార్చిందంటూ దుమ్మెత్తిపోస్తున్నారు. 2021 అక్టోబర్‌లో తెలంగాణతోపాటు అనేక రాష్ట్రాలు 'బీసీ కులగణన నిర్వహించాలి' అని తీర్మానం చేసి కేంద్రానికి పంపినా ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నిస్తున్నారు.

## రాష్ట్రంలో నాలుగు రోజుల పాటు వానలు

హైదరాబాద్ : తెలంగాణలో వర్షాలపై వాతావరణ శాఖ కీలక అప్డేట్ ఇచ్చింది. రాష్ట్రంలో నాలుగు రోజుల పాటు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఆగ్నేయ అరేబియా సముద్రం, లక్షద్వీప్ ప్రాంతం నుంచి పశ్చిమ మధ్య బంగాళాఖాతం మధ్య అల్పపీడన ద్రోణి కొనసాగుతోంది. దీని ప్రభావంతో దక్షిణ భారతదేశంలోని పలు ప్రాంతాల్లో తేలికపాటి నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశముంది. తెలంగాణ, ఏపీ, కేరళ, తమిళనాడు, కర్నాటక, అండమాన్ నికోబార్ దీవుల్లో వర్షాలు కురుస్తాయని వెల్లడించింది.

ఈశాన్య రుతుపవనాల కారణంగా తెలంగాణలోని పలు జిల్లాల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తారు వర్షాలు కురుస్తాయని ఐఎండీ అంచనా వేసింది. వచ్చే నాలుగు రోజులు హైదరాబాద్, మహబూబ్‌నగర్, వికారాబాద్, నల్లగొండ, సూర్యాపేట, నారాయణ పేట, రంగారెడ్డి జిల్లాల్లో వర్షాలు కురుస్తాయని చెప్పారు. మేడ్చల్ మల్కాజిగిరి, వరంగల్, ములుగు, కొత్తగూడెం జిల్లాల్లోనూ అక్కడక్కడా వర్షాలు కురుస్తాయని తెలిపారు.

ఇక రాష్ట్రంలో పగటి ఉష్ణోగ్రతలు 30 డిగ్రీల సెల్సియస్ కంటే ఎక్కువగా ఉండే అవకాశం ఉందని చెప్పారు. రాత్రి సమయాల్లో ఉష్ణోగ్రతలు 22 డిగ్రీల సెల్సియస్‌గా పడిపోతాయన్నారు. హైదరాబాద్ సహా పొరుగు జిల్లాల్లో వర్షాలు కురుస్తాయన్నారు. రానున్న మూడు రోజుల్లో ఉష్ణోగ్రతల్లో స్వల్ప తగ్గుదలతో పాటు రాష్ట్రవ్యాప్తంగా పలు చోట్ల వర్షాలు కురుస్తాయని చెప్పారు.

## టికెట్లు అమ్మినోడు. రాష్ట్రాన్ని అమ్మడా?

**సంగారెడ్డి, నవంబర్ 7 (అక్షరం న్యూస్):**

కాంగ్రెస్‌లో ఎమ్మెల్యే టికెట్లు అమ్ముకుంటున్నారని, వారికి అధికారం అప్పగిస్తే రేపు తెలంగాణను సైతం అమ్ముకుంటారని ఆర్థిక, వైద్యారోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు విమర్శించారు. కాంగ్రెస్ పార్టీని నమ్మకుంటే రిస్కు అని, తెలంగాణను అభివృద్ధి పథంలో నడుపుతున్న ఏకైక లీడర్ కేసీఆర్‌ను గెలిపిస్తేనే రాష్ట్ర భవిష్యత్తు భద్రంగా ఉంటుందని చెప్పారు. సంగారెడ్డి జిల్లా అందోలులో మంగళవారం నిర్వహించిన నియోజకవర్గ బీఆర్‌ఎస్ బూత్‌స్థాయి ఇన్‌చార్జిల సమావేశంలో మంత్రి హరీశ్‌రావు, ఎమ్మెల్యే అభ్యర్థి చంటి క్రాంతికిరణ్, జడ్పీచైర్‌పర్సన్ మంజుశ్రీ జైపాల్‌రెడ్డి, స్టేట్ ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ మఠం భిక్షపతి, బీఆర్‌ఎస్ నేతలు ఫారూఖ్ హుస్సేన్, జైపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ఓ అతుకుల బొంత అని విమర్శించారు. సంగారెడ్డి జిల్లాలో ఇద్దరు నేతలకు టికెట్ ఇప్పిస్తానని దామోదర రాజనర్సింహ మాట ఇచ్చి టికెట్ ఇప్పించలేదని, దీంతో పార్టీ అధిష్ఠానంపై అలిగారని పేర్కొన్నారు. పటాన్‌చెరు కాంగ్రెస్ టికెట్‌ను వందకోట్లకు అమ్ముకున్నారని సొంత పార్టీ నేతలే ఆందోళనలు చేస్తున్నారని గుర్తుచేశారు. సొంత పార్టీ నేతల దిష్టిబొమ్మలు, ఫ్లెక్సీలు దహనం చేయడమే ఇందుకు నిదర్శనమని చెప్పారు.

కాంగ్రెస్‌లోని మరికొందరు నేతలు తమకు వందకోట్లు రాలేదని బాధపడుతున్నారని ఎద్దేవాచేశారు. ఎమ్మెల్యే టికెట్లు అమ్ముకుంటున్న కాంగ్రెస్‌కు అధికారం అప్పగిస్తే రాష్ట్రాన్ని ఆగం చేస్తుందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. కాంగ్రెస్‌లో కుర్చీల కొట్లాట సాగుతుందని వెల్లడించారు. కాంగ్రెస్‌లోని 32 మంది నాయకులు సీఎం పదవి కోసం పోటీపడుతున్నట్టు తెలిపారు. బీఆర్‌ఎస్ పార్టీలో ఒకరే లీడర్, ఒక్కరే సీఎం అదీ కేసీఆర్ అని తెలిపారు. తెలంగాణ కోసం అహర్నిశలు కష్టపడి పనిచేస్తున్న కేసీఆర్ వైపు ప్రజలు నిలబడాలని, హ్యాట్రిక్ సీఎంగా గెలిపించాలని కోరారు.

పదిసీట్లు గెలుస్తాం.. క్రాంతిని భారీ మెజార్టీతో గెలిపించాలి

ఉమ్మడి మెదక్ జిల్లాలోని 10 అసెంబ్లీ స్థానాల్లో బీఆర్‌ఎస్‌ను గెలిపించటమే తన లక్ష్యం అన్నారు. బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు రాబోయే 23 రోజుల చిత్తశుద్ధితో పార్టీ గెలుపుకోసం పనిచేయాలని పిలుపునిచ్చారు. 11 సార్లు కాంగ్రెస్‌కు ఓటు వస్తే కాంగ్రెస్ కనీసం కరెంటు ఇవ్వలేదు, నీళ్లు ఇవ్వలేదు, రోడ్లు వెయ్యలేదని విమర్శించారు. ఇప్పుడు ఓటు వేస్తే రాష్ట్రాన్ని రిస్క్‌లో పడేసినట్టేనని హెచ్చరించారు. కర్ణాటకలో 5 గంటల కరెంటు ఇస్తున్నామని స్వయంగా ఆ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ ఒప్పుకొన్నారని, రేపు ఆ పార్టీ వస్తే మన రాష్ట్రంలోనే అదే పరిస్థితి వస్తుందని చెప్పారు.
సీఎం కేసీఆర్ హయాంలోనే రాష్ట్రం, జిల్లా అభివృద్ధి చెందిందని తెలిపారు. అందోలు బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చంటి క్రాంతికిరణ్‌ను కార్యకర్తలు, ఓటర్లు భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఇతర పార్టీ నేతలను గెలిపిస్తే వారు హైదరాబాద్‌కే పరిమితం అవుతారని తెలిపారు. అందోలు నియోజకవర్గంలో కాంత్రికిరణ్‌ను గెలిపిస్తామని బీఆర్‌ఎస్ బూతుస్థాయి ఇన్‌చార్జిలు, పార్టీ నాయకులు, కార్యకర్తలతో మంత్రి హరీశ్‌రావు ప్రత్యేకంగా ప్రతిజ్ఞ చేయించారు.

# గండగలపాడు లో మదన్ లాల్ కు ఘన స్వాగతం..

### ఆదరించండి ఆశీర్వదించండి ..బానోత్ మదన్ లాల్

**ఖమ్మం/ వైరా నవంబర్ 7 (అక్షరంన్యూస్)**



వైరా మున్సిపాలిటీ పరిధిలోని 10 వార్డు గండలపాడు లో మంగళవారం వైరా నియోజకవర్గ బీఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థి బాణోత్ మదన్ లాల్ కు గండగలపాడు ప్రజలు పెద్ద ఎత్తున ఘన స్వాగతం పలికారు. గ్రామ సమీపంలోని సాయిబాబా ఆలయంలో ఆంజనేయ స్వామి ఆలయంలో మదన్ లాల్ పూజలు నిర్వహించారు. మదన్ లాల్ కు మహిళలు పెద్ద ఎత్తున హారతులు ఇచ్చి స్వాగతం పలికారు. అనంతరం గండలపాడులో పర్యటించిన మదన్ లాల్ ఎమ్మెల్యే రాములు నాయక్ తో కలిసి మాట్లాడుతూ వైరా నియోజకవర్గ బీఆర్ ఎస్ పార్టీ అభ్యర్థిగా కారు గుర్తుపై పోటీ చేస్తున్న నన్ను ఆశీర్వదించి అండగా ఉండి కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని అన్నారు. ఎన్నికల సమయంలో ఎంతోమంది నాయకులు వస్తూ పోతూ ఉంటారని కానీ ఎప్పుడూ ఒకే విధంగా ఉంటూ నిత్యం మీ మధ్యలోనే ఉండి మీకు సేవ చేస్తానని అన్నారు. రైతుబంధు రైతు బీమా అందించి వ్యవసాయ రంగానికి రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ పెద్దపీట వేశారని తెలిపారు .మరోసారి తెలంగాణ రాష్ట్రంలో మరిన్ని సంక్షేమ పథకాలు అందించి ముందుకు పోయేందుకు ముఖ్యమంత్రిగా
కేసీఆర్ ను మూడోసారి చేసుకోవలసిన బాధ్యత మనందరిపై ఉందన్నారు ..కేసీఆర్ వస్తేనే సంక్షేమం జరుగుతుందని ఆయన తెలిపారు.
ఈ కార్యక్రమంలో. మున్సిపాలిటీ వైస్ చైర్మన్ ముళ్ళపాటీ సీత రాములు,
బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బాణా వెంకటేశ్వరావు, దిశా కమిటీ సభ్యులు కట్టా కృష్ణర్జునరావు ,దొంతేబోయన గోపి ,దోంతేబోయన రాణి ,వర్తక సంఘం అధ్యక్షులు కౌన్సిలర్ వనమా విశ్వేశర రావు,కౌన్సిలర్ డాక్టర్ కోటాయ్య,కౌన్సిలర్ మాదినైని సునీత ప్రసాద్, ,ఎంపీపీ వేల్పుల పావని, జడ్పిటిసి నంబూరి కనకదుర్గ, వైరా వ్యవసాయ మార్కెట్ చైర్మన్ పసుపులేటి మోహనరావు, ముసలమడుగు ఎంపిటీసీ శీలం వెంకటరామిరెడ్డి, బీఆర్ఎస్ జిల్లా నాయకులు డాక్టర్ కాపా మురళీకృష్ణా, మాదినేని రామనారాయణ ,మోరంపూడి ప్రసాద్, భూమాత కృష్ణమూర్తి ,కొత్తా వెంకటేశ్వరావు,పుర్ణకంటి రామారావు,పుర్ణకంటి లక్ష్మణ్,బోయినపల్లి క్రిష్ణా మూర్తి ,మేడూరి రామారావు, మొరంపూడి బాబు,మాది నేని ప్రసాద్,మేదరమెట్ల శ్రీనివాస్ రావు, దొంతేబొయన వెంకటేశ్వర్లు ,ఏదునూరి శ్రీనివాసరావు ,మరికంటి శివ ,మాజీ వైస్ ఎంపీపీ తన్నీరు జ్యోతి, కామినేని శ్రీనివాసరావు ,గుజ్జర్లపూడి దేవరాజ్, రెబ్బవరం సర్పంచ్ సాదం రామారావు, దొంతబోయిన గోపి, తన్నీరు కిషోర్, దొంతేబోయిన వెంకటనారాయణ, నూకల వాసు, వజినేపల్లి చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు హ్యాండ్ రైటింగ్ నోట్ బుక్స్ పంపిణి

### ఆంగ్ల ఉపాధ్యాయుడు వనప్రేమి డా, పులుసం సాంబయ్య



**మహబూబాబాద్ /కొత్తగూడ /నవంబర్ 07/అక్షరం న్యూస్ :**

-మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలంలోని జిల్లా పరిషత్ హైస్ స్కూల్ ఓటాయి పాఠశాలలో ఆరవ తరగతి నుండి తొమ్మిదోవ తరగతి విద్యార్థిని, విద్యార్థు లందరికీ హ్యాండ్ రైటింగ్ నోట్ బుక్స్ ను ఓటాయి పాఠశాలకు చెందిన ఆంగ్ల ఉపాధ్యాయుడు వన ప్రేమి,డాక్టర్ పులుసం సాంబయ్య హ్యాండ్ రైటింగ్ నోట్స్ ను ఉచితంగా పంపిణీ చేశారు,ఈ సందర్భంగా ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయు రాలు ఆరోజు రమాదేవి మా ట్లాడుతూ చేతి వ్రాత అనేది 1 వ తరగతి నుండి 10వ తరగతి లోపు విద్యార్థిని విద్యార్థులను అభివృద్ధి చేసుకోవడానికి ఎంత గానో దోహద పడుతుంది అని అన్నారు,ఇందుకు గాను సహక రించిన ఆంగ్ల ఉపాధ్యాయుడు, వన ప్రేమి డాక్టర్ పులుసం సాంబయ్య కు అభినందనలు తెలియ జేసిన పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లి తండ్రులు, ఈ నోట్ బుక్స్ పంపిణి వల్ల విద్యార్థుల కు చేయూత నీచ్చిన వనప్రేమి, ఆంగ్ల ఉపాధ్యాయుడు డా, పులుసం సాంబయ్య విద్యార్థుల భవిష్యత్తు ను దృష్టిలో పెట్టుకుని సహాయం చేయడం ఆనంద దాయకమని ఓటాయి జిల్లా పరిషత్ హైస్ స్కూల్ ప్రధానోపాధ్యాయూ రాలు ఆరోజు రమాదేవి ఆంగ్ల ఉపాధ్యాయుడు వనప్రేమి డా, పులుసం సాంబయ్య ను అభినందించారు.

## అభివృద్ధి పథంలో సిరిసిల్ల నియోజకవర్గం

- 5వ వార్డులో బీ.ఆర్.ఎస్ ఎన్నికల ప్రచారం
- కౌన్సిలర్ దార్నం అరుణ లక్ష్మీనారాయణ



**రాజన్న సిరిసిల్ల టౌన్/నవంబర్-07(అక్షరం న్యూస్):**

సిరిసిల్ల పట్టణం 5వ వార్డు కౌన్సిలర్ దార్నం అరుణ లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో సుభాష్ నగర్ లో బీ ఆర్ ఎస్ పార్టీ ఎన్నికల ప్రచారాన్ని కొనసాగించారు. రాష్ట్ర మంత్రి కేటీఆర్ సిరిసిల్ల నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి పరచారని అన్నారు. గడపగడపకు బీ.ఆర్.ఎస్ అనే నినాదంతో ముఖ్యమంత్రి కెసిఆర్ పథకాలను ప్రజల దృష్టికి తీసుకువెళ్తూ ప్రచారంలో దూసుకు వెళ్తున్నామన్నారు. రెండు వేల పదహారు రూపాయల పింఛన్ దేశంలో ఎక్కడా లేదని,కేవలం తెలంగాణలో మాత్రమే ఇస్తున్నారని ప్రజలకు గుర్తు చేస్తున్నామన్నారు. దాదాపుగా ప్రతి ఇంటికి బీఆర్ఎస్ ప్రభుత్వం యొక్క పథకాలు అందుతున్నాయని తెలియజేశారు. సిరిసిల్లలో నిరుపేద కుటుంబాలకు డబుల్ బెడ్ రూమ్ లు అందాయని ఇది కేవలం కేసీఆర్ ప్రభుత్వంతోటే సాధ్యమవుతుందని అన్నారు. తెలంగాణ ఆడపడుచులకు పెండ్లికి కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలతో లబ్ది పొందుతున్నారని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టోను ప్రజలకు వివరిస్తూ కారు గుర్తుకే ఓటు వేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సెస్ డైరెక్టర్ దార్నం లక్ష్మీనారాయణ, వార్డ్ అధ్యక్షుడు రామగిరి శ్రీనివాస్, కార్యదర్శి తిప్పవరం శ్రీకాంత్, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## నామపూర్‌లో బీఆర్ఎస్ విస్తృత ప్రచారం



**రాజన్న సిరిసిల్ల/ముస్తా బాద్/నవంబర్-07(అక్షరం న్యూస్)**

ముస్తా బాద్ మండలం నామపూర్ గ్రామంలో కల్వకుంట్ల తారరామారావు భారీ మెజార్టీతో గెలిపించాలని నామపూర్ బీ ఆర్ ఎస్ పార్టీ ఇంచార్జ్ లు సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి , బీ ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు చీటి వెంకట నర్సింగరావు ,ముస్తాబాద్ ప్యాక్స్ చైర్మన్ అన్నం రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక బీ ఆర్ ఎస్. నాయకుల తోబీఆర్ఎస్ అభ్యర్థి కేటీఆర్ గెలుపుకోసం విస్తృతంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు ఇంటింటికి తిరుగుతూ ఎన్నికల మేనిఫెస్టో, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ కరపత్రాలను పంచారు. బీఆర్ఎస్ గెలుపుతోనే సంక్షేమ ఫలాలు ప్రతి ఒక్కరికి అందుతాయని వారు తెలిపారు. కారుగుర్తుకు ఓటేసి కేటీఆర్ ను భారీ మెజార్టీ తో గెలిపించాలని కోరారుఈ కార్యక్రమంలో వీరితోపాటు ,నామపూర్ గ్రామ శాఖ అధ్యక్షుడు అనిల్ ఉపాధ్యక్షుడు ఆకారం బాలచంద్రం మండల ప్రధాన కార్యదర్శి కొత్త పల్లి నారాయణ జుకంటి ప్రమోద్ రావు బీఆర్ఎస్ కుటుంబ సభ్యులు సోషల్ మీడియా నరేంద్ర చారి తదితరులు పాల్గొన్నారు,

## గులాబీ దే జోరుగా..ముస్తా బాద్ లో ప్రచారం



**రాజన్న సిరిసిల్ల/ముస్తా బాద్/నవంబర్-07(అక్షరం న్యూస్)**

గులాబీదే జోరుగా.. హెూరాహెూరీగా రాజన్న సిరిసిల్ల జిలా ముస్తా బాద్ పట్టణం లో బీఆర్ఎస్ ప్రచారంతొమ్మిదిన్నరేళ్లలో చేసిన అభివృద్ధి, సంక్షేమమే ప్రధాన అస్త్రాలుగా ఎన్నికల ప్రచారంలో ముందుకు పోతున్నామని ముస్తా బాద్ మండల బీ ఆర్ ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఎద్దండి నర్సింహ రెడ్డి అన్నారు.పట్టణ కేంద్రం లో ప్రజలకు బీఆర్ఎస్ మ్యానిఫెస్టో గురించి వివరించగా వారి నుంచి విశేషమైన స్పందన వచ్చింది అని తెలిపారు 'బీఆర్ఎస్సే మనకు అండాదండ' అని ముస్తా బాద్ పట్టణ స్థానికులు నినదించారని తెలిపారు ప్రతి గడపకూ మ్యానిఫెస్టోను చేరుస్తూ ఓట్లు అభ్యర్థిస్తున్నామని ప్రజల నుండి బీ ఆర్ ఎస్ కు విశేషమైన మద్దతు లభిస్తుంది అన్నారుఏదో ఒక పథకం ద్వారా లబ్ధి పొందిన అన్ని వర్గాల వారు బీఆర్ఎస్‌ను ఆదరిస్తున్నారని కారు గుర్తుకే ఓటు వేస్తామని, అభివృద్ధి ప్రదాత సీఎం కేసీఆర్ వెంటే ఉంటామని స్పష్టం చేస్తున్నారన్నారుఈ కార్యక్రమంలో రసమడుగు సంతోష్ రావు,ముక్క మల్లయ్య,నవీన నందు,ముత్యాల దేవేందర్,కంచం మంజుల,ధబ్బేడ రేణుక,మట్ట రాణి ఎం డి నవాజ్,కోడె శ్రీనివాస్,తాళ్ల రాజు,కుర్ర సావిత్రి,మెంగని స్వర్ణ లత,తదితరులు పాల్గొన్నారు

## రామ లక్ష్మణపల్లిలో గడప గడప బీ ఆర్ ఎస్ ప్రచారం



రాజన్న సిరిసిల్ల/ముస్తా బాద్/నవంబర్-07(అక్షరం న్యూస్)

బీఆర్ఎస్ అభ్యర్థి కేటీఆర్ గెలుపుకోసం ముస్తా బాద్ మండలం రామ లక్ష్మణ పల్లి గ్రామంలో సర్పంచ్ ధమ్మ రవీందర్ రెడ్డి బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు నాయకులు విస్తృతంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు ఇంటింటికి తిరుగుతూ ఎన్నికల మేనిఫెస్టో, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ కరపత్రాలను పంచారు బీఆర్ఎస్ గెలుపుతోనే సంక్షేమ ఫలాలు ప్రతి ఒక్కరికి అందుతాయని వారు తెలిపారు. కారుగుర్తుకు ఓటేసి కేటీఆర్ ను భారీ మెజార్టీ తో గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో బీ ఆర్ ఎస్ గ్రామ శాఖ తో పాటు బీ ఆర్ ఎస్ శ్రేణులు పాల్గొన్నారు

## ప్రచారంలో జోరు పెంచిన కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలపై స్పెషల్ ఫోకస్?



**రాజన్న సిరిసిల్ల/ముస్తా బాద్/నవంబర్-07(అక్షరం న్యూస్)**

అధికారంలోకి వచ్చేందుకు అన్ని ప్రయత్నాలు చేస్తున్న కాంగ్రెస్ నేతలు.. పల్లెనుంచి పట్టణాల వరకు విస్తృత స్థాయిలో ప్రచారం చేస్తున్నారు.ముస్తా బాద్ మండల కేంద్రం లో మంగళవారం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు యెల్ల బాల్ రెడ్డి ఆధ్వర్యంలో హస్తం పార్టీకే పట్టంకట్టాలని గడప గడపకు విస్తృత ప్రచారం చేస్తూ విజ్ఞప్తి చేస్తున్నారు. బీఆర్ఎస్ సర్కార్ వైఫల్యాలను ఎండగడుతూనే.. 6గ్యారంటీలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్తున్నారు. క్షేత్రస్థాయిలో ప్రచారం ముమ్మరం చేసిన అభ్యర్థులు.. ఒక్కసారి కాంగ్రెస్‌కు అవకాశం ఇవ్వాలని వేడుకుంటున్నారు.6 హామీలను క్షేత్రస్థాయిలో వివరిస్తూ ఓట్లడిగారు అధికార బీఆర్ఎస్ వైఫల్యాలపై విమర్శలు గుప్పించి ఓట్లు అడిగారు.అన్ని వర్గాల సంక్షేమం కోసం హస్తం పార్టీకే ఓటు వేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గజ్జెల రాజు,ఎంపీటీసీ గుండెల్లి శ్రీనివాస్, ఉచ్చిడి బాల్ రెడ్డి,రాగం కొమురయ్య,బాను తదితరులు పాల్గొన్నారు

## అభివృద్ధి పథంలో ములుగు నియోజకవర్గం బిఆర్ ఎస్ పూనుగోండ్ల లో బీ.ఆర్.ఎస్ ఎన్నికల ప్రచారం

- వార్డు మెంబర్ జనగాం రవీన్



**మహబూబాబాద్ జిల్లా/ గంగారం /నవంబర్-07(అక్షరం న్యూస్)**

గంగారం మండలం లో ని పూనుగోండ్ల గ్రామపంచాయతీ పరిధిలోమామిడి గూడెం గ్రామానికి చెందిన జనగాం రవీన్ ఆధ్వర్యంలో బీ ఆర్ ఎస్ పార్టీ ఎన్నికల ప్రచారాన్ని కొనసాగించారు. రాష్ట్ర మంత్రి కేటీఆర్ ములుగు నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి పరచారని అన్నారు. గడపగడపకు బీ.ఆర్.ఎస్ అనే నినాదంతో ముఖ్యమంత్రి కెసిఆర్ పథకాలను ప్రజల దృష్టికి తీసుకువెళ్తూ ప్రచారంలో దూసుకు వెళ్తున్నామన్నారు. రెండు వేల పదహారు రూపాయల పింఛన్ దేశంలో ఎక్కడా లేదని,కేవలం తెలంగాణలో మాత్రమే ఇస్తున్నారని ప్రజలకు గుర్తు చేస్తున్నామన్నారు. దాదాపుగా ప్రతి ఇంటికి బీఆర్ఎస్ ప్రభుత్వం యొక్క పథకాలు అందుతున్నాయని తెలియజేశారు. సిరిసిల్లలో నిరుపేద కుటుంబాలకు డబుల్ బెడ్ రూమ్ లు అందాయని ఇది కేవలం కేసీఆర్ ప్రభుత్వంతోటే సాధ్యమవుతుందని అన్నారు. తెలంగాణ ఆడపడుచులకు పెండ్లికి కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలతో లబ్ది పొందుతున్నారని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టోను ప్రజలకు వివరిస్తూ కారు గుర్తుకే ఓటు వేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు గాంధేర్ల సారయ్య మేడారం డైరెక్టర్ బండి వీరాస్వామి దుర్గం లక్ష్మయ్య రవి కుమార్ (కిరాణం) చేన్నూరి దీలీప్ జనగాం సారయ్య వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## విశ్వరూప మహా సభను విజయవంతం చేయండి...



**సూర్యాపేట/నేరేడుచర్ల/ నవంబర్ 7 (అక్షరం న్యూస్):-**

ఎం ఈ ఎఫ్ సూర్యాపేట జిల్లా ఉపాధ్యక్షులు డాక్టర్ పగడాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో టి ఎస్ ఎస్ పి టి సి ఎల్ నేరేడుచర్ల మండల ఎం ఈ ఎఫ్ ఉద్యోగుల అందరితో కలిసి మాదిగ కుల వర్గీకరణ అంతిమ లక్ష్యంగా నవంబర్ 11న హైదరాబాదులో జరుగు మాదిగల విశ్వరూప మహా సభలో ఎక్కువ మంది పాల్గొని మాదిగల చిరకాల కోరి కైన మాదిగ కుల వర్గీకరణ అని ప్రదాని నరేంద్ర మోడీ కి తెలిపి వర్గీకరణ ను సాధించుకునే విదంగా మనమందరం సభను విజయవంతం చేయాలని కోరుతూ నేరేడుచర్ల మండల కేంద్రంలో విశ్వరూప మహాసభ పోస్టర్ ఆవిష్కరించడం జరిగింది.

## బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన డాక్టర్ కాళి ప్రసాదరావు



**హనుమకొండ/ పరకాల/నవంబర్ 06,అక్షరం న్యూస్.**

పరకాల బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థిగా డాక్టర్ కాళి ప్రసాద్ రావు నామినేషన్ వేశారు. మంగళవారం వరంగల్ భద్రకాళి అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి పరకాల ఆర్డిఓ కార్యాలయంలో మొదటి సెట్ నామినేషన్ సమర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పరకాలలో పుట్టి పెరిగిన బిడ్డగా మీ అందరికీ ముందుకు వస్తున్నానని, ఒక బీసీ బిడ్డగా బిజెపి నుండి పోటీ చేస్తున్నానని, ఇద్దరు బడా కాంట్రాక్టర్లను ఢీకొనాలంటే మీ అందరి ఆశీస్సులు ఉండాలని కోరారు. పరకాలకు సేవ చేసే లక్ష్యంతో ముందుకు వస్తున్నాను. ప్రతి ఒక్కరు ఆశీర్వదించి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పరకాల పట్టణ అధ్యక్షుడు మార్త బిక్షపతి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ పి జయంత్ లాల్, సీనియర్ నాయకులు దుబాసి వెంకటస్వామి, జిల్లా కార్యదర్శి ఎర్రం రామన్న, పరకాల పట్టణ ప్రధాన కార్యదర్శులు గాజుల నిరంజన్, కుక్కల విజయకుమార్, కిసాన్ మోర్చా అధ్యక్షులు ఆకుల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తలు కాంగ్రెస్ గెలుపుకై సైనికుల వలె పనిచేయాలి

### గండ్ర సత్యనారాయణ రావు.



**హనుమకొండ/ పరకాల/నవంబర్ 06,అక్షరం న్యూస్.**

శాయంపేట మండలం అప్పయ్యపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ కు చెందిన వార్డ్ మెంబర్లు మడతలపాటి వీరన్న, బొంతల కుమారస్వామి ,కమలాపురం రామారావు, బొంతల శ్రీనివాస్ లకు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన టిపిసిసి సభ్యులు భూపాలపల్లి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గండ్ర సత్యనారాయణ రావు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీతోనే గ్రామాలు అభివృద్ధి చెందాయని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజలలోకి తీసుకెళ్లి నవంబర్ 30న జరిగే అసెంబ్లీ ఎన్నికలలో బిఆర్ఎస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ కాంగ్రెస్ గెలుపు కోసం సైనికుల్లా పనిచేయాలని పార్టీలో చేరిన వారికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి ,మాజీ జెడ్పిటిసి చల్లా చక్రపాణి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పోలేపల్లి శ్రీనివాస్ రెడ్డి , మండల నాయకులు చిందం రవి ,మారపల్లి బుజ్జన్న, బాసాని శంకర్, వైనాల కుమారస్వామి, హైదర్ , నాగేశ్వరరావు, నిమ్మల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## పరకాల గడ్డ... చల్లా అడ్డా!

### -చల్లా ధర్మారెడ్డికి హ్యాట్రిక్ విజయంలో యువత పాత్ర కీలకం!!

### -సంగెం మండల యూత్ అధ్యక్షుడు పెడ్లి పురుషోత్తం రెడ్డి!!



**వరంగల్ జిల్లా /సంగెం/నవంబర్ 07/అక్షరం న్యూస్**

సంగెంమండలంలోనిబాలునాయక్తండా,నార్లవాయి గ్రామాల్లో మండల బీ.ఆర్.ఎస్ పార్టీ యూత్ అధ్యక్షుడు పెండ్లి పురుషోత్తం రెడ్డి అధ్వర్యంలో సమావేశాలు నిర్వహించారు.ఈ సమావేశాల్లో యూత్ అధ్యక్షుడు పురుషోత్తం రెడ్డి మాట్లాడుతూ.. పరకాల నియోజవర్గంలో అభివృద్దే ధ్యేయంగా చల్లా ధర్మారెడ్డి ముందుకు సాగుతుంటే,ప్రతిపక్షాలు మాత్రం ప్రజలను రెచ్చగొట్టడం, విద్వేషాలను రేకెత్తించడం పనిగా పెట్టుకున్నాయని ఇలాంటి పార్టీల పట్ల ఓటర్లు అప్రమత్తంగా ఉండి అభివృద్ధి నిరోధకులుగా ఉన్న ప్రతిపక్ష పార్టీలకు నవంబర్ 30 న జరిగే ఎన్నికల్లో సరైన బుద్ధి చెప్పి, ప్రజా అభివృద్ధి కోరుకుంటూ నిత్యం ప్రజల్లో ఉండే బిఆర్ఎస్ పార్టీని, చల్లా ధర్మారెడ్డి ని భారీ మెజార్టీని అందించి హ్యాట్రిక్ విజయాన్ని కట్టబెట్టాలన్నారు..సోషల్ మీడియాలో ప్రతిపక్షాలు చేస్తున్న ఫేక్ ప్రచారాన్ని తిప్పి కొట్టి, ఎమ్మెల్యే ధర్మారెడ్డి చేసిన అభివృద్ధినీ వివరిస్తూ ఇంటింటికీ ప్రచారం చేయాలన్నారు.ఈ సమావేశాల్లో సర్పంచులు కుమారి రజినీ రాము,రజిత రమేశ్, పరకాల నియోజకవర్గ జాగృతి కన్వీనర్ మునుకుంట్ల చేంద్రశేకర్, యూత్ ప్రధాన కార్యదర్శి బొమ్మాల శంకర్,ఉప సర్పంచ్లు రవి,కోటి,గ్రామ యూత్ అధ్యక్షులు వెంకన్న,పరమేష్,జిల్లా సోషల్ మీడియా నాయకులు చిర్ర రాజు, సోషల్ మీడియా కన్వీనర్ పోషల ప్రవీణ్,ప్రచార కార్యదర్శి బందెల రమేశ్ బాబు,గ్రామ యూత్ నాయకులు పాల్గోన్నారు.

## రామగుండంలో ఎన్టీపీసీ లో ఘనంగా 49వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు






**జ్యోతి నగర్ నవంబర్ 7**
**పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

రామగుండంలో ఎన్టిపిసి లో 49వ ఆవిర్భావ దినోత్సవాన్ని మంగళవారంఉత్సాహంగా జరుపుకున్నారు. చీఫ్ జనరల్ మేనేజర్ కేదార్ రంజాన్ పండుగ ఇతర జనరల్ మేనేజర్లు ఉద్యోగులు కుటుంబ సభ్యులతో టౌన్షిప్ మెయిన్ షాపింగ్ వద్ద నుంచి మార్నింగ్ వాక్ చేశారు. ఈ వాక్యం జిఎం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రెండవ భాగంలో రామగుండం సూపర్ థర్మల్ పవర్ స్టేషన్ ప్లాంట్ లో కేదార్ రంజన్ పాండు ఎన్‌టిపిసి జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఎన్‌టిపిసి గీత్‌ను ఆలపించారు. అనంతరం కేక్ కటింగ్ వేడుక మరియు బెలూన్ల విడుదల ( టు ది నేషన్ యొక్క ఆశ మరియు నిబద్ధతకు ప్రతీక) పైకి ఎగరవేశారు . కేదార్ రంజాన్ మాట్లాడుతూ తన అభినందనలు తెలియజేసారు. ప్రస్తుత పని విధానంలో మార్పు తీసుకురావాలని కోరుతూ మరింత స్థిరమైన విధానం యొక్క అవసరాన్ని నొక్కి చెప్పారు. సంస్థ యొక్క భవిష్యత్తుకు ప్రాతినిధ్యం వహిస్తున్నందున సీనియర్లు తమ జూనియర్లకు మార్గదర్శకత్వం మరియు మార్గదర్శకత్వం యొక్క ప్రాముఖ్యతను చెప్పారు.

సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ గురుదీప్ సింగ్ యొక్క వర్చువల్ చిరునామాతో ఈవెంట్ కొనసాగింది. ఎన్టిపిసి 48 సంవత్సరాల విజయాలు, అభివృద్ధి, భవిష్యత్తు సవాళ్లను హైలైట్ చేశారు. ఐటీకి సంబంధించిన పలు కార్యక్రమాలను కూడా ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జనరల్ మేనేజర్లు ఠాకూర్ మోహన్ రెడ్డి ఏజిఎంహెచ్ఆర్ విజయ్ కుమార్ అధికారుల సంఘం అధ్యక్షుడు ఎందే నాయుడు కార్యదర్శి సోమల భూక్య గుర్తింపు యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటస్వామి ప్రధాన కార్యదర్శి కొలిపాక మల్లయ్య తదితరులు పాల్గొన్నారు

## పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలో భారీ చేరికలు

**భద్రాద్రి కొత్తగూడెం చర్ల అక్షరం న్యూస్ నవంబర్ 7**

పద్మశాలి సంఘం మండల అధ్యక్షుడు ఈర్నీ కృష్ణమోహన్ సారథ్యంలో సంఘ పెద్దలు చింతా నాగబాబు దొడ్డి రమణారావు బొజ్జ సాయి ప్రశాంత్ ఆధ్వర్యంలో పద్మశాలి సంఘానికి చెందిన సుమారు 150 కుటుంబాలు బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి తెల్లం వెంకట్రావ్ నియోజకవర్గ ఎన్నికల ఇంచార్జ్ మరియు ఎమ్మెల్సీ తాతా మధు సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా సంఘ పెద్దలు చింతా నాగబాబు మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన జనరంజకమైన సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బిఆర్ఎస్ పార్టీకు మద్దతుగా పార్టీలో చేరడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు సోయం రాజారావు కార్యదర్శి పోలిన లంకరాజు ప్రచార కార్యదర్శి కోటేరు శ్రీనివాసరెడ్డి అధికార ప్రతినిధి ఇరసవడ్ల రాము బీసీ సెల్ అధ్యక్షుడు దొడ్డి సూరిబాబు మహిళా విభాగం అధ్యక్షురాలు పోలూరి సుజాత మండల యూత్ అధ్యక్షులు కాకి అనిల్ సీనియర్ నాయకులు దొడ్డి తాతారావు వానపల్లి హరి మీసాల సీతయ్య గోసంగి రమేష్ పాసిగంటి శ్రీదేవి పోలూరి రమేష్ మాజీ ఎంపీటీసీ అలం ఈశ్వర్ యూత్ బోళ్ళ వినోద్ రామగిరి అరుణ్ పాసిగంటి సంతోష్ మీసాల శ్రీను గూడూరు సాయి ప్రతాప్ గోసంగి సాంబ గోసంగి సాయి గోసంగి ప్రేమ్ పోలూరి సంపత్ పోలూరి పండు వెంగల రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



# నిర్భయంగా ఓటయ్యండి
# మావోయిస్టులకు భయపడొద్దు

### సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల తనిఖీ
### మీకు భద్రతగా మేమున్నాం
### జిల్లా ఎస్పీ సంగ్రామ్ జీ సింగ్ పాటిల్



**మహబూబాబాద్ /కొత్తగూడ /నవంబర్ 07/అక్షరం న్యూస్ :**

మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలంలో సమస్యత్మక పోలింగ్ కేంద్రాలను సందర్శించిన మహబూబాబాద్ జిల్లా ఎస్పి డాక్టర్ సంగ్రామ్ సింగ్ జి పాటిల్ ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ నిర్భయంగా ఓటు వేయండి మావోయిస్ట్ లకు ఎవరూ భయపడవద్దు, మీకు భద్రతగా మేముంటా మని తెలిపారు,ఈ నెల 30న జరుగనున్న శాసనసభ ఎన్ని కల్లో ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరూ తమ ఓటును ఎలాం టి ఒత్తిళ్ళకు లొంగకుండా స్వేచ్ఛగా,నిర్భయంగా, వినియో గించుకోవాలని అన్నారు, మా వోయిస్ట్ ప్రభావిత మండలా లైన కొత్తగూడ, గంగారం పోలీ స్ స్టేషన్లను తనిఖీ చేసి మొక్క లు నాటిన జిల్లా ఎస్పీ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్,పోలీస్ స్టేషన్ పరిధిలోని మారుమూల, ప్రాం తాలల్లో లో సమస్యాత్మక, మావోయిస్టు ప్రాబల్యం గల వెల్లుబెల్లి,గంగారం పోలింగ్ కేంద్రాలను ఎస్పి సందర్శిం చారు, మావోయిస్ట్ ప్రాబల్యం ఉన్నందున ఓటు వేయడానికి ఎవరూ భయపడవద్దని మీ అందరికీ పోలీసు బలగాలు తోడుగా ఉంటాయని, నిర్భ యంగా ఓటు హక్కు విని యోగించుకోవాలని అన్నారు, ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును ప్రజాస్వామ్య బద్ధం గా వినియోగించుకొని, మెరు గైన సమాజాన్ని నిర్మించడంలో తమ పాత్ర పోషించాలని అన్నా రు,ఓటర్లు అందరూ తమ ఓటు హక్కు వినియోగించుకొని 100 శాతం పోలింగ్ జరిగేలా సహ కరించాలని తెలిపారు,పోలింగ్ రోజు ఓటర్లకు ఎలాంటి ఇబ్బం దులు కలుగకుండా కట్టు దిట్టమైన చర్యలు తీసుకుం టామని జిల్లా ఎస్పి పేర్కొన్నా రు,యువత మరియు ప్రజలు మావోయిస్ట్ ల ప్రలోభాలకు లోనూ కావద్దని,వారికీ సహ కరించవద్దని పేర్కొన్నారు, అపరిచిత వ్యక్తుల మాయ మాటలు నమ్మవద్దని, పోలీ సులు ఎల్లపుడూ ప్రజలకు అందుబాటులో ఉండి, సహక రిస్తారని తెలియజేశారు, అప రిచిత వ్యక్తుల సమాచారం తెలిస్తే పోలీస్ స్టేషన్ లో తెలియజేయాలని కోరారు,ఈ కార్యక్రమంలో మహబూ బాబాద్ డిఎస్పి టి సత్య నారాయణ,గూడూరు సీఐ కె ఫణిదర్,కొత్తగూడ ఎస్సై నగేష్, గంగారం ఎస్సై దిలీప్ లు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఎస్సి సెల్ జనరల్ సెక్రటరీల నియామకం

**జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సి సెల్ జనరల్ సెక్రెటరీగా పశుల గట్టయ్య**
**కొత్తగూడ మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సి సెల్ జనరల్ సెక్రటరీగా రమటెంకి ప్రభాకర్**
**కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వజ్జ సారయ్య**



**మహబూబాబాద్ /కొత్తగూడ /నవంబర్ 07/అక్షరం న్యూస్**

-ములుగు,కొత్తగూడ మండల కాంగ్రెస్ పార్టీ కార్యాల యంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వజ్జ సారయ్య ఎస్సి సెల్ కు సంబంధించిన నియా మక పత్రాలు అందించారు, వివరాలు ఇలా ఉన్నాయి, మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సి సెల్ జనరల్ సెక్రెట రీగా పశుల గట్టయ్య, మరియు కొత్తగూడ మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సి సెల్ జనరల్ సెక్రటరీగా రమటెంకి ప్రభాకర్ లను నియమించారు, మంగళవారం నాడు ఏఐసిసి మహిళా కార్యదర్శి డా,సీతక్క అధికారికంగా ప్రకటించారు, సీతక్క ఆదేశాల మేరకు మహ బూబాబాద్ జిల్లా ఎస్సి సెల్ అధ్యక్షులు రజినీకాంత్ సూచ నల మేరకు అధికారికంగా విడుదల చేశారు, ఈ నియా మకం పత్రాలు అందుకున్న పశుల గట్టయ్య, రమటెంకి ప్రభాకర్ లు మాట్లాడుతూ మా పై నమ్మకంతో కాంగ్రెస్ పార్టీలో మాకు సమూచిత స్థానం కల్పించినా సీతక్కకు అధ్య క్షులు రజినీకాంత్ కు కొత్తగూడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వజ్జ సారయ్య కు టీపీసీసీ ఆర్గనై జింగ్ కార్యదర్శి చల్ల నారాయ ణరెడ్డి కి ఎంపీపీ విజయ కు జడ్పీటీసీ పుష్పలత కు జిల్లా నాయకులు లావణ్య వెంకన్న కు మహబూబాబాద్ జిల్లా జనరల్ సెక్రెటరీ బానోత్ రూప్సింగ్ కు,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సుంకరబోయిన మొగిలికి,స్థానిక సర్పంచ్ మల్లెల రణధీర్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు,మాపై నమ్మకం తో సీతక్క నియమిం చిన మేము ములుగు ఎమ్మెల్యే సీతక్క ను ఎమ్మెల్యే గా గెలి పించి అసెంబ్లీకి పంపుతా మని కాంగ్రెస్ పార్టీ నిరంతరం ప్రజల కష్ట సుఖాల్లో అండగా ఉంటూ పార్టీ లో పనిచేసే వారికీ ఎప్పు డు గుర్తింపు ఉంటుందని అన్నారు, ఈ కార్యక్రమంలో కొత్తగూడ టౌన్ అధ్యక్షులు గుమ్మడి సమ్మయ్య, కొత్తగూడ 1 వ ఎంపీటీసీ హలవత్ సురేష్ సాలూకి,ఎస్టీ సెల్ మండల మండల అధ్యక్షులు బోడ వీరన్న,ఓబీసీ సెల్ మహబూ బాబాద్ జిల్లా జనరల్ సెక్రెటరీ వల్లెపు రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

## దోపిడీ రహిత సమాజం కమ్యునిస్ట్ రాజ్యంలోనె సాధ్యం




**జ్యోతి నగర్ నవంబర్ 7 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

అక్టోబర్ విప్లవ దినోత్సవ సందర్భంగా ఎన్టీపీసీ భగత్ సింగ్ విజ్ఞాన కేంద్రం వద్ద మంగళవారం జరిగిన సదస్సులో సీపీఎం సీనియర్ నాయకులు ఎన్ బిక్షపతి మాట్లాడుతూ ప్రపంచంలో పెట్టుబడి దారీ వ్యవస్త లో అసమానతలు పెరిగిపోతాయి దోపిడీ లేని అసమానతలు ,నిరుద్యోగం ,ఆకలి కేకలు లేని సమాజం అది కమ్యునిస్ట్ రాజ్యంలో నే సోషలిస్ట్ వ్యవస్తెలోనే సాధ్యమవుతుందని అన్నారు. రష్యాలో జరిగిన అక్టోబర్ విప్లవ%శీ%, కార్మిక రాజ్య స్థాపన ప్రపంచాన్నే కుడిపేసి%శీ%దని అన్నారు. పెట్టండి దారీ సమాజాన్ని కూల్చి సోషలిస్ట్ రాజ్య స్థాపన ధ్యేయంగా పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం ఎన్టీపీసీ రామగుండం ఏరియా కమిటీ కార్య దర్శి ఎం రామాచారి,నాయకులు రమణ,భాగ్య, సాయి మాధవి,గీతాంజలి,స్వప్న సతీష్,పుష్ప , ఎ. సరిత నర్మద,ఎం సరిత,నర్సిహ్మా చారి,వినయ్,సంధ్య లావణ్య పాల్గొన్నారు.

## నా ఓటు కాంగ్రెస్‌కే

**రాజన్న సిరిసిల్ల / ముస్తాబాద్/ నవంబర్- 7( అక్షరం న్యూస్)**



ముస్తాబాద్ మండల కేంద్రం లో గడప గడపకు ప్రచారంలో భాగంగా ముస్తా బాద్ మండల కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గజ్జెల రాజు ఒక వృద్ధురాలను ప్రచారంలో భాగంగా అడగుగా నేను చేతి గుర్తుకే ఓటు వేస్తా అని చెప్పడం తో ఆ అవ్వకు పట్టణ అధ్యక్షుడు రెండు చేతులతో దండం పెట్టాడు.రానున్నది కాంగ్రెస్ రాజ్యము అని చేతిగుర్తు కు ఓటు వేసి సిరిసిల్ల నియోజకవర్గ అభ్యర్థి కేకే మహేందర్ రెడ్డిని గెల్పించాలని అభ్యర్థించారు

## అభివృద్ధి పథంలో సిరిసిల్ల నియోజకవర్గం

**- 5వ వార్డులో బీ.ఆర్.ఎస్ ఎన్నికల ప్రచారం**
**- కౌన్సిలర్ దార్నం అరుణ లక్ష్మీనారాయణ**



**రాజన్న సిరిసిల్ల టౌన్/నవంబర్-07(అక్షరం న్యూస్):**

సిరిసిల్ల పట్టణం 5వ వార్డు కౌన్సిలర్ దార్నం అరుణ లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో సుభాష్ నగర్ లో బీ ఆర్ ఎస్ పార్టీ ఎన్నికల ప్రచారాన్ని కొనసాగించారు. రాష్ట్ర మంత్రి కేటీఆర్ సిరిసిల్ల నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి పరచారని అన్నారు. గడపగడపకు బీ.ఆర్.ఎస్ అనే నినాదంతో ముఖ్యమంత్రి కెసిఆర్ పథకాలను ప్రజల దృష్టికి తీసుకువెళ్తూ ప్రచారంలో దూసుకు వెళ్తున్నామన్నారు. రెండు వేల పదహారు రూపాయల పింఛన్ దేశంలో ఎక్కడా లేదని,కేవలం తెలంగాణలో మాత్రమే ఇస్తున్నారని ప్రజలకు గుర్తు చేస్తున్నామన్నారు. దాదాపుగా ప్రతి ఇంటికి బీఆర్ఎస్ ప్రభుత్వం యొక్క పథకాలు అందుతున్నాయని తెలియజేశారు. సిరిసిల్లలో నిరుపేద కుటుంబాలకు డబుల్ బెడ్ రూమ్ లు అందాయని ఇది కేవలం కేసీఆర్ ప్రభుత్వంతోటే సాధ్య మవుతుందని అన్నారు. తెలంగాణ ఆడపడుచులకు పెండ్లికి కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలతో లబ్ది పొందుతున్నారని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టోను ప్రజలకు వివరిస్తూ కారు గుర్తుకే ఓటు వేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సెస్ డైరెక్టర్ దార్నం లక్ష్మీనారాయణ, వార్డ్ అధ్యక్షుడు రామగిరి శ్రీనివాస్, కార్యదర్శి తిప్పవరం శ్రీకాంత్, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## మంగళ వారం రోజు 3 నామినేషన్ల స్వీకరణ

### రామగుండం రిటర్నింగ్ అధికారి... జె.అరుణశ










**జ్యోతి నగర్ నవంబర్ 7 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

23-రామగుండం అసెంబ్లీ నియోజకవర్గంలో మంగళవారం నామినేషన్లు స్వీకరించినట్లు రామ గుండం రిటర్నింగ్ అధికారి జె.అరుణశ్రీ(ఐ.ఏ.ఎస్.) ఒక ప్రకటనలో తెలిపారు. 23- రామగుండం అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో స్వతంత్ర అభ్యర్థి పరువెల్లి జీవన్ రావు, న్యూ ఇండియా పార్టీ తరుపున వేముల అశోక్, బహుజన్ సమాజ్ పార్టీ తరపున అంబటి నరేష్ యాదవ్ నామినేషన్ దాఖలు చేయడం జరిగింది.

## బిజెపి టికెట్ ఉత్కంఠకు తెర

**హుస్నాబాద్ బిజెపి అభ్యర్థిగా బొమ్మ**
**నాలుగోవ జాబితాలో ప్రకటించిన బిజెపి అధిష్టానం**
**నిరాశలో జె ఎస్ ఆర్**
**హుస్నాబాద్ లో త్రిముఖ పోటీ**



**హనుమకొండ/భీమదేవరపల్లి/నవంబర్ 7 (అక్షరం న్యూస్)**

హుస్నాబాద్ నియోజకవర్గం బిజెపి టికెట్ ఉత్కంఠకు తెరపడింది. మంగళవారం బిజెపి అధిష్టానం విడుదల చేసిన నాలుగవ జాబితాలో బొమ్మ శ్రీరామ్ చక్రవర్తిని హుస్నాబాద్ బిజెపి అభ్యర్థిగా ప్రకటించింది. గత కొన్ని రోజులుగా బిజెపి నాయకుల్లో ఉత్కంఠను రేపిన హుస్నాబాద్ స్థానం బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి దక్కించుకున్నారు. కాగా హుస్నాబాద్ నియోజవర్గంలో త్రిముఖ పోటీ నెలకొని ఉంది. ఇప్పటికే బి.ఆర్.ఎస్ పార్టీ నుండి వొడితల సతీష్ కుమార్, కాంగ్రెస్ పార్టీ నుండి పొన్నం ప్రభాకర్ ప్రచారం ముమ్మరం చేశారు. నామినేషన్ల ప్రక్రియ సైతం కొనసాగుతుంది. ఈనెల 30న పోలింగ్ జరుగుతుండగా, ఇంకా 23 రోజులు మాత్రమే మిగిలి ఉంది. ఇంత తక్కువ సమయంలో హుస్నాబాద్ నియోజకవర్గంలోని ఏడు మండలాల్లో ప్రచారం ముమ్మరం చేయడం సాధ్యమేనా అని బిజెపి కార్యకర్తలు ఆలోచనలో పడ్డారు. ఇప్పటికే బొమ్మ అనుచరులు సైతం కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. నియోజవర్గ స్థాయిలో కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీల ప్రచారాలు హోరాహోరీగా సాగుతున్న తరుణంలో బిజెపి దానిని అందిపుచ్చుకోవడంలో ఏ విధంగా ముందుకెళ్తుందో అర్థం కాని పరిస్థితులు నెలకొన్నాయి. ఏది ఏమైనా ఓటర్లను ప్రసన్నం చేసుకోవడంలో బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి ఏ విధంగా ముందుకెళ్తారో వేచి చూడాల్సిందే. కాగా హుస్నాబాద్ టికెట్ కోసం బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి తో పాటు జన్నపురెడ్డి సురేందర్ రెడ్డి కూడా తీవ్ర ప్రయత్నాలు కొనసాగించారు. గత 7 సంవత్సరాలుగా నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు చేసిన జె ఎస్ ఆర్ కు టికెట్ కేటాయించకపోవడంతో తన అనుచరులు, అభిమానులు నిరాశ చెందవద్దని ఒకటి, రెండు రోజుల్లో అందరితో సమావేశమై భవిష్యత్ కార్యాచరణ ప్రకటించనున్నారు.

## కాంగ్రెస్ అభివృద్ధి పథకాలు నచ్చి పలువురు పార్టీలో చేరిక



రామగిరి (పెద్దపల్లి జిల్లా) నవంబర్ 07 అక్షరం న్యూస్: రామగిరి మండలం నవాబ్ పేట్ గ్రామానికి చెందిన పలువురు ఏఐసీసీ కార్యదర్శి, మెనిఫెస్టో కమిటీ ఛైర్మన్ దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ఆధ్వర్యంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది..మల్లూరు లక్ష్మారెడ్డి , రేగులపెల్లి సుధాకర్ రెడ్డి , కొక్కుల సమ్మయ్య , మాటేటి సంపత్ , కూకట్ల ఓదెలు , జట్ట వేణి కుమార్ , పంగ వెంకటేష్ రాచకొండ విద్యాసాగర్ రేవెల్లి కుమార్ మోటం సారంగం , తూర్పాటి రమేష్ లను శ్రీధర్ బాబు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో నవాబుపేట కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు గ్రామ శాఖ అయిందల కొమురయ్య , ఉపాధ్యక్షుడు ఇమ్మడిశెట్టి సారయ్య , క్లస్టర్ మెంబర్ మద్దెల భూమయ్య , శేఖర్ల కుమార్ వార్డు మెంబర్ , శేఖర్ల తిరుపతి వాడు మెంబర్ రామినేని రవి వార్డ్ మెంబర్ , యూత్ కాంగ్రెస్ గాదం అభిలాష్ తూర్పాటి ఐలయ్య తీగల రాయమల్లు , సందెల కుమార్ , ఐలి కుమార్ తదితరులు పాల్గొన్నారు..

## అక్రమంగా మద్యం అమ్మకాలు

**బెల్ట్ షాపుల్లో అధిక ధరలకు విక్రయాలు**
**బహిరంగంగా సాగుతున్న దందా..**







**హనుమకొండ/భీమదేవరపల్లి/నవంబర్ 7 (అక్షరం న్యూస్)**

ఎలక్షన్ కోడ్ అమలులో ఉండగా అక్రమ మద్యం అమ్మకాలు యదేచ్ఛగా సాగుతున్నాయి. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలో అక్రమ మద్యం దందా విచ్చలవిడిగా కొనసాగుతుంది. పర్యవేక్షణ చేయాల్సిన అధికారులు బాధ్యత మరిచి వ్యవహరిస్తున్నారనే పలు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ అక్రమ దందా అధికారులకు తెలిసి జరుగుతుందో.. తెలియక జరుగుతుందో.. అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఎన్నికల నిబంధనలు అమలు చేయకుండా కేవలం తనిఖీలు చేస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. మండలంలో ఇప్పటి వరకు ఒక్క మద్యం సీసా సీజ్ చేసిన దాఖలాలు కనిపించడం లేదు. అధికారులు మాత్రం బెల్ట్ షాపుల నిర్వాహకులను బైండోవర్ చేసి చేతులు దులుపుకున్నారు. పర్మిట్ రూం లే వైన్ షాపు గా మారిన పరిస్థితులు స్థానికంగా నెలకొని ఉన్నాయి. వైన్ షాప్ సమీపంలో మద్యం డంప్ ఏర్పాటు చేసుకొని, తెల్లవారుజాము నుండి మద్యం వివిధ గ్రామాల్లోని బెల్ట్ షాపులకు, ఇతర ప్రాంతాలకు గుట్టు చప్పుడు కాకుండా తరలిస్తున్నట్లు సమాచారం. నిబంధనలు గాలికి వదిలేసి, ధనార్జనే ధ్యేయంగా బెల్ట్ షాపులకు అక్రమ మద్యం అమ్మకాలు సాగుతున్న సంబంధిత అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.


## కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలు అమలు ఖాయం...

### - కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి...



ఆరు గ్యారంటి పథకాలతో ప్రజలకు కాంగ్రెస్ భరోసా ఇస్తుందని,ఆరు గ్యారెంటీలు అమలు ఖాయమని కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి అన్నారు. అమీనాపురం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సామ సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం నాడు మండలంలోని అమీనాపురం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీ పథకాలతో ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి మాట్లాడుతూ... తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ప్రతినెల 2500,గ్యాస్ సిలిండర్ ధర 500 రూ!లకే ఇస్తామని తెలిపారు. మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం,రైతు భరోసా పథకం కింద ప్రతి ఏటా ఎకరానికి 15వేల రూపాయలు,వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి 12000,వరి పంటకు 500 రూపాయలు,ఇందిరమ్మ ఇండ్లు పథకం కింద ఇల్లు లేని వారికి ఇంటి స్థలంతో పాటు ఐదు లక్షలు,యువ వికాసం పథకం క్రింద విద్యార్థులకు 5 లక్షలు,విద్యా భరోసా చేయూత పథకం క్రింద నెలకు పింఛను 4000,పదిలక్షల రాజీవ్ ఆరోగ్యశ్రీ బీమా,గృహ జ్యోతి పథకం కింద 200 యూనిట్ల వరకు ఉచిత కరెంటు,ఈ పథకాలను కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 100 రోజులలో అమలు చేస్తుందని చెప్పారు. గతంలో కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిన ప్రకారం తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియా గాంధీకి రాబోయే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తెచ్చి కానుకగా ఇవ్వాలన్నారు. మానుకోట కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ మురళి నాయక్ చేతి గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు కళ్లెం శ్రీనివాస్ రెడ్డి,కేసముద్రం మండల యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ లింగాల నేతాజీ,గ్రామ పార్టీ ఉపాధ్యక్షులు జన్ను కట్టయ్య,పార్టీ కార్యదర్శి యారా సాగర్,సీనియర్ నాయకులు షేకిడి వెంకన్న,అల్లరి ఎల్లయ్య,వంతడుపుల సమ్మయ్య,ఇనుముల కర్ణాకర్, జన్ను శ్రీను,కుక్కమూడి సురేష్,ఎర్రంశెట్టి కృష్ణ,జన్ను కృష్ణ,అమ్మరాజు రాజు,కొనకటి మహేందర్,కొనకటి మధు,కాసు సతీష్,కడారి అజయ్,కొడారి సాయికిరణ్,శివ తదితరులు పాల్గొన్నారు...

## కాంగ్రెస్ విజయభేరి సభను విజయవంతం చేయండి



**కొడకండ్ల, నవంబర్07(అక్షరం న్యూస్):**

జనగామ జిల్లాకొడకండ్ల మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం రోజున కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సురేష్ నాయక్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. అనంతరం సురేష్ నాయక్ మాట్లాడుతూ గురువారం రోజున పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలో జరగబోయే విజయభేరి బహిరంగ సభకు తెలంగాణ పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి ముఖ్య నాయకులు ఈసభకు వస్తున్న సందర్భంగా అదేరోజున పాలకుర్తి నియోజకవర్గం అభ్యర్థి హనుమాండ్ల ఝాన్సీ యశస్విని రెడ్డి నామినేషన్ వేస్తున్నారు కావున పెద్ద ఎత్తున అనుబంధ సంఘాల నాయకులు,కార్యకర్తలు, అభిమానులు,యువత తరలివచ్చి విజయభేరి సభను విజయవంతం చేయవలసిందిగా కోరుతున్నామని అన్నారు. ఈ సమావేశంలో పిసిసి మాజీ సభ్యులు కేతిరెడ్డి నిరంజన్ రెడ్డి,కొడకండ్ల మాజీ సర్పంచ్ ఉప్పల సోమయ్య,జిల్లా మైనార్టీ అధ్యక్షులు అబ్దుల్లా,మండల కాంగ్రెస్ ఇన్చార్జి ప్రసాద్ రెడ్డి, నెమరుగొమ్ముల వెంగళరావు, మహేందర్,రవీందర్,పాలకుర్తి నియోజకవర్గం యూత్ నాయకులు రాజేష్ నాయక్,యాకేష్,పాలకుర్తి సోషల్ మీడియా నియోజకవర్గ కో ఆర్డినేటర్ నక్క యాక స్వామి, బిక్షపతి,రమేష్,వివిధ గ్రామాలపార్టీ అధ్యక్షులు,సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## ఓటు హక్కు యొక్క విశ్లేషణ, అవగాహన సదస్సు కార్యక్రమం





**జ్యోతి నగర్ నవంబర్ 7 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

23-రామగుండం నియోజకవర్గ పరిధిలో జిల్లా అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు), రామగుండం నియోజకవర్గ రిటర్నింగ్ ఆఫీసర్(ఆర్.ఓ) అరుణశ్రీ (ఐ.ఏ.ఎస్.) ఆదేశాల మేరకు స్వీప్( సిస్టమేటి కోటర్స్ ఎడ్యుకేషన్ అండ్ ఎలక్ట్రోల్ పార్టిసిప్షన్ )ఆధ్వర్యంలో ఓటరు అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సి. హెచ్. నాగేశ్వర్, రామగుండం స్వీప్ నోడల్ ఆఫీసర్ స్వరూప రాణి గారు పాల్గొన్నారు.చైతన్య రథంతో కళాజాతర బృందం కళాకారులు రామగుండం నియోజకవర్గ పరిధిలోని గోదావరిఖనిలోని న్యూ పోరెట్ పల్లీ, పి.కె. రామయ్యా కాలనీ, కె.సి.ఆర్. కాలనీ, చంద్రబాబు నాయుడు కాలనీ, అదేవిధంగా గోలి వాడ, అంతర్గం, టి.టి.ఎస్. అంతర్గం, పెద్ధంపెట్ గ్రామాల్లో ఓటరు అవగాహన సదస్సు కార్యక్రమాలను నిర్వహించారు.మున్సిపల్ కార్యాలయంలో ట్రాన్స్ జెండర్స్ తో సమావేశం నిర్వహించి ఓటరు అవగాహన సదస్సుల గురించి తెలియజేయడం జరిగింది.ఓటు ప్రాధాన్యత గురించి కళాకారులు తమ గేయ రచన,ఆట,పాటలతో ప్రజలను చైతన్య పరిచారు.ఈ కార్యక్రమంలో మెప్మా సి.ఒ.లు, జూనియర్ అసిస్టెంట్లు లు,మునిసిపల్ సిబ్బంది, ఆర్.పి.లు,ఆశ వర్కర్లు,అంగన్వాడీ సిబ్బంది, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## రామగుండం నియోజకవర్గంలోని చెక్ పోస్ట్ల వద్ద వాహనాలు తనిఖీ

**రామగుండం నియోజకవర్గ అసిస్టెంట్ వ్యయ పరిశీలన అధికారి అశోక్ కుమార్**





**జ్యోతి నగర్ నవంబర్ 7 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

23- రామగుండం, ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున నియోజకవర్గ పరిధిలోని టోల్ ప్లాజా వసంత్ నగర్ చెక్ పోస్టు, రామగుండం మసీద్ చౌరస్తా వద్ద అసిస్టెంట్ వ్యయ పరిశీలన అధికారి అశోక్ కుమార్, గంగానగర్ చెక్ పోస్ట్, ప్రాంతాల్లో ఎఫ్.ఎస్. టి. టీమ్ ఆధ్వర్యంలో వాహనాలు తనిఖీలు నిర్వహించారు.అదేవిధంగా అభ్యర్థుల ప్రచార వాహనాలకు సంబంధించి వాహన అనుమతులు,సౌండ్ మైక్ సెట్ అనుమతులు పరిశీలించి తగిన సూచనలు చేయడం జరిగినది. అదేవిధంగా అనుమతిపత్రంలను కనిపించే విధంగా వాహనాలపై డిస్ప్లే చేయబడాలని సూచించారు.అభ్యర్థుల కరపత్రాలకు సంబంధించి వాటిపై ప్రింటింగ్ ప్రెస్ అడ్రస్, ప్రింటింగ్ చేయించిన వారి పేరు, ప్రింటింగ్ చేయబడిన కరపత్రముల సంఖ్యకు సంబంధించిన వివరాలు అయా కరపత్రములపై ముద్రించాలని, పలు సూచనలు కూడా చేయడం జరిగింది.అభ్యర్థుల యొక్క ప్రచార వాహనాలు, కరపత్రములు, ఇతర ప్రచారాలకు సంబంధించిన అన్ని వ్యయ వివరాలను సహాయ వ్యయ పరిశీలన అధికారి పరిశీలించి అభ్యర్థుల యొక్క వ్యయ పట్టికలో ప్రతిరోజు ఎంట్రీ చేయడం జరుగుతుందని తెలియజేశారు.ఎన్నికల కోడ్ నియమాలను అనుసరించి రామగుండం నియోజకవర్గ పరిధిలో ఎఫ్. ఎస్. టి. టీమ్ లు 9, ఎస్.ఎస్.టి. టీమ్ లు 9, వి.ఎస్.టి 2 అందుబాటులో ఉండి అన్ని ప్రాంతాల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రామగుండం నియోజకవర్గం

ఎన్నికల నియమాలను అనుసరించి అధికారులకు సహకరించవలసిందిగా, అదేవిధంగా ఎన్నికల నియమాలను ఉల్లంగించిన వారికి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని చ జరిగిందని జిల్లా అధనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు),రామగుండం రిటర్నింగ్ అధికారి జే.అరుణశ్రీ(ఐ.ఏ.ఎస్.) సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.

## ప్రజలు అభివృద్ధికి కంకణం కట్టాలి

**-బీఆర్ఎస్ నేత సునీత లక్ష్మారెడ్డి..**

**-అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలు..**

**-శ్రీచాముండేశ్వరి అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే మదన్ రెడ్డి,సునీత లక్ష్మారెడ్డి**

**-చిలిపిచేడ్ మండలంలో బీఆర్ఎస్ గడప గడపకు ప్రచారం**



**మెదక్, బ్యూరో, చిలిపిచేడ్, నవంబర్, 7 ( అక్షరం న్యూస్)**

చిలిపిచేడ్ మండలంలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి సునీత లక్ష్మారెడ్డి,ఎమ్మెల్యే మదన్ రెడ్డి ప్రచారాన్ని నిర్వహించారు.ముందుగా చిట్కుల్ గ్రామా శివారులో వెలసిన శ్రీచాముండేశ్వరి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం చిట్కుల్ గ్రామం నుండి ఇంటింటి ప్రచారం భాగంగా బీఆర్ఎస్ ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ ప్రచారాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ అభ్యర్థి సునీత లక్ష్మారెడ్డి మాట్లాడుతూ...దేశంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణ ప్రభుత్వం సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందని,బీఆర్ఎస్ పార్టీ వచ్చాకే ప్రజలందరి సంక్షేమ పథకాలు అందుతున్నాయని అన్నారు.చిలిపిచేడ్ మండల ప్రజలు అభివృద్ధిని చూసి ఓటు చేయాలనీ మన రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ మరిన్ని సంక్షేమ పథకాలు ప్రజలు తీసుకోచాలని మరోసారి కారు గుర్తుకే ఓటు వేసి మీ ఇంటి ఆడబిడ్డను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు అశోక్ రెడ్డి,ఉపాధ్యక్షుడు బెస్త లక్ష్మణ్, ఎంపిపి వినోద దుర్గారెడ్డి, వైస్ ఎంపీపీ విశ్వంభస్వామి సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు లక్ష్మి దుర్గారెడ్డి, ఎంపిసిటిల ఫోరమ్ అధ్యక్షుడు సుభాష్ రెడ్డి, సర్పంచ్ లు, ఎంపిటిసీలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బిఆర్ ఎస్ గూటికి మాజీ ఎంపిటిసి..

మండల పరిధిలోని చిట్కూల్ గ్రామానికి చెందిన మాజీ కాంగ్రెస్ ఎంపిటిసి ఆంజనేయులు గుప్తా ఎమ్మెల్యే మదన్ రెడ్డి, బిఆర్ ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సునీతా రెడ్డి ల సమక్షంలో గులాబీ కండువాను కప్పుకున్నారు..

# కేసీఆర్‌కు ప్రజలు బ్రహ్మరథం...

**కేసీఆర్ కు అండగా ఆశీర్వదించాలి..**
**రైతురాజ్యం కేసీఆర్ కే సాధ్యమైంది..**
**ఒక్క రైతులకే లక్ష కోట్లు ఖర్చు ..**
**తెలంగాణా నుంచి కాంగ్రెస్ ను పారదోలాలి..**
**వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే..**
**మూడోసారి కేసీఆర్ సీఎం కావడం ఖాయం.**
**పామాయిల్ అభివృద్ధి కి అగ్రస్థానం..**
**మెచ్చాను మంచి మెజార్టీతో గెలిపించాలి..**
**అశ్వారావుపేట లో జరిగిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే,**
**అభ్యర్థి మెచ్చా నాగేశ్వరరావు తో కలసి**
**మాట్లాడిన ఎంపీ నామ నాగేశ్వరరావు**



**ఖమ్మం/తల్లాడ నవంబర్ 7 (అక్షరంన్యూస్)**

రాష్ట్ర వ్యాప్తంగా బీఆర్ఎస్ పార్టీకి , సీఎం కేసీఆర్ కు ప్రజలు మద్దతుగా నిలిచి బ్రహ్మరథం పడుతున్నారని బీఆర్ఎస్ లోక్ సభ పక్ష నాయకులు ,ఖమ్మం పార్లమెంటు సభ్యులు నామ నాగేశ్వరరావు అన్నారు. అశ్వారావుపేటలో మంగళవారం స్థానిక ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు తో కలసి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఎంపీ నామ ఈ సందర్భంగా అశ్వారావుపేట లో జరిగిన విలేకరుల సమావేశంలో మెచ్చా తో కలసి మాట్లాడారు . వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని, మూడోసారి కెసిఆర్ అత్యధిక మెజారిటీతో గెలవబోతున్నారని అన్నారు. దేశంలో ఎక్కడా లేని సంక్షేమ కార్యక్రమాలు, పథకాలు ప్రవేశపెట్టి, విజయవంతంగా అమలు చేసిన ఘనత కెసిఆర్ కి దక్కుతుందన్నారు. రైతు బంధు పథకం పెట్టి 73 వేల కోట్ల రూపాయలను రైతుల ఖాతాల్లో జమ చేయడం ఒక చరిత్ర అన్నారు. దాదాపు రైతులకు సంబంధించి వివిధ పథకాల కింద లక్ష కోట్ల వరకు ఖర్చు చేశారని చెప్పారు.

యావత్ రైతాంగం మొత్తం కెసిఆర్ కు అండగా ఉందన్నారు. అనేక సంక్షేమ పథకాల ద్వారా రైతు రాజ్యాన్ని సాకారం చేశారని చెప్పారు. అనేక సంక్షేమ పథకాలు సంక్షేమ కార్యక్రమాలుతో పచ్చ పడుతున్న రాష్ట్రాన్ని చూసి మిగతా పార్టీలకు కన్ను కుట్టిందన్నారు. వారు చెప్పే మాయమాటలు నమ్మి మోసపోవద్దని, ప్రజలంతా ఆలోచించాలని అన్నారు. బీఆర్ఎస్ మేనిఫెస్టో బ్రహ్మాండంగా ఉందని, మూడోసారి ప్రభుత్వం ఏర్పడగానే దానిని ఘనంగా అమలు చేసుకుందామని చెప్పారు. రాష్ట్రంలో విద్య, వైద్యం అభివృద్ధికి పెద్దపీట వేశారని తెలిపారు .పార్లమెంట్లో ఎన్నడూ తెలంగాణ గురించి, తెలంగాణ ప్రజల సమస్యల గురించి, తెలంగాణ ప్రజల బాగోగులు గురించి ఏనాడు మాట్లాడని రాహుల్ గాంధీ ఈరోజు ఇక్కడకు వచ్చి అవాకులు చవాకులు పేలుతూ పచ్చి, అబద్దాలు మాట్లాతున్నారని అన్నారు. పార్లమెంట్లో వ్యవసాయ బిల్లును అడ్డుకున్నానని రాహుల్ చెప్పడం విడ్డూరంగా ఉందని , అసలు ఆయన పార్లమెంట్ కే రాలేదని తెలిపారు. కాంగ్రెస్ పార్టీని తెలంగాణ నుంచి పారదోలాలని పిలుపు నిచ్చారు .త్వరలో జరిగే అశ్వారావుపేట ప్రజా ఆశీర్వాద సభ కు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని నామ విజ్ఞప్తి చేశారు. రైతుబిడ్డగా రైతుల సమస్యలు దగ్గరగా చూశానని చెప్పారు. నీళ్లు , కరెంట్, పెట్టుబడి లేక అప్పులు చేసి రైతులు ఆత్మహత్య చేసుకున్న చరిత్ర గతంలో ఉండేదని , కెసిఆర్ వచ్చిన తర్వాత పరిస్థితి బాగుపడిందన్నారు. రైతు సంక్షేమ రాజ్యం తీసుకు వచ్చారని చెప్పారు.

దేశంలోనే కాదు ప్రపంచంలో ఎక్కడా లేనటువంటి రైతు సంక్షేమ పథకాలు తెలంగాణలో ప్రవేశపెట్టడం జరిగిందని నామ తెలిపారు .సీఎం కేసీఆర్ పామాయిల్ సాగు ప్రధమ ప్రాధాన్యత ఇచ్చి అన్ని విధాల ఆదుకుంటామని చెప్పారు. రానున్న కాలంలో 10 లక్షల ఎకరాల్లో పక్కా ప్రణాళికతో పామాయిల్ సాగుకు చర్యలు తీసుకోవడం జరిగిందని చెప్పారు .అందులో భాగంగా పది పన్నెండు పామాయిల్ ఫ్యాక్టరీలకు శంకుస్థాపన చేయడం జరిగిందని నామ చెప్పారు.రానున్న ఎన్నికల్లో మెచ్చా నాగేశ్వరరావు ను మంచి మెజార్టీతో గెలిపించి, అసెంబ్లీకి పంపించాలని నామ ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.

**ప్రజా ఆశీర్వాద సభ ఏర్పాట్లు పరిశీలన ...**

ఈ సందర్భంగా ఎంపీ నామ నాగేశ్వరరావు స్థానిక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి మెచ్చా నాగేశ్వరరావు తో కలసి అశ్వారావుపేట సీఎం ప్రజా ఆశీర్వాద సభ ఏర్పాట్లు ను పరిశీలించారు. సభ విజయవంతానికి పార్టీ నాయకులకు నామ పలు సూచనలు చేశారు. భారీగా తరలివచ్చి, సభను జయప్రదం చేయాలని నామ ప్రజలను కోరారు.

## రామగుండంలో భారీ ఎత్తున నామినేషన్ వేసిన పి జీవన్ రావు



**జ్యోతి నగర్ నవంబర్ 7 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

ఎన్ టి పి సి మాజీ ఉద్యోగి టిఆర్ఎస్ నాయకుడు తెలంగాణ కాంట్రాక్ట్ వర్కర్స్ కౌన్సిల్ అధ్యక్షుడు పారువెల్లి జీవన్ రావు మంగళవారం రామగుండం అసెంబ్లీ నియోజకవర్గం నుంచి స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు. మాతంగి కాలనీలోని తన నివాసం నుంచి పెద్ద ఎత్తున ఊరేగింపుగా బయలుదేరారు. తమ నాయకులు అనుచరులతో ఎంపీటీసీ రిటర్నింగ్ కార్యాలయం వరకు డప్పుల శబ్దాలతో ఊరేగింపుగా తరలివచ్చారు. అనంతరం రిటర్నింగ్ అధికారి కి తన నామినేషన్ పత్రాలు సమర్పించారు. స్వతంత్ర అభ్యర్థిగా తనను గెలిపించాలని ఆయన కోరారు రామగుండం నియోజకవర్గం ఒక ప్రణాళిక బద్ధంగా అభివృద్ధి చేస్తానని అన్నారు

## రెండు నామినేషన్లు దాఖలు

**-ఎన్నికల రిటర్నింగ్ అధికారి చంద్రకళ తెలిపారు.**




**గద్వాల్ జిల్లా/అయిజ మండలం/నవంబర్07/అక్షరం న్యూస్:-**

మండల పరిధిలో సాధారణ ఎన్నికలలో భాగంగా అలంపూర్ నియోజకవర్గ అసెంబ్లీ స్థానానికి మంగళవారం ఇద్దరు నామినేషన్లు దాఖలు చేసినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి చంద్రకళ ఒక ప్రకటనలో తెలిపారు. అయిజ పట్టణానికి చెందిన మేరమ్మ భారత రాష్ట్ర సమితి పార్టీ తరపున రెండు సెట్ల నామినేషన్ రిటర్నింగ్ అధికారికి అందజేశారు. అలాగే భారతీయ జనతా పార్టీ తరపున మాదన్న నామినేషన్ను రిటర్నింగ్ అధికారికి అందజేసినట్లు తెలిపారు. వారి నామినేషన్ పత్రాలను పరిశీలించి తీసుకోవడం జరిగిందని రిటర్నింగ్ అధికారి వివరించారు.

## బీఆర్ఎస్ అభ్యర్థి పువ్వాడ నామినేషన్ సెట్ ధాఖలు చేసిన మేయర్..

**ఖమ్మం/ తల్లాడ నవంబర్ 7 (అక్షరంన్యూస్)**

ఖమ్మం నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి పువ్వాడ అజయ్ కుమార్ నామినేషన్ సెట్ ను మున్సిపల్ కార్యాలయంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఆదర్శ్ సురభి కి ఆయా పత్రాలు ధాఖలు చేసిన నగర మేయర్ పునుకొల్లు నీరజ, డెప్యూటీ మేయర్ ఫాతిమా జోహార, సుడా చైర్మన్ విజయ్ కుమార్, జడ్పిటిసి ప్రియాంక ఉన్నారు.




## ప్రచార జోరు పెంచిన హస్తం శ్రేణులు

**మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ప్రారంభం**

**అధికార పార్టీ శ్రేణుల్లో గుబులు**





**హనుమకొండ/భీమదేవరపల్లి/నవంబర్ 7 (అక్షరం న్యూస్)**

అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు స్పీడ్ పెంచారు. ఇంటింటికి తిరుగుతూ ప్రచారం చేస్తున్నారు. కాంగ్రెస్‌తోనే పేదలకు న్యాయం జరుగుతుందని, హుస్నాబాద్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పొన్నం ప్రభాకర్ గెలుపు కోసం కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కృషి చేస్తున్నారు. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలో కాంగ్రెస్ పార్టీ ప్రచారం ముమ్మరంగా కొనసాగుతుంది. మండలంలోని కొప్పూరు గ్రామంలో పంచముఖ ఆంజనేయస్వామి ఆలయంలో ఊస కోయిల ప్రకాష్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఆరు గ్యారంటీల కరపత్రాన్ని దేవుడి వద్ద ఉంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాంగ్రెస్‌కు ఓటు వేసి బీఆర్ఎస్ పాలనను అంతం చేయాలని కాంగ్రెస్ కార్యకర్తలు గడప గడపకు తిరుగుతూ ప్రజలను కోరుతున్నారు. డబుల్ బెడ్ రూం ఇల్లు, ఇంటికో ఉద్యోగం, దళితులకు మూడెకరాల భూమి ఇస్తానని మాయమాటలు చెప్పి కేసీఆర్ అధికారంలోకి వచ్చారని ప్రజలకు వివరించారు. కాంగ్రెస్ పార్టీ తీసుకువచ్చిన 6 గ్యారంటీలను ప్రజలకు వివరించారు. మండలంలోని ముల్కనూర్ గ్రామంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ నూతన కార్యాలయాన్ని సైతం ప్రారంభించారు. మండలంలో కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవాన్ని తీసుకువచ్చేందుకు కార్యకర్తలు అహర్నిశలు కృషి చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల ప్రచారం, ప్రజల్లో ఆదరణ చేస్తుంటే అధికార పార్టీ నాయకుల్లో గుబులు పుట్టిస్తోంది.కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ప్రారంభించిన వారిలో ప్రొఫెసర్ వీరన్న నాయక్, కొలుగూరి రాజు, చిట్టంపల్లి ఐలయ్య, చిదురాల స్వరూప, బొజ్జపూరి అశోక్ ముఖర్జీ, ఆదరి రవీందర్, మాడుగుల గోపి, ఎదులాపురం తిరుపతి, బొల్లంపల్లి షద్రక్, గజ్జల సురేష్, నరేందర్ గౌడ్, గుడి కందుల రాజు, తాళ్లపల్లి పవన్, బొల్లి సుమన్, బొల్లంపల్లి రాజు, మాట్ల రాహుల్, అంబాల రాజు తదితరులు ఉన్నారు.

## లింగాపూర్,జనగామ కరకట్ట నిర్మాణానికి కృషి చేస్తా...

**30 ఏళ్ల అవినీతి మరకలేని రాజకీయం...**

**రామగుండం నియోజకవర్గ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి కందుల సంధ్యారాణి...**

**జ్యోతి నగర్ నవంబర్ 7 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

రామగుండం నియోజకవర్గంలో అధిక వర్షాలు కురిస్తే గ్రామాలు మునిగిపోయే పరిస్థితులు నెలకొంటున్నాయని ఈ మేరకు రామగుండంలో బిజెపిని గెలిపిస్తే లింగాపూర్ నుండి జనగామ వరకు 8 కిలోమీటర్ల మేర కరకట్ట నిర్మాణానికి కృషి చేస్తానని బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి కందుల సంధ్యారాణి తెలిపారు. ఈ సందర్భంగా ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం ఎన్టీపీసీలోని జంగాలపల్లి పీకే రామయ్య క్యాంపు కాలనీ లో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రామగుండం నియోజకవర్గంలో బిజెపి పార్టీకి ఓటు వేసి గెలిపిస్తే వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. కేంద్ర ప్రభుత్వం పేద ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశ పెడుతుందని నరేంద్ర మోడీ నాయకత్వంలో రామగుండం నియోజకవర్గానికి గొప్ప పాలన అందించడానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. అలాగే గోదావరిఖని బస్టాండ్ లోని ఆర్టీసీ కార్మికులను కలిసారు. ప్రభుత్వం నుండి వారికి రావాల్సిన బకాయిల వివరాలు తెలుసుకున్నారు. బీజేపీని గెలిపిస్తే ఆర్టీసీ అభివృద్ధికి కృషి చేస్తానని చెప్పారు. తన 30 యేళ్ల రాజకీయ జీవితంలో ఎటువంటి అవినీతి లేకుండా ప్రజలకు పాలన అందించానన్నారు.అనంతరం బస్టాండ్ లో ఆటో డ్రైవర్లతో పాటు టీ స్టాల్స్ నిర్వాహకులు, తదితరులను కలిసి బిజెపికి ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని సంధ్యారాణి కోరారు.



# ప్రతి ఇంటికి సంక్షేమ పథకం అందిస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్..

బీఆర్ఎస్ తోనే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం..
మంగళ హారతులతో స్వాగతం పలికిన మహిళలు..
పెద్ద ఎత్తున మదన్ లాల్ కు మద్దతు తెలుపుతున్నా ప్రజలు..





ఖమ్మం/వైరా నవంబర్ 7 (అక్షరంన్యూస్)

తెలంగాణ రాష్ట్ర ఏర్పడిన తర్వాత అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేస్తున్న ప్రభుత్వం బీఆర్ఎస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసీఆర్ అని వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బాణోత్ మదన్ లాల్ అన్నారు. మంగళవారం వైరా మండలంలో స్నానాల లక్ష్మీపురం, ముసలమడుగు, కొండకుడిమ, ఖానాపురం, గోవిందపురం ,గన్నవరం ,దాచాపురం, లింగన్నపాలెం గ్రామాల్లో మదన్ లాల్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామాలకు వచ్చిన వైరా నియోజకవర్గ బిఆర్
పార్టీ అభ్యర్థి బాణోత్ మదన్ లాల్ కు అడుగడుగున పెద్ద ఎత్తున ప్రజలు ఘన స్వాగతం పలికి పూల వర్షం కురిపించారు. మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికి నుదుట కుంకుమ దిద్దారు. ఈ సందర్భంగా పలు ఆలయాల్లో మదన్ లాల్ పూజలు నిర్వహించారు. అనంతరం మదన్ లాల్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి ఏదో ఒక రూపంలో అందుతున్నాయని ఆయన అన్నారు. అదేవిధంగా అన్ని వర్గాల ప్రజలకు సముచిత స్థానం కల్పించిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ కి దక్కిందని తెలిపారు .తండాలను దళితవాడలను గ్రామపంచాయతీలుగా మార్చిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ దే, ప్రతి గ్రామ పంచాయతీకి ట్రాక్టర్ వాటర్ ట్యాంక్ అందించడం జరిగిందని తెలిపారు. గ్రామ పంచాయతీల అభివృద్ధి కోసం ప్రత్యేక ప్రణాళికను రూపొందించి పల్లె ప్రగతి కార్యక్రమాన్ని చేపట్టడంతో పాటు పెద్ద ఎత్తున కాలుష్య నివారణ కోసం హరితహారం కార్యక్రమాన్ని ఒక పండగలు చేపట్టిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ ది . ముఖ్యమంత్రి కేసీఆర్ ఆశీర్వదించి వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా నన్ను నియమించడం జరిగిందని మీలో ఒకడిగా మీ కుటుంబ సభ్యులుగా ఉంటున్న నన్ను ఈ నెల 30న జరగబోయే శాసనసభ ఎన్నికల్లో కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని అన్నారు. నిరంతరం మీకు సేవ చేసి అభివృద్ధిలో భాగస్వామ్యం అయే బాధ్యత నాపై ఉంచండి అని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రతి ఇంటి కి మహిళలు ఇబ్బంది పడకూడదని మిషన్ భగీరథ పథకాన్ని పెట్టి త్రాగునీరు నల్ల ద్వారా అందించిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ కే దక్కిందన్నారు .మహిళల అభివృద్ధి కోసం సౌభాగ్య లక్ష్మి పథకాన్ని ప్రవేశపెట్టడం జరుగుతుందని ఈ పథకం ద్వారా ప్రతినెల మహిళలకు 3000 రూపాయలు అందించడం జరుగుతుంది అన్నారు. ముసలమడుగులో ఎమ్మెల్యే రాములు నాయక్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆశీస్సులతో వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న బాణోత్ మదన్ లాల్ భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని, మదన్ లాల్ గెలుపుతోనే నియోజకవర్గ మరింత అభివృద్ధి చెందుతుందని ప్రతి ఒక్కరూ కారు గుర్తుపై ఓటు వేసి మదన్ లాల్ ను గెలిపిస్తే రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ మరోసారి ఈ రాష్ట్రానికి మూడోసారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టడం తధ్యమని అన్నారు.గన్నవరం లో అంబేద్కర్ విగ్రహం వద్ద పూల మాల వేసి నివాళి మదన్ లాల్ అర్పించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బాణా వెంకటేశ్వరావు, దిశా కమిటీ సభ్యులు కట్టా కృష్ణార్జునరావు ,ఎంపీపీ వేల్పుల పావని, జడ్పిటిసి నంబూరి కనకదుర్గ, వైరా వ్యవసాయ మార్కెట్ చైర్మన్ పసుపులేటి మోహనరావు, లక్ష్మీపురం సర్పంచ్ అంబిక రామారావు, ముసలమడుగు సర్పంచ్ చింతనిప్పు సుధారాణి ,ఖానాపురం సర్పంచ్ ,జడ్పీ కోఆప్షన్ సభ్యులు లాల్ మహ్మద్, ముసలమడుగు ఎంపీటీసీ శీలం వెంకటరామిరెడ్డి,గన్నవరం ఎంపీ టిసి యర్రమల్ల సౌజన్య, వర్తక సంఘం అధ్యక్షులు వనమా విశ్వేశర రావు, బీఆర్ఎస్ జిల్లా నాయకులు డాక్టర్ కాపా మురళీకృష్ణా, మాదినేని రామనారాయణ ,మోరంపూడి ప్రసాద్, భూమాత కృష్ణమూర్తి ,కొత్తా వెంకటేశ్వరావు,బోయినపల్లి క్రిష్ణా మూర్తి ,మేడూరి రామారావు,మేదరమెట్ల శ్రీనివాస్ రావు, మేదరమెట్ల రాము మొరంపూడి బాబు, చింతనిప్పు కరుణాకర్ రావు,శీలం క్రిష్ణా రెడ్డి, తడకమల్ల నాగేశ్వరరావు, పగడవరకు నరసింహారావు ,మాది నేని ప్రసాద్, దొంతేబోయన వెంకటేశ్వర్లు ,ఏదునూరి శ్రీనివాసరావు ,మరికంటి శివ ,మాజీ వైస్ ఎంపీపీ తన్నీరు జ్యోతి, కామినేని శ్రీనివాసరావు ,గుజ్జర్లపూడి దేవరాజ్, రెబ్బవరం సర్పంచ్ సాదం రామారావు, దొంతబోయిన గోపి, తన్నీరు కిషోర్, దొంతేబోయిన వెంకటనారాయణ, నూకల వాసు, వజినేపల్లి చక్రవర్తి,పలువురు ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యం అందక ప్రజలు బేజారు

మద్నూర్ / నవంబర్ 07(అక్షరం న్యూస్ - కామారెడ్డి )

కామారెడ్డి జిల్లా రాష్ట్ర సరిహద్దు మద్నూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులు, ల్యాబ్ టెకనిషియాన్ విధులకు డుమ్మాలు కొట్టడం వలన పేద ప్రజలకు ప్రభుత్వ వైద్యం అందాకా ప్రవేటు అస్పత్రులకు పరుగులు పెట్టుతున్నారు. గత వారం రోజుల నుండి వాతావరణం లో మార్పులు రావడంతో ప్రజలు అనారోగ్యలకు గురవుతున్నారు. పేద ప్రజలు , గ్రామీణ ప్రజలకు ప్రవేటు ఆసుపత్రులలో చూపెట్టే సోమత లేకపోవడం మూలంగా గాత్యంత్రం లేక ప్రభుత్వ ఆసుపత్రికి వస్తే ఇక్కడ ఉండవలసిన 5 గురు వైద్యులకు ఒక్కరే విధులు నిర్వహించడం తో ప్రజలకు మెరుగైన వైద్యం అందాకా ప్రజలు ఇంబ్బందులు పడుతున్నారు . మిగతా వైద్యులు తమ యొక్క ప్రవేటు ఆసుపత్రులలో వైద్య సేవాలు కొనసాగించడం జరుగుతుంది. వైరల్ ఫీవర్ ఉండటం తో ఆయా గ్రామాల నుండి ప్రజలు ప్రభుత్వఆసుపత్రికి వస్తేయ్ రక్త పరీక్షలు నిర్వహించే సిబ్బంది గత రెండు రోజుల నుండి ఆసుపత్రి కి రాకపోవడం తో రక్త పరీక్షల కేంద్రం కు తాళం ఉండటం తో కొందరు ప్రవేటు ల్యాబ్ లకు వెళ్లి మరి కొందరు చేసేది ఏమి లేక దుక్కెడు బాధతో ఇంటికి వెళ్లడం జరుగుతుంది. ఈ మద్నూర్ ప్రభుత్వ ఆసుపత్రి పై జిల్లా పాలన అధికారి, జిల్లా వైద్య అధికారి దృష్టి లేక ఇక్కడ సిబ్బంది ఇష్టం వచ్చినట్టు విధులు నిర్వహించడం జరుగుతుంది. వైద్యులు కేవలం ప్రతి రోజు ఒక్కరే ఒక రెండు, మూడు గంటలు వైద్య సేవాలు అందించి వారి యొక్క ప్రవేటు ఆసుపత్రులకు వెళ్లిపోవడం తో ప్రభుత్వ ఆసుపత్రి కి వచ్చే రోగస్థులకు డాక్టర్ల ద్వారా వైద్యం అందాకా చేసేది ఏమి లేక విధుల్లాలో ఉన్నటువంటి నర్సులా ద్వారా మందులు ట్యాబ్లేట్ లు తీస్కొని వెళ్లిపోవడం జరుగుతుంది. కనీసం రోగస్థులకు కూడా ఇష్టం వచ్చినట్టు మాట్లాడం దురుసుగా వ్యవహరించడం జరుగుతుంది. పత్రిక రిపోర్టర్ ఫోన్లు చేసిన లేపకుండా




రోగస్థులు ఫోన్లలో మాట్లాడిపించిన మేము ఎందుకు మాట్లాడలి, వారు రిపోర్టార్ ఉంటే మాకేంది అన్నట్టు మాట్లాడటం జరుగుతుంది. జిల్లా అధికారులు మద్నూర్ ప్రభుత్వ ఆసుపత్రి పై ప్రత్యక దృష్టి పెట్టి 5గురు డాక్టర్లు ప్రతి రోజు విధులు నిర్వహించే విధంగా , ల్యాబ్ టెక్నీషియాన్ ప్రతి రోజు విధులు నిర్వహించే విధంగా దృష్టి పెట్టాలని మండల ప్రజలు కోరుతున్నారు.జిల్లా అధికారుల దృష్టి లేక మద్నూర్ ప్రభుత్వ ఆసుపత్రి వైద్య బృందం సభ్యులు ఇష్టం వచ్చినట్టు విధులు నిర్వహించడం జరుగుతుందని మండల ప్రజలు చర్చించుకోవడం జరుగుతుంది.

## జివాగ్రో వారి ఆర్మచుర ప్రోడక్ట్ వాడిన రైతు పొలంలో క్షేత్ర ప్రదర్శన



గద్వాల్ జిల్లా/అయిజ మండలం/నవంబర్07/అక్షరం న్యూస్:-
మండల పరిధిలోజివాగ్రో వారి ఆర్మచుర ప్రోడక్ట్ వాడిన రైతు పొలంలో క్షేత్ర ప్రదర్శన. అనంతరం అయిజ మండలం ఉత్తనూరు గ్రామంలో నిర్వహించిన లక్ష్మన్న యాదవ్ రైతు పొలంలో ఆర్మాచుర ప్రోడక్టను వాడినందున బూడిద, కాయమచ్చ తెగులు నివారణ మరియు పంట నాణ్యత గ్రీనిస్ బాగా ఉండడంతో జీవాగ్రో కంపెనీవారు క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు. ఇందులో భాగంగా చుట్టుపక్కల గ్రామాల రైతులు పంట పొలాన్ని చూసి తగిన సలహాలు సూచనలు కంపెనీ వారితో తీసుకొని వారు కూడా తమ వ్యవసాయ కొత్తగా ప్రయత్నించడానికి తెలుసుకున్నారు.కంపెనీ ప్రతినిధులు డివిఎస్ సుధాకర్ ఆర్ యం,జాజ హరికృష్ణ ఆర్ యంయం,నరేష్ టియం,జికె పరుషరముదు ఎఫ్ఎస్ఓ తదితరులు పాల్గొన్నారు.

## చొప్పదండి ధర్మ సమాజ్ పార్టీ అభ్యర్థి గా జంగం సాధన నామినేషన్

-బీసీ,ఎస్సీ,ఎస్టీ ల రాజ్యమే ధర్మ సమాజ్ పార్టీ ధ్యేయం

చొప్పదండి /కరీంనగర్,నవంబర్ 07 (అక్షరం న్యూస్ )
కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం ధర్మ సమాజ్ పార్టీ (డీఎస్పీ )
ఎమ్మెల్యే అభ్యర్థిగా జంగం సాధన మంగళవారం రోజున చొప్పదండి లో నామినేషన్ వేశారు. ఈ సందర్బంగా జంగం సాధన మాట్లాడుతూ బీసీ,ఎస్సీ,ఎస్టీలంతా అణగారిన వర్గాలు వారు తరతరాల నుండి దోపిడీకి గురవుతున్నారని,వీరందరి కోసమే ధర్మసమాజ్ పార్టీ ఆవిర్భవించిందని,కాబట్టి బీసీ,ఎస్టీల రాజ్యమే రావాలని కోరారు.ఈ కార్యక్రమంలో ముల్కల శంకర్, అనిల్, ఎడపల్లి బాబు,కొమ్ము విక్రమ్, కుడుకల మధు ,విక్రం కురుమ,సురేష్, శివ, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.




## అఖండ హరినామ సంకీర్తనలు భజనలు



గద్వాల్ జిల్లా/అయిజ మండలం/నవంబర్07/అక్షరం న్యూస్:-
మండల పరిధిలోఅఖండ హరినామ సంకీర్తనలు భజనా లో పాల్గొన్న ఉత్తనూరు ధన్వంతరి వెంకటేశ్వర స్వామి భజన మండలి. తిరుమల తిరపతి దేవస్థాన కమిటీ ఆహ్వానం మేరకు తిరుమలలో అఖండ హరినామ సంకీర్తనలు చేసిన ఉత్తనూరు ధన్వంతరి వెంకటేశ్వర స్వామి భజన మండలి వారు ఇందులో పాల్గొన్న కమిటీ అధ్యక్షుడు తిరుమలేష్,వసూరప్ప,లక్ష్మ న్న,ఉత్త నూరప్ప,రామాంజనేయులు,శీను,రాముడు, వీరేష్,పరుశురాముడు,రవిలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సీవీ రామన్ జయంతి

గద్వాల్ జిల్లా/అయిజ మండలం/నవంబర్07/అక్షరం న్యూస్:-
మండల పరిధిలోఘనంగా సీవీ రామన్ జయంతి పట్టణ బిజెపి నాయకులు.అయిజ మండల కేంద్రంలో భారతీయ జనతాపార్టీ, అయిజ కార్యాలయంలో పట్టణ ప్రధాన కార్యదర్శి ప్రదీప్ స్వామి ఆధ్వర్యంలో సి.వి రామన్ జయంతి కార్యక్రమాలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సి.వి రామన్ చిత్రపటానికి పూలమాల వేసి మనసారా నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూఈ తరం విద్యార్థులకు సైన్స్ పట్ల మక్కువ కలిగేలా స్ఫూర్తిని నింపిన మహనీయులు సివి రామన్ నోబెల్ బహుమతి అందుకున్న తొలి భారతీయ శాస్త్రవేత్త సీవీ రామన్, నవంబర్ 7 1888 తమిళనాడులోని తిరుచురాపల్లిలో జన్మించారు. భారత కీర్తి పతాకాన్ని రెపరెపలాడించిన ధృవతార సర్ చంద్రశేఖర్ వెంకటరామన్ (సీవీ రామన్) వైజ్ఞానిక రంగంలో ప్రపంచ దేశాలను తలదన్నేలా భారత్‌ను శక్తివంతంగా చూపి, అబ్బురపరిచే ప్రయోగాలకు నిలువెత్తు వేదికలా నిలిచారు సివి రామన్. సముద్రం నీరు నీలి రంగులో ఎందుకుంటుంది? ఈ అంశంపై సీ.వి. రామన్ చేసిన ప్రయోగం ఓ సంచలనం. రామన్ జీవితంలో మరో మైలురాయి రామన్ ఎఫెక్ట్ సిద్ధాంతం అని అన్నారు.ఈ కార్యక్రమానికి పట్టణ ప్రధాన కార్యదర్శి కంపాటి భగత్ రెడ్డి, ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు జి.వెంకటేష్ యాదవ్,పట్టణ ఉపాధ్యక్షుడు లక్ష్మణ్ గౌడ్, పట్టణ ఓబీసీ మోర్చా అధ్యక్షులు లక్ష్మణ్ ఆచారి, పట్టణ ఎస్సీ మోర్చా అధ్యక్షులు కడమంచి ఆది, పట్టణ సోషల్ మీడియా కన్వీనర్ చిటిమిటి కృష్ణ మరియు క్రియాశీలక కార్యకర్తలు పాల్గొన్నారు.



# వైరా మున్సిపాలిటీ పరిధిలో పలువురు బీఆర్ యస్ లో చేరిక..



ఖమ్మం/ వైరా నవంబర్ 7 (అక్షరంన్యూస్)
వైరా మున్సిపాలిటీ పరిధిలో 9,10 వార్డు లకు చెందిన వారు బొడ్డు క్రిష్ణా,షేక్ పెద్ద పుల్లయ్య, నుకావారపు శ్రీనివాస్ రావు లు మంగళవారం వైరా నియోజకవర్గ బీఆర్ యస్ పార్టీ అభ్యర్థి బాణోత్ మదన్,ఎమ్మెల్యే రాములు నాయక్ సమక్షంలో బీఆర్ యస్ పార్టీ లో చేరారు.ఈ సందర్భంగా వైరా నియోజకవర్గ బీఆర్ యస్ పార్టీ అభ్యర్థి బాణోత్ మదన్,ఎమ్మెల్యే రాములు నాయక్ వారికి పార్టీ కాండవ కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా మదన్ లాల్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ సంక్షేమం అభివృద్ధి చూసి పార్టీ లోకి వచ్చిన వారికి అండగా ఉంటాం అన్నారు.ఈ కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు నాయకులు ు పాల్గొన్నారు

## విశ్వరూప మహాసభకు తరలిరండి

-యంఆర్పిఎస్ జిల్లా నాయకులు



గద్వాల్ జిల్లా/అయిజ మండలం/నవంబర్07/అక్షరం న్యూస్:-
మండల పరిధిలోవిశ్వరూప మహాసభకు తరలిరండి యంఆర్పిఎస్ జిల్లా నాయకులు. మంగళవారం జోగులాంబ గద్వాల్ జిల్లా అయిజ మండలంలోని ఉత్తనూర్, తొత్తినొని దొడ్డి, కొత్తపల్లి గ్రామాలలో ఈ నెల హైదరాబాద్ లో 11న జరుగు మాదిగ ఉపకులాల విశ్వరూప మహాసభకు ఊరురా తరలి రావాలని మండల అధ్యక్షులు నాగరాజు మాదిగ జిల్లా సీనియర్ నాయకులు ఆంజనేయులు మాదిగ ఆధ్వర్యంలో కరపత్రాలు విడుదల చేశారు.అనంతరం ఉత్తనూర్ వెంకన్న, రాముడు,లక్ష్మన్న విద్యార్థులుమరియు తొట్టినోని దొడ్డి భాస్కర్,ఎర్రన్న,విజయ్ విద్యార్థులు,ఏసన్న, జమ్మన్న, అబ్రహం,సురేష్,భాస్కర్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## క్యాన్సర్ పై అవగాహన సదస్సు

వంగర వైద్యాధికారి శ్రీనాథ్




హనుమకొండ/భీమదేవరపల్లి/నవంబర్ 7 (అక్షరం న్యూస్)
క్యాన్సర్ పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని వంగర వైద్యాధికారి డాక్టర్ శ్రీనాథ్ తెలిపారు. నవంబర్ 7 జాతీయ క్యాన్సర్ అవగాహన దినోత్సవం పురస్కరించుకొని మండలంలోని వంగర ఉన్నత శ్రేణి ప్రభుత్వ ఆసుపత్రిలో మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి శ్రీనాథ్ మాట్లాడుతూ ఆధునిక జీవనశైలి క్యాన్సర్ కు ఒక కారణం గా చెప్పోచ్చన్నారు. మద్యం, పొగ త్రాగడం, ఆహార పదార్థాల్లో రంగులు, రసాయనాల వాడటం, హార్మోన్లు అధికంగా వాడటం, అధిక బరువు, నీటి వాతావరణ కాలుష్యం, తరచూ వేధించే ఇన్ఫెక్షన్లు ఇందుకు కారకాలుగా చెప్పుకోవచ్చని, వీటిపై అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఆరోగ్యకరమైన అలవాట్లు, ఆహారం తీసుకోవడం వలన క్యాన్సర్ రాకుండా అరికట్టవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్సిడి ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఉమశ్రీ, ఆసుపత్రి వైద్యులు డాక్టర్ రుబినా, డాక్టర్ రెహమాన్, డాక్టర్ దినేష్, పీఎంవో రవీందర్, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జెట్ స్పీడులో దూసుకుపోతున్న కారు జోరు వానలో నాగజ్యోతి ప్రచారం

**మీ బిడ్డ నై వస్తున్న ఆదరించి ఆశీర్వదించండి**
**సంక్షేమ పథకాలు అందించే బాధ్యత బిఆర్ఎస్ ప్రభుత్వానిదే**
**ఏజెన్సీ మండలాలను సస్యశ్యామలంగా మారుస్తాం**
**భారీ మెజారిటీతో బడే నాగజ్యోతిని ఎమ్మెల్యేగా గెలిపించాలి**
**ములుగు నియోజకవర్గ ఎన్నికల ఇన్చార్జి, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాసరెడ్డి**



మహబూబాబాద్ /కొత్తగూడ /నవంబర్ 07/అక్షరం న్యూస్ :- మహబూబాబాద్ జిల్లా ములుగు నియోజకవర్గం కొత్తగూడ గంగారం ఏజెన్సీ మండలాల్లో ఏజెన్సీ ప్రజల సమస్యలను పరిష్కరించి, గిరిజన, గిరిజనేతరులకు పట్టాలు ఇచ్చి సంక్షేమ పథకా లు అందించే బాధ్యతను బీ ఆర్ఎస్ ప్రభుత్వం తీసుకుం టుందన్నారు,ఇంటింటి ప్రచారం లో భాగంగా కొత్తపెల్లి, గోవిందా పురం నీలంపల్లి,ఎదుల్ల పల్లి లక్ష్మీపురం,మస్మి,లాడాయిగడ్డ, రామన్నగూడెం,వేలుబెల్లి, పోలారం,మాసంపెల్లి,తాటి వారి వేంపల్లి,గోపాలపురం,కార్లాయి, బత్తలపల్లి గ్రామాలలో ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి, ఎమ్మె ల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డిల కు మహిళలు ప్రజలందరూ పూలా బీషేకం చేస్తూ బతుక మ్మలతో బ్రహ్మరథం పట్టారు, అనంతరం ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ నాగజ్యోతి ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత నేను కూడా నిత్యం ఏజెన్సీ ప్రజలకు అందుబా టులో ఉం టూ సమస్యల పరిష్కారాని కి కృషి చేస్తామ న్నారు,ఎన్నో రోజు లుగా ఎదురుచూస్తున్న పాకాల నుండి కొత్తగూడ,గంగారం మం డలాలకు సాగునీరు అందించి ఏజెన్సీ మండలాలను సస్య శ్యామలంగా తీర్చిదిద్దుతామ న్నారు,ఇచ్చిన మాట తప్పని ప్రభుత్వం బిఆర్ఎస్ ప్రభుత్వం అని అన్నారు,మీరు భారీ మెజార్టీతో ములుగు ఎమ్మెల్యే గా బడే నాగజ్యోతిని గెలిపించి ముఖ్యమంత్రి కెసిఆర్ కు బహుమతిగా అందించి ఈ ప్రాంతా అభివృద్ధిని కొనసాగిం చుకోవాలన్నారు,గత ప్రభుత్వా ల పాలనలో మనకు ఒరిగింది ఏమీ లేదని కెసిఆర్ కొట్లాడితే వచ్చిన తెలంగాణ ప్రభుత్వం లోనే ఘనమైన అభివృద్ధి జరు గుతుందన్నారు,ప్రజలందరూ మీ ఇంటి ఆడబిడ్డగా నాగ జ్యో తిని ఆశీర్వదించి నాగజ్యోతిని ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరా రు,ఈ కార్యక్రమంలో ఒడిసిఎం ఎస్ వైస్ చైర్మన్ దేశిడి శ్రీనివాస్ రెడ్డి,మండల అధ్యక్షులు కొమ్మ నబోయిన వేణు,మండల అధి కార ప్రతినిధి బానోతు జవహ ర్లాల్ నెహ్రూ,వేలుబెల్లి ఎంపి టిసి మోకాళ్ళ సంతోష రాణి వెంకటేష్,సాదిరెడ్డిపల్లి ఎంపి టిసి ననుబోతుల స్వప్న లింగ న్న లతోపాటు ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, గ్రామ పార్టీ అధ్యక్షులు, నాయకులు, పాల్గొన్నారు.

## చొప్పదండి నియోజకవర్గ ఏఐఎఫ్బి అభ్యర్థి ముత్యాల విజయ్ కుమార్

**నవంబర్ 9న ఉదయం 11 కు నామినేషన్**



కరీంనగర్ జిల్లా బ్యూరో,07 నవంబర్ (అక్షరం న్యూస్)

చొప్పదండి అసెంబ్లీ నియోజకవర్గ ఏఐఎఫ్బి పార్టీ అభ్యర్థి ముత్యాల విజయ్ కుమార్ ను ముందుగా ప్రకటించిన విధంగా బండ సురేందర్ రెడ్డి ఏఐఎఫ్బి ప్రధాన కార్యదర్శి, ముత్యాల విజయ్ కుమార్ కు బి ఫామ్ ఇవ్వడం జరిగింది. ముత్యాల విజయ్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ, ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మరియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండ సురేందర్ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు అంబటి జోజి రెడ్డిలను కృతజ్ఞతలు తెలిపారు. నవంబర్ 9న ఉదయం 11 కు నామినేషన్ వేయనున్నట్లు తెలిపారు, తనతో ఈ కార్యక్రమంలో తేజ్ దీప్ రెడ్డి, పెద్దల్లి శేఖర్, అంబటి అమిత్ రెడ్డి, మాచర్ల అనిల్, సుమలత మాచర్ల, దొంత నరేందర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## నగర కాంగ్రెస్ కార్యకర్తల ఆవేదన

- జిల్లా కాంగ్రెస్ కార్యాలయం ముందు ధర్నాకు దిగిన పార్టీ కార్యకర్తలు
- సముదాయించిన కరీంనగర్ అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పురుమల్ల



కరీంనగర్ జిల్లా బ్యూరో,07 నవంబర్ (అక్షరం న్యూస్)

తమకు టికెట్ ఎందుకు ఇవ్వలేదు టికెట్ కు మేము అర్హులం కాదా అని మీడియా ముఖంగా ప్రశ్నించిన నగర కాంగ్రెస్ అధ్యక్షులు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, డిసిసి కార్యాలయానికి చేరుకొని కార్యకర్తలను సముదాయించి ఆలింగనం చేసుకున్న కరీంనగర్ అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పురుమల్ల శ్రీనివాస్, గత పది సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగుతూ కష్టకాలంలో పార్టీ జెండాలు మోస్తూ ఎన్ని వుడ్డొడ్లు ఎదురైనప్పటికీ పార్టీని విడకుండా కష్టపడుతున్న తమ నాయకుడు నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి కి మద్దతుగా పలువురు నగర కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు నేడు కరీంనగర్ డిసిసి కార్యాలయం ముందు ధర్నాకు దిగి తమ ఆవేదన వ్యక్తం చేశారు. విషయం తెలుసుకున్న కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పురుమల్ల శ్రీనివాస్ డిసిసి కార్యాలయానికి చేరుకొని ధర్నాకు దిగిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను సముదాయించారు. మీరంతా పార్టీ కోసం దశాబ్దాలుగా కష్టపడుతున్నప్పటికీ మీరంటే తమకు ఎంతో గౌరవం ఉన్నదని, మీ కష్టానికి తగ్గ ఫలితం లభించాలని నేను మనస్ఫూర్తిగా ఆశిస్తున్నానని అధిష్టానం ఆశీస్సులతో నాకు టికెట్ దక్కినప్పటికీ మీ సహాయ సహకారాలు నాకు తప్పక అందించాలని కార్యకర్తలను విజ్ఞప్తి చేశారు. అనంతరం నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి కార్యాలయానికి చేరుకున్న అనంతరం కార్యకర్తలను ఉద్దేశించి నన్ను నమ్ముకుని పార్టీని నమ్ముకుని పనిచేస్తున్న కార్యకర్తలకు అన్యాయం జరగకుండా చూస్తానని పార్టీలో కష్టపడ్డ కార్యకర్తలు అందరికి సముచిత స్థానం లభించే విధంగా కృషి చేస్తానని, కానీ అధిష్టానం మాకు ఎందుకు టికెట్ ఇవ్వలేదు చెప్పాలని మీడియా ముఖంగా ప్రశ్నించారు.

చివరగా పురుమల్ల శ్రీనివాస్ నగర కాంగ్రెస్ అధ్యక్షులు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ని కార్యకర్తల సమక్షంలో ఆలింగనం చేసుకొని మీ అందరి మద్దతు నాకు ఉండాలని మనమంతా కలిసి పని చేసుకుందామని మీ అందరిని గుండెల్లో పెట్టుకుని చూసుకుంటానని హామీ ఇవ్వడంతో కార్యకర్తలు శాంతించి జై కాంగ్రెస్ నినాదాలతో హోరెత్తించారు. కాగా పురుమళ్ళ శ్రీనివాస్‌ని పద్మాకర్ రెడ్డి కరీంనగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పార్టీ అధిష్టానం ఖరారు చేసిన అనంతరం మొదటిసారి డీసీసీ కార్యాలయానికి విచ్చేసిన పురుమల శ్రీనివాస్ ని డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి కార్యాలయంలోకి సాదరంగా స్వాగతించి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. పార్టీ ముఖ్య నేతలతో డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ పురుమల్ల శ్రీనివాస్ ను ప్రత్యేకంగా సమావేశమై నామినేషన్ ప్రక్రియ పార్టీ కార్యకర్తలతో సమావేశం తదితర అంశాలపై చర్చించడం జరిగింది. జిల్లా కాంగ్రెస్ ఎస్టీ సెల్ అధ్యక్షులు శ్రావణ్ నాయక్, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు చర్ల పద్మ, సయ్యద్ అఖిల్ పోరండ్ల రమేష్ జీడి రమేష్, షబానా బేగం, ధన సింగ్, కీర్తి కుమార్, సందీప్ ఖమురుద్దీన్, షహేన్షా, ఎజ్రా, ముక్క భాస్కర్ కుర్ర పోచయ్య తదితరులు పాల్గొన్నారు.

## కారు గుర్తుకు ఓటు వెయ్యండి

**పాలేరు అభివృద్ధి సంక్షేమాన్ని కొనసాగించండి. కందాల ..**



ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్ / నవంబర్ 7 అక్షరం న్యూస్ :/

నేలకొండపల్లి మండలం అనసాగరం, రామచంద్రాపురం గ్రామల లో ఎన్నికల ప్రచారం సందర్భంగా ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు గత ఐదే ఏళ్లుగా అందించిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను,వివరిస్తూ మళ్ళీ అధికారంలోకి వచ్చాక, చేపట్టే కార్యక్రమాలను వివరించి కారు గుర్తుకు ఓటు వేసి మరోసారి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాలేరు నియోజకవర్గ ఎన్నిక సమన్వయకర్త బీఆర్ఎస్ నాయకులు తాళ్లూరి జీవన్ కుమార్ పాల్గొన్నారు.



## మంత్రి గంగుల కమలాకర్‌ను నిలదీసిన మహిళలు

**వీడియోలు తీస్తున్న వారిని బిఆర్ ఎస్ నాయకుడు మహిళలతో మాట్లాడుతుండగా, మర్యాదగా ఉండదు, బాగుండదు అంటూ బెదిరించారు.**

కరీంనగర్ జిల్లా బ్యూరో,07 నవంబర్ (అక్షరం న్యూస్)

కరీంనగర్ నియోజకవర్గ బిఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి, మంత్రి గంగుల కమలాకర్ కు కరీంనగర్ రూరల్ మండలం మందులపల్లె గ్రామం లో ప్రచారం కోసంవెళ్లిన కమలాకర్ ను అడ్డుకొని మహిళలు నిరసన వ్యక్తం చేశారు. ఎక్కడ అభివృద్ధి చేశావు చూపించు, ఏం చేసావో చూపించు అని, బంగారు తెలంగాణ అంటున్నవు కానీ మాకు తినడానికి తిండి లేదు అంటూ నిలదీశారు. నీళ్లు తెచ్చినం, రోడ్లు వేసిన అంటున్నారు నీళ్లు తాగి రోడ్డుపై పడుకోమంటారా అంటూ తీవ్రంగా స్పందించారు. ఎన్ని రేషన్ కార్డ్స్ ఇచ్చారు, రేషన్ కార్డులలో మార్పులు, చేర్పులు,మరియు కొత్త రేషన్ కార్డుల కోసం తిరిగిన జనాలు ఈరోజు ప్రశ్నిస్తున్నారు. ఎంతమందికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కట్టించారోచెప్పాలంటూ అసహనం వ్యక్తం చేశారు. 15 సంవత్సరాల నుండి ఎలక్షన్లు వచ్చినప్పుడల్లా వస్తున్నావు,5 ఏళ్లకు ఒకసారి వస్తున్నవ్ ఓట్లు అడుగుతున్నవ్ కానీ మాకు చేసింది ఏమిటంటూ ప్రశ్నించారు. ఈ ఊహించని పరిణామానికి గులాబి శ్రేణులు ఒక్కసారిగా షాక్ గురయ్యారు. వారిని నివారించే ప్రయత్నం చేశారు,వీడియోలు తీస్తున్న వారిని బిఆర్ ఎస్ నాయకుడు మహిళలతో మాట్లాడుతుండగా, నువ్వు నన్ను వీడియో తీస్తే మర్యాదగా ఉండదు, బాగుండదు అంటూ బెదిరించారు, దురుసుగా బెదిరింపులకు పాల్పడ్డారు, తన ప్రచార వాహనాలను ముందుకు సాగించి ప్రచార కార్యక్రమం యధావిధిగా నిర్వహించి వెళ్లిపోయారు.

## బండోవర్లు జారీ..



కరీంనగర్ జిల్లా బ్యూరో,07 నవంబర్ (అక్షరం న్యూస్)

రాష్ట్రంలో ఎన్నికల నేపథ్యంలో భాగంగా ఎలాంటి అవంతరాలు జరగకుండా ముందస్తుగా బైండోవర్ చేయడం కొరకు వన్ టౌన్ ఎస్సై రవి ఆధ్వర్యంలో వోల్లాల శ్రీనివాస్ గౌడ్ సుడ సభ్యుడు, తెలంగాణ సాధన ఉద్యమకారుడు, మరో ఉద్యమకారుడు పార్టీ సీనియర్ నాయకుడు జంగాలపల్లి కుమార్ ను ముందస్తు గా కరీంనగర్ ఎం ఆర్ ఓ ముందు బైండోవర్ చేసినారు.

## ఇచ్చిన మాట తప్పని పార్టీ కాంగ్రెస్

- మండలానికో డిజిటల్ లైబ్రరీ ఏర్పాటు చేస్తాం
- మీ కష్టసుఖాలలో తోడుంటా -కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వొడితల ప్రణవ్..



కరీంనగర్ బ్యూరో,హుజురాబాద్ నవంబర్07(అక్షరం న్యూస్): వీనవంక మండలం నర్సింగపూర్ గ్రామంలో మంగళవారం ఉదయం ప్రచారాన్ని ప్రారంభించిన ప్రణవ్ కు డప్పు చప్పుళ్లు, కోలాటాలు, నృత్యాలు చేస్తూ గ్రామ ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. ఊరంతా ప్రచార రథం పై తిరుగుతూ ప్రతి ఒక్కరికి అభివాదం చేస్తూ నర్సింగాపూర్ శివాలయం వద్దకు చేరుకోగానే వందలాదిగా జనాలు కార్యకర్తలు గుమీగుడారు ప్రచార రథం పై నర్సింగాపూర్ శివాలయం వద్దకు చేరుకున్న కాంగ్రెస్ అభ్యర్థి ప్రణవ్ ప్రజలకు ప్రతి ఒక్కరికి చేతులు జోడించి అభివాదం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... నేను మీలో ఒక్కడినేనని మీ ఇంట్లో కొడుకు లాగా ఆదరించాలని మీతో పాటు మీ కష్టసుఖాలలో పాలుపంచుకుంటానని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పది సంవత్సరాలపాటు రాష్ట్రాన్ని పాలించింది ప్రజలకు చేసింది ఏందని ప్రశ్నించారు. మేనిఫెస్టో రూపొందించిన తర్వాత మేము నిర్ణయించిన 500 గ్యాస్ సిలిండర్ ధరను 400 కి ఇస్తాను అనడం విడ్డూరంగా ఉందన్నారు. గత పదెల్లుగా అధికారంలో ఉన్నప్పుడు గుర్తుకు రాని సిలిండర్ ఇప్పుడు ఎందుకు గుర్తొచ్చింది ప్రశ్నించారు. తెలంగాణ ఇచ్చిన సోనియాగాంధీకి మనం బహుమానంగా ఇచ్చేది కాంగ్రెస్ గెలుపేరని ఆయన అన్నారు. మాటిచ్చి నెరవేర్చే తత్వం కాంగ్రెస్ పార్టీకి మాత్రమే ఉంటుందని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టే ప్రతి పథకాన్ని మీ ఇంటికి చర్చ బాధ్యత తీసుకుంటానని ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ ఏర్పాటు చేసిన మేనిఫెస్టోలో మహిళలకు పెద్దపీట వేసిందన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటు కాగానే మహిళలకు నెలకు 2500 రూపాయలు ఇస్తామని, 200 యూనిట్ల కరెంటు ఉచితంగా ఇంటికి అందిస్తామని. మహిళలకు బస్సు ప్రయాణం మొత్తం ఫ్రీగా ఉంటుందని, పెన్షన్ 4000గా చేస్తున్నామని, అర్హులైన అందరికీ భూమితో పాటు రూపాయలు ఐదు లక్షలు ఖర్చుతో ఇందిరమ్మ ఇల్లు నిర్మిస్తామని హామీ ఇచ్చారు. యువతీ యువకులకు చదువుకోవడానికి 5 లక్షల రూపాయల యువ వికాసం పథకాన్ని రూపొందించమని ఆయన పేర్కొన్నారు. హుజురాబాద్ నియోజకవర్గం గడ్డమీద ఎగిరేది కాంగ్రెస్ జెండానేనని ఆయన అన్నారు. యువకుల ఉన్నత చదువుల కోసం నియోజకవర్గంలోని ఐదు మండలాల్లో ఏ ఒక్క మండలంలో స్టడీ సెంటర్ లేదని, మండలాలకు స్టడీ సెంటర్, డిజిటల్ లైబ్రరీలు ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. ఏడుసార్లు హుజురాబాద్ నియోజకవర్గం నుండి గెలుపొందిన వ్యక్తి ఈ ప్రాంతానికి చేసింది ఏమీ లేదన్నారు. మళ్లీ మూడేళ్ల క్రితం వచ్చి నన్ను చంపుకుంటారో.. సాదుకుంటారో... అంటే మళ్ళీ అవకాశం ఇచ్చినప్పటికీ హుజురాబాద్ నియోజకవర్గం అభివృద్ధి కోసం ఒక్క రూపాయి నిధులను సైతం తీసుకురాలేదని అన్నారు. కనీసం ఆయన సొంత మండలంలోని ఉప్పల్ రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణాన్ని సైతం పూర్తి చేయడం లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తుమ్మేటి సమ్మిరెడ్డి, పత్తి కృష్ణారెడ్డి, మండల అధ్యక్షులు శ్యామ్ సుందర్ రెడ్డి, గ్రామా శాఖ అధ్యక్షుడు సాయి పాల్ రెడ్డి, నాయకులు గంగాడి రాజిరెడ్డి, సమ్మిరెడ్డి, కర్ర భగవాన్ రెడ్డి, సాహెబ్ హుస్సేన్, సురేందర్ రెడ్డి, అనిల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## డెబ్బై ఏళ్లుగా చేయని అభివృద్ధి తోమ్మిదేళ్లలో చేసి చూపించింది బిఆర్ఎస్ పార్టీ

- బిఆర్ఎస్ పార్టీతోనే తెలంగాణకు సంక్షేమం
- మీ బిడ్డగా అడుగుతున్న ఒక్క అవకాశం ఇవ్వండి
- హుజురాబాద్ సిద్దిపేట తరహాలో అభివృద్ధి చేస్తా
- మెజారిటీ ఇస్తే రాంపూర్, రంగాపూర్ దత్తత తీసుకుంటా



కరీంనగర్ బ్యూరో, హుజురాబాద్/ నవంబర్ 07(అక్షరం న్యూస్): స్వాతంత్రం వచ్చిన తర్వాత 70 కాంగ్రెస్ టిడిపిలు చేయలేని అభివృద్ధిని తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ తొమ్మిదేళ్లలో చేసి చూపించాడని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం హుజురాబాద్ మండలంలోని బొత్తలపల్లి, జూపాక, రాంపూర్, రంగపూర్ లతో పాటు హుజురాబాద్ మున్సిపాలిటీ లోని 22,23,25,29,30 వార్డుల్లో ఆయన ప్రసంగించారు. స్వాతంత్రం వచ్చినప్పటి నుంచి కాంగ్రెస్ 50 ఏళ్లకు పైగా అధికారంలో ఉన్నప్పటికీ తెలంగాణకు చేసిందేమీ లేదని, కనీసం 70 సంవత్సరాల కాలంలో తెలంగాణ ప్రజలు తాగునీరు,సాగునీరు కూడా సరిగా అందించ లేదన్నారు. కాంగ్రెస్ పాలనలో జనాలు త్రాగునీరు లేకుండా హరిగోసపడ్డారని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రాజెక్టులు, చెరువులు, చెక్ డ్యాములు నిర్మించుకొని తెలంగాణ ప్రజల నీటి సమస్య తీర్చింది అన్నారు. దేశంలోనే ఎక్కడ లేని విధంగా 24 గంటల ఉచిత కరెంటు రైతుకు అందించడంతో పాటు 19 వేల కోట్ల రుణమాఫీ కూడా చేసింది బిఆర్ఎస్ ప్రభుత్వమేనని అన్నారు. తెలంగాణ ప్రజల బాగోగుల కోసం ఆలోచించి ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేసిందని, వాటి వల్ల తెలంగాణ ప్రజల మోహాల్లో ఆనందం చిగురించిందన్నారు. బిఆర్ఎస్ పార్టీతోనే తెలంగాణకు సంక్షేమమని అన్నారు. తెలంగాణ ప్రజల కోసం ఆలోచించి కొత్త మేనిఫెస్టో తయారు చేశారని దీనిలో ముఖ్యమంత్రి కేసీఆర్ మరిన్ని సంక్షేమ పథకాలు తీసుకొచ్చారు అని అన్నారు. సౌభాగ్య లక్ష్మి పేరిట అర్హులైన ప్రతి మహిళక

## బి అర్ ఎస్ ప్రభుత్వం,ఉద్యోగ నోటిఫికేషన్లు ఇచ్చుడు, రద్దు చేసుడు

- నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇల్లు లేని ఊరు లేదు
- పేద విద్యార్థులకు ఉన్నత విద్య అందించిన ఘనత కాంగ్రెస్ దే -కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వొడితల ప్రణవ్



కరీంనగర్ జిల్లా బ్యూరో, హుజురాబాద్/ నవంబర్07 (అక్షరం న్యూస్):నీళ్లు, నిధులు, నియామకాల కోసం కొట్లాడి ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించుకుందామని, ఉద్యోగాల కల్పనలో బిఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, ఉద్యోగ నోటిఫికేషన్లు ఇచ్చుడు, రద్దు చేసుడే తప్ప, ఉద్యోగాలను భర్తి చేయడం లేదని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వొడితల ప్రణవ్ అన్నారు. మంగళవారం హుజూరాబాద్ మండలంలోని శాలపల్లి- ఇందిరా నగర్, చెల్పూర్, రాజపల్లి, రాంపూర్ గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ, యువతకు నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పి బిఆర్ఎస్ ప్రభుత్వం మోసం చేసిందన్నారు. ప్రపంచం లోనే అతిపెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు నిర్మించామని కెసిఆర్ సర్కార్ గొప్పలు చెప్పుకుంటుందని, కానీ నాలుగేళ్లు పూర్తిగా కుండానే ఆ ప్రాజెక్టు కృంగిపోయిందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ప్రకటించిన ఆరు గ్యారెంటీలను అధికారం లోకి వచ్చిన 100 రోజుల్లో అమలు చేస్తామని హామీ ఇచ్చారు. మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ప్రతినెల 2500 అందజేయడంతోపాటు ఐదువందలకే గ్యాస్ సిలిండర్, ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం చేయవచ్చని అన్నారు. రైతు భరోసా పథకం కింద రైతులకు, రైతు కూలీలకు 15000 రూపాయలు, రైతు కూలీలకు 12 వేల రూపాయల ఆర్థిక సాయం అంద జేస్తామని హామీ ఇచ్చారు. గృహ జ్యోతి పథకం ద్వారా ప్రతి కుటుంబానికి రెండు వందల యూనిట్ల ఉచిత విద్యుత్ ను అందజేస్తామని తెలిపారు. ఇల్లు లేని నిరుపేదలకు ఇంటి స్థలంతో పాటు ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకునేందుకు రూ. 5 లక్షలను అందజేయ నున్నట్లు తెలిపారు. యువకుల ఉన్నత చదువులకు వివా వికాసం పథకం ద్వారా ఐదు లక్షల విద్యా భరోసా, మండలానికి ఒక ఇంటర్నేషనల్ స్థాయి మోడల్ స్కూల్ ఏర్పాటు చేసుకుందామని అన్నారు. వృద్ధులకు, వికలాంగులకు చేయూతనందించేందుకు నాలుగువేల రూపాయల పింఛన్ అందజేయనున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట తప్పే పార్టీ కాదని తెలంగాణను ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పాటు చేస్తామని చెప్పి ఏర్పాటు చేసిందన్నారు. పేద విద్యార్థులు ఉన్నత విద్య అభ్యసించాలనే ఉద్దేశంతో ఫీజు రియంబర్స్మెంట్ ఇచ్చి ఉన్నత విద్యను అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీ దేనిని అన్నారు. హుజురాబాద్ నియోజకవర్గం పై ఎగిరేది కాంగ్రెస్ జెండానేనని అన్నారు. నియోజకవర్గం లోని ఐదు మండల కేంద్రాల్లో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లు, స్టడీ సెంటర్ల ఏర్పాటుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం చల్పూర్ మాజీ సర్పంచ్ పోలం పల్లి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో సుమారు వంద మంది టిఆర్ఎస్, బిజెపి నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు కొల్లూరి కిరణ్, సీనియర్ నాయకులు పత్తి కృష్ణారెడ్డి, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి తిప్పారపు సంపత్, రాజ పల్లి మహిళా అధ్యక్షురాలు లంక దాసరి లావణ్య, గ్రామ అధ్యక్షుడు మునగాల మధు, చెల్పూర్ గ్రామ అధ్యక్షులు సమ్మెట సంపత్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నామినేషన్ కార్యక్రమం విజయవంతం చేయండి. సిపిఎం నాయకులు......

ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్ / నవంబర్ 7 అక్షరం న్యూస్:/సిపిఎం పార్టీ పాలేరు నియోజకవర్గ అభ్యర్థిగా తమ్మినేని వీరభద్రం నామినేషన్ కార్యక్రమంలో ప్రజలందరూ పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. కామంచికల్,ముత్యాల గూడెం పాటివారి గూడెం పడమటి తండా, జాన్ బాత్ తండా, గ్రామాలలో ఇంటింటి ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జోన్ కమిటీ బాధ్యులు పి సంగయ్య మండల కమిటీ బాధ్యులు ప్రతాపనేని వెంకటేశ్వర్లు గిరిజన సంఘం జిల్లా బాధ్యులు భూక్య కృష్ణ కామంచికల్ శాఖ కార్యదర్శి అనంతిని వీరయ్య సభ్యులు చెరుకూరు మురళి చెరుకూరి వెంకట నరసయ్య హనుమంతు శేషగిరి చిరంజీవి జానపద తండా కార్యదర్శి కోటేశు మంగ్య సూక్య సభ్యులు పాల్గొన్నారు.



## అర్ధరాత్రి ఆకస్మిక తనిఖీలు

- మొగ్ధంపూర్ అంతర జిల్లా చెక్ పోస్ట్ ను సోమవారం అర్ధరాత్రి ఆకస్మికంగా "నైట్ డామినేషన్ ఎక్సర్ సైజ్"
- తనిఖీ చేసిన కరీంనగర్ పోలీస్ కమిషనర్ అభిషేక్ మొహంతి
- నగరంలో పలుచోట్ల సోమవారం రాత్రి నాఖాబంది నిర్వహించిన కరీంనగర్ పోలీసులు
- సరైన నెంబర్ ప్లేట్ మరియు ధ్రువపత్రాలు లేని పలు వాహనాలు సీజ్



కరీంనగర్ జిల్లా బ్యూరో,07 నవంబర్ (అక్షరం న్యూస్):

ఎన్నికల ప్రక్రియ సమీపిస్తున్నందున, కరీంనగర్ కమీషనరేట్ నందు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు, శాంతి భద్రతల సమస్య తలెత్తకుండా అవసరమైన అన్ని భద్రతా చర్యలు తీసుకుంటున్నామని కరీంనగర్ పోలీస్ కమిషనర్ అభిషేక్ మొహంతి తెలిపారు. దానిలో భాగంగా సోమవారం రాత్రి కరీంనగర్ లోని వన్ టౌన్, త్రీ టౌన్,ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో పలు చోట్ల నాఖాబంది నిర్వహించామన్నారు. కరీంనగర్ వన్ టౌన్ మరియు ట్రాఫిక్ పోలీసులు సంయుక్తంగా బస్టాండ్ వద్ద తనిఖీలు నిర్వహించగా 38 ద్విచక్ర వాహనాలు పట్టుబడగా, అందులో 20 ధ్రువపత్రాలు కలిగి ఉండి నెంబర్ ప్లేట్ లేనివని, మిగతా 3 రిజిస్ట్రేషన్ లేని వాహనాలకు ఈ – చలాన్ ద్వారా జరిమానా విధించగా, మిగిలిన 15 వాహనాలల్లో ఒక మద్యం సేవించి వాహనం నడిపగా కేసు నమోదు చేశామని, సరైన ధ్రువపత్రాలతోపాటు నెంబర్ ప్లేట్ కూడా లేని 14 వాహనాలను సీజ్ చేశామన్నారు.త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో నాఖాచౌరస్తా వద్ద తనిఖీలు నిర్వహించగా సరైన నెంబర్ ప్లేట్ మరియు ధ్రువపత్రాలు లేని 9 వాహనాలను సీజ్ చేయగా వాటిలో 7 ద్విచక్ర వాహనాలు, రెండు కార్లు ఉన్నాయని తెలిపారు. వీటితో పాటు తనిఖీల్లో అనుమానాస్పద వ్యక్తులను సైతం గుర్తించి, విచారించి వారికి కౌన్సిలింగ్ నిర్వహించామ్మనారు.రానున్న రోజుల్లో ఈ ఆకస్మిక తనిఖీలను మరింత ముమ్మరం చేస్తామన్నారు.రాత్రి సమయంలో సరైన కారణం లేకుండా అనవసరంగా తిరిగే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. తనిఖీల నిర్వహణ స్వయంగా పర్యవేక్షించిన అనంతరం మొగ్ధంపూర్ లో ఏర్పాటు చేసిన అంతర జిల్లా చెక్ పోస్ట్ ను కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి అర్ధరాత్రి ఆకస్మిక తనిఖీ చేసారు. సిబ్బందిని వాహన తనిఖీల గురించి అడిగి, సంబంధిత రిజిస్టర్ ను పరిశీలించారు. విధుల్లో ఉన్న సిబ్బందికి పలు సూచనలు చేశారు. తనిఖీల్లో అన్నీ శాఖలకు చెందిన ప్రభుత్వ వాహనాలతోపాటు, పేషెంట్ లేని అంబులెన్సులను మరియు అన్నీ పోలీస్ విభాగాల వాహనాలను సైతం క్షుణ్ణంగా తనిఖీ చేయాలన్నారు. అలసత్వం ప్రదర్శిస్తే శాఖ పరమైన చర్యలు తీసుకుంటా మన్నారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ టౌన్ ఏసీపీ గోపతి నరేందర్,ఇన్స్పెక్టర్లు వన్ టౌన్ రవికుమార్ ,త్రీ టౌన్ శ్రీనివాస్, ఎస్సైలు, స్వామి, ట్రాఫిక్ ఎస్సైలు నీలవేణి రాజు,రాసమళ్ళ సాగర్ లతో సిబ్బంది పాల్గొన్నారు.

## కలిసి నడుద్దాం బిఆర్ఎస్‌ని ఓడిద్దాం... పొంగులేటి....

.. సిపిఐ సమావేశం హాజరై మద్దతు కోరిన పొంగులేటి..




ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్ / నవంబర్ 7 అక్షరం న్యూస్ :/

కాంగ్రెస్ సిపిఐ పార్టీ నిర్ణయం మేరకు కలిసి నడుద్దామని మాయల మరాఠీ గా పేరుందిన కెసిఆర్ ను,బిఆర్ఎస్ ఓడిద్దామని పాలేరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పిలుపునిచ్చారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పదికి పది స్థానాల్లో కాంగ్రెస్,సిపి ఐ అభ్యర్థులను గెలిపించేందుకు కృషి చేయాలని ఆయన కోరారు. సిపి ఐ పాలేరు నియోజకవర్గం సమావేశం మంగళవారం ఖమ్మం పార్టీ కార్యాలయంలో జరుగుతుండగా అక్కడకు చేరుకొని మద్దతు కోరారు. ఈ సందర్భంగా పొంగులేటి మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రత్యేక పరిస్థితులు నెలకొన్నాయని బి ఆర్ఎస్ తప్పక ఓడించవలసిన పరిస్థితులలో కాంగ్రెస్ పార్టీలో చేరి పాలేరునియోజకవర్గంలో పోటీ చేస్తున్నామన్నారు. సిపిఐ కాంగ్రెస్ ఉమ్మడిగా పోటీ చేస్తున్న నేపథ్యంలో ప్రతి నియోజకవర్గ ప్రతి గ్రామంలో ను ఉమ్మడి కార్యాచరణ రూపొందించుకొని ఐక్యంగా ముందుకు పోవాలని పొంగులేటి కోరారు. కేసీఆర్ ధన బలంతో ముందుకొస్తున్నాడని దానిని ఎదిరించి నిలబడాల్సిన అవసరం ఉందన్నారు. కూనంనేని సాంబశివరావు కొత్తగూడెం నుంచి పోటీ చేస్తున్న నేపథ్యంలో ఆయన గెలుపు కోసం తన శక్తి వంచన లేకుండా కృషి చేస్తామన్నారు. కొత్తగూడెం తో తన ప్రత్యేక అనుబంధం ఉన్నదని తొలిత తాను పోటీ చేయాలని భావించానని, జిల్లా రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో పాలేరుకు వచ్చానని ఆయన తెలిపారు. అదృష్టవశాత్తు ఉమ్మడి అభ్యర్థిగా కొత్తగూడెం నుంచి సాంబశివరావు పోటీ చేయడం సంతోష కరమని ఐక్యత చాటి మొత్తం జిల్లాలోని ప్రతి స్థానాలలో గెలిచి సిపిఐ కాంగ్రెస్ సత్తా చాటాలని పొంగు లేటి విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ సిపిఐ నాయకులు భాగం హేమంతరావు, మహమ్మద్ మౌలానా,పోటు ప్రసాద్ దండి సురేష్, పుచ్చకాయల కమలాకర్, సిద్ధినేని కర్ణ కుమార్ అజ్మీర రామ్మూర్తి కర్నాటి భాను ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ అభ్యర్థి పువ్వాడ నామినేషన్ సెట్ ధాఖలు చేసిన మేయర్ నీరజ...



ఖమ్మం జిల్లా /ఖమ్మం టౌన్ / నవంబర్ 7 అక్షరం న్యూస్ :/

ఖమ్మం నియోజకవర్గ బిఆర్ఎస్అభ్యర్థి పువ్వాడ అజయ్ కుమార్ నామినేషన్ సెట్ ను మున్సిపల్ కార్యాలయంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఆదర్శ్ సురభికి నామినేషన్ పత్రాలు ధాఖలు చేసిన నగర మేయర్ పునుకొల్లు నీరజ, మేయర్ ఫాతిమా జోహార, సుడా చైర్మన్ విజయ్ కుమార్, జడ్పిటిసి ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.

## తుమ్మల సమక్షంలో బోడేపుడి రాజా కాంగ్రెస్‌లో చేరిక



ఖమ్మం జిల్లా /ఖమ్మం టౌన్ / నవంబర్ 7 అక్షరం న్యూస్ :/

ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గంలో బోడేపూడి ట్రస్ట్ వ్యవస్థాపకులు బోడేపూడి రాజా ఖమ్మం తుమ్మల క్యాంప్ ఆఫీస్ నందు మాజీ మంత్రి ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తుమ్మల నాగేశ్వరావు సమక్షంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీలో చేరా రు.అదేవిధంగా ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ బోయినపల్లి లక్ష్మణ్ గౌడ్ తుమ్మల సమక్షంలో కాంగ్రెస్, లో చేరారు. ఈ సందర్భంగా బోడెంపూడి రాజా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలు పథకాల పైన ప్రజలు నమ్మకం కలిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీ అత్యధిక సీట్లతో అధికారంలోకి రాబోతుందని పేర్కొన్నారు. ఖమ్మం లో పువ్వాడ అజయ్ఓటమి ఖాయం అని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ తోపాటు కాంగ్రెస్ నాయకులు మాధంశెట్టి సంపత్, బాధవత్ అనిల్ పాల్గొన్నారు.

## పొంగులేటి ప్రసాద్ రెడ్డి సమక్షంలో 250 కుటుంబాలు కాంగ్రెస్ లో చేరిక......

- బోడియా తండా సర్పంచ్, ఉప సర్పంచ్ సహా, ముగ్గురు వార్డు సభ్యులు కూడా..



ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్ / నవంబర్ 7 అక్షరం న్యూస్ :/

కూసుమంచి మండలం బోడియా తండా గ్రామపంచాయతీ నుంచి వివిధ పార్టీలకు చెందిన 250 కుటుంబాలు కాంగ్రెస్ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి సమక్షంలో హస్తం గూటికి చేరారు. కాంగ్రెస్ ఎస్టీ సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ భూక్య బిక్షపతి రాథోడ్ ఆధ్వర్యంలో పూరియా తండా, నామ తండా, బండమీది తండాల నుంచి మంగళవారం ఖమ్మంలోని పొంగులేటి క్యాప్ కార్యాలయంలోపార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పొంగులేటి ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూపాలేరు నుంచి శీనన్నను భారీ మెజారిటీతో గెలిపించుకుందామని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ లోచేరిన వారిలో బోడియా తండా సర్పంచ్ భూక్య రాణి వెంకన్న, ఉప సర్పంచ్ బాదావత్ సునీల్, వార్డు సభ్యులు హరియా, రమేష్, సేవియా, మాజీ ఎంపీటీసీ భూక్య రాంకోటి, బికోజి, బానోత్ రవిబాబు, మాల్సూర్, సురేష్, బాదావత్ రాజు, శాంకూ, మచ్చు నాయక్, రఘు ఉన్నారు. నాయకులు భూక్యా బాలాజీ, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## నేడే సిపిఐఎం అభ్యర్థి కారం పుల్లయ్య నామినేషన్

- హాజరుకానున్న అగ్ర నేతలు బివి రాఘవులు తమ్మినేని వీరభద్రం మీడియం బాబురావు



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం /నవంబర్ 7/ అక్షరం న్యూస్ : రానున్న అసెంబ్లీ ఎన్నికల కథనరంగంలో సత్తా చాటేందుకు పార్టీ సిద్ధమైంది. ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా కారం పుల్లయ్య నామినేషన్ నేడు వేయనున్నారు. ఈ నామినేషన్ కార్యక్రమం తో కార్యకర్తలలో ఉత్సాహాన్ని నింపేందుకు సిపిఐ ఎం పార్టీ అగ్రనాయకత్వం నామినేషన్ కార్యక్రమానికి హాజరు కానున్నారు. పొత్తు ధర్మాన్ని విస్మరించిన కాంగ్రెస్ బిఆర్ఎస్ పార్టీలను కాదని భద్రాచలం నియోజకవర్గం లో ఒంటరిగా పోటీ చేసి తమ సత్తా చాటాలని కృత నిశ్చయంతో ఉన్న సిపిఐఎం పార్టీ నామినేషన్ కార్యక్రమాన్ని అట్టహాసంగా నిర్వహించాలని తద్వారా తన బలాన్ని చాటాలని సిద్ధమైనట్టుగా తెలుస్తుంది. ఇప్పటికే ఈ నియోజకవర్గంలో 8 సార్లు సిపిఐఎం పార్టీ అభ్యర్థులు ఎమ్మెల్యేలుగా గెలుపొందిన కుంజ బుజ్జి సున్నం రాజయ్య ముర ఎర్రయ్య రెడ్డి తో పాటు పార్లమెంటు సభ్యులు మీడియం బాబురావు హయాంలో భద్రాచలం నియోజకవర్గం లో జరిగిన సమగ్ర అభివృద్ధిని ప్రజల వద్దకు తీసుకు వెళ్లేందుకు గ్రామ గ్రామాన ఆ పార్టీ కార్యకర్తలను సిద్ధం చేసింది. భద్రాచలం నియోజకవర్గం సమగ్ర వృద్ధి తోపాటు ప్రధాన సమస్యలైన ఐదు గ్రామపంచాయతీలను భద్రాచలంలో కలపటం, రామాలయాన్ని అభివృద్ధికి నిధులు సాధించటం, ప్రతి పేదవాడికి సొంత ఇంటి కల నెరవేర్చడం, సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి చేరేలాగా కృషి చేయడంతో పాటు దందాలు లేని భద్రాచలాని నిర్మించడం కోసం సిపిఐఎంకె ఓటు వేయండి అనే నినాదమే ప్రచార అస్త్రంగా మలుచుకొని గతంలో వారి హయాంలో భద్రాచలంలో నెలకొన్న ప్రశాంతతను మరోసారి గుర్తుచేస్తూ ఓట్లన్నీ అభ్యర్థించేందుకు ఆ పార్టీ కార్యకర్తలు ఇప్పటికే సిద్ధమయ్యారు. ప్రచారానికి కొంత సమయమే ఉండడంతో ఎన్నికల నామినేషన్ కార్యక్రమానికి అగ్ర నాయకత్వాన్ని దింపి కార్యకర్తలు ఉత్సాహ నింపేందుకు ఆ పార్టీ పూర్తిస్థాయిలో ప్రణాళిక సిద్ధం చేసింది. అందులో భాగంగా కారం పుల్లయ్య నామినేషన్ కార్యక్రమానికి పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు బివి రాఘవులు రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం మాజీ పార్లమెంట్ సభ్యులు మీడియం బాబురావు తో పాటు బి వెంకట్ భద్రాచలం నియోజకవర్గం ముఖ్య నాయకత్వం హాజరు కానున్నారు. పట్టణంలోని సిపిఐఎం కార్యాలయం పక్కనున్నటువంటి కొత్త మార్కెట్ అడితి లో సభ నిర్వహించి తమ ఎన్నికల మేనిఫెస్టోని ఈ వేదిక ద్వారా ప్రజలకు తెలియపరిచి అనంతరం భారీ ప్రదర్శనతో ఎన్నికల రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలను దాఖలు చేయనున్నారు. భద్రాచలం చర్ల దుమ్ముగూడె వెంకటాపురం వాజేడు మండలాల నుండి పార్టీ కార్యకర్తలను సమీకరించేందుకు ఆయా మండల పార్టీ నాయకత్వం పూర్తిస్థాయిలో అదే పనులు నిమగ్నమై ఉన్నారు. ప్రశాంతంగా ఉంటున్న భద్రాచలంలో రోజురోజుకీ పెరిగిపోతున్న అరాచక శక్తులను అడ్డుకోవాలి అంటే సిపిఐ ఎం పార్టీకి మరొక్కసారి అవకాశం ఇవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉందని పట్టణంలో విస్తృతంగా చర్చ జరుగుతున్న నేపథ్యంలో ఈ నియోజకవర్గంలో సిపిఐఎం పార్టీ తీసుకున్న రాజకీయ ఎత్తుగడ విద్యావంతులతో పాటు ప్రముఖులు అభ్యుదయ భావవాదులు హర్షిస్తున్నారు. మరోపక్క పేద మధ్య తరగతి వర్గ ప్రజల సైతం సిపిఐఎం పాలనలో అనేక రక సంక్షేమ పథకాలు అందాయని గడిచిన ఐదు సంవత్సరాలలో సిపిఐఎం ఎమ్మెల్యే లేని లోటు కనపడిందని ఈసారి ఎలాగైనా ఆ పార్టీ అభ్యర్థిని గెలిపించాలని ఆలోచనకొచ్చినట్టుగా స్పష్టమవుతుంది. ఈ నేపథ్యంలో నేడు నామినేషన్ కార్యక్రమానికి హాజరుకానున్న సిపిఎం అగ్ర నాయకత్వం సైతం భద్రాచలం నియోజకవర్గం అభివృద్ధిపై స్పష్టమైన పోరాట పంద ను ప్రజలకు తెలియజేయనున్నారు.

## 4.35 లక్షల విలువైన గంజాయి పట్టివేత



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ నవంబర్ 7/ అక్షరం న్యూస్ : ఏఎస్పి పారితోష్ పంకజ్, ఐపీఎస్ ఉత్తర్వుల మేరకు, కూనవరం చెక్ పోస్ట్ , భద్రాచలం వద్ద విజయ లక్ష్మి ఎస్సై మరియు పోలీస్ సిబ్బంది ఎన్నికల విధులలో భాగంగా వాహనాలు తనిఖీ చేస్తుండగా హైదరాబాద్ కు చెందిన మామిండ్ల విజయ్ కుమార్, తుమ్మ కొమ్మ రాకేష్ మరియు తుమ్మ కుంట ప్రవీణ్ లు హైదరాబాద్ లో కూలి పనులు చేసుకుంటున్నారు, వీరు మోటార్ సైకిల్ పై 16 కిలోల గంజాయి ని ఆంధ్ర ఒరిస్సా సరిహద్దులలోనీ సీలేరు పరిసర ప్రాంతాలలో ఒక గుర్తు తెలియని వ్యక్తీ వద్ద కొనుగోలు చేసి హైదరాబాద్ లో చిన్న చిన్న ప్యాకెట్లు చేసి అవసరమైన వ్యక్తుల కు అమ్ముటకు అక్రమంగా తరలిస్తుండగా పట్టుకోవడం జరిగింది. ఇట్టి పట్టుబడిన ముగ్గురు నిందితుల వద్ద నుండి 16 కిలోల గంజాయి ఒక మోటార్ సైకిల్, ఒక సెల్ ఫోనును స్వాధీనం చేసుకోవడం జరిగింది వీటి విలువ 4.35 లక్షలు ఉంటుంది. భద్రాచలం టౌన్ సిఐ నాగరాజు కేసు నమోదు చేసి ముగ్గురిని నిందితులను రిమాండ్ కు తరలించడం జరిగింది.

## దుబ్బాక అభివృద్ధి కోసం అనుక్షణం కొట్లాడే వ్యక్తి రఘునందన్ రావు

- దుబ్బాక పులి రఘునందన్ రావు
- గ్యారంటీ లేనోళ్ళు వచ్చి గ్యారంటీ ఇస్తామంటే నమ్ముతారా....?
- కొత్త ప్రభాకర్ రెడ్డి ఎప్పుడూ కొత్తగానే....!
- బిఆర్ఎస్ పాలనలో మద్యం ఏరులై పారుతుంది.
- పదేండ్ల పాలనలో కోర్ట్ కు పోకుండా ఒక్క ఉద్యోగం ఇచ్చింది లేదు



దుబ్బాక/సిద్దిపేట్, నవంబర్ 07(అక్షరం న్యూస్)కొట్లాడి సాధించిన తెలంగాణను అప్పుల కుప్పగా మర్చి కెసిఆర్ కుటుంబం మాత్రం వేలకోట్లు సంపాదించారని బీజేపీ జాతీయ అధికార ప్రతినిధి సంబత్ పత్రా అన్నారు.బీజేపీ అభ్యర్థి రఘునందన్ నామినేషన్ వేసి ర్యాలీ తీశారు. ఈ ర్యాలీ అనంతరం మీడియా సమావేశం లో మాట్లాడారు.దుబ్బాక తో తనకు ప్రత్యేక అనుబంధం ఉందన్నారు. అందుకే తెలంగాణ ప్రజలంటే ఇష్టం అన్నారు. దుబ్బాక పులి రఘునందన్ రావు అని కొనియాడారు. దుబ్బాక లో బీజేపీ గెలవక ముందు 4సీట్లు మాత్రమే ఉండేవని దుబ్బాక లో బీజేపీ గెలిచిన తర్వాత జిఎచ్ఎంసిలో 48స్థానాలు గెలిచిందన్నారు. తెలంగాణ లో హాఫ్ ఎచ్ పాలన కొనసాగుతుందన్నారు.గ్రామాల లో మద్యం ఎరులై పారుతుందన్నారు.దుబ్బాక అభివృద్ధి కోసం అనుక్షణం కొట్లాడే వ్యక్తి రఘునందన్ రావు అని గెలిచినా మూడేండ్ల లో సమికృత భవనం,వంద పడకల ఆసుపత్రి, బస్టాండ్, డబల్ బెడ్ రూమ్ లు పంచిన ఘనత రఘునందన్ రావు దే అన్నారు. లకుడారం గ్రామన్ని దత్తత తీసుకోని అభివృద్ధి మరిచారన్నారు. పదేండ్ల పాలనలో కోర్ట్ కు పోకుండా ఒక్క ఉద్యోగం ఇచ్చింది లేదన్నారు. అసెంబ్లీ లో రేషన్ కార్డు ల కోసం, కొత్త పింఛన్ లుఎందుకివ్వారని ప్రశ్నించమన్నారు. ఒక్కొక్కరి మీద లక్ష యాభై వేల అప్పు చేసిందన్నారు. కమిషన్ల కోసమే కాళేశ్వరం, అన్నారం ప్రాజెక్టు లు కట్టరన్నారు. ఉద్యోగం రాలె, నిరుద్యోగ భృతి లేదన్నారు. రైతులకు రుణమాఫీ చేయలేదు. దళిత బందు, బీసీ బందు అందరికి ఎందుకు ఇస్తాలేరో అడగాలన్నారు. హామీలు మరిచిన కెసిఆర్, కేటీఆర్ ఏ మొహం పెట్టుకొని దుబ్బాక వస్తున్నారని ప్రశ్నించారు. సేవ చేసే వారు కావాలా హైద్రాబాద్ లో రియల్ ఎస్టేట్ చేసేవాళ్ళు కావాలో దుబ్బాక ప్రజలు తేల్చుకోవాలన్నారు. సొంత డబ్బులతో అంబులెన్సు ఇచ్చామని, లైసెన్స్ లు లేకుండా యువకులు ఇబ్బంది పడ్డారని ఉచితంగా లైసెన్స్ లు ఇప్పించమన్నారు. గ్యారంటీ లేనోళ్ళు వచ్చి గ్యారంటీ ఇస్తామంటే నమ్మొద్దన్నారు.60లక్ష ల మంది బీసీ లకు ఒక్క సీటు ఇవ్వకుండా కెసిఆర్ ప్రభుత్వం మోసం చేసిందని బీసీ ని సీఎం చేసే పార్టీ బీజేపీ అన్నారు.

## ప్రజా ఆశీర్వాద సభకు బయలుదేరిన బిఆర్ఎస్ నాయకులు



ఓదెల /పెద్దపల్లి నవంబర్ 07

(అక్షరం న్యూస్) ఓదెల మండలంలోని అబిడిపల్లి గ్రామం నుండి సర్పంచ్. ఒజ్జ. కోమలత శ్రీనివాస్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో సీఎం కేసీఆర్ తలపెట్టిన ప్రజా ఆశీర్వాద సభకు భార్య బయలుదేరి వెళ్లిన నాయకులు

## తడిసిన ధాన్యం...



కోహెడ/సిద్దిపేట,నవంబర్ 07 (అక్షరం న్యూస్) హుస్నాబాద్ లో మోస్తరు వర్షం కురిసింది. వర్షం దాటికి హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ యార్డులో రైతులు ఆరబోసిన ధాన్యం తడిసి ముద్దయింది. వర్షం పడుతుండగా ధాన్యాన్ని కప్పుకోవడానికి పరదలు ఇవ్వమంటే మార్కెట్ అధికారులు ఇవ్వలేదని, తీరా వర్షానికి ధాన్యం తడిసిన తర్వాత పరదలు ఇచ్చారని రైతులు వాపోయారు. పరదలు ఇవ్వడానికి ఆధార్ కార్డులు అడిగారని, ఆధార్ కార్డులు ఇచ్చినా కూడా సకాలంలో పరదలు ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పరదలు ఇచ్చిన అవి చినిగిపోయినవి ఇవ్వడంతో ధాన్యం తడిసిపోయిందని మరికొంతమంది రైతులు ఆందోళన వ్యక్తం చేశారు

## అభివృద్ధి ప్రదాత వెంటే మేమంతా..!



కోహెడ/సిద్దిపేట,నవంబర్ 07(అక్షరం న్యూస్)

కోహెడ మండల కేంద్రంలో పాక్స్ చైర్మన్ పేర్యాల దేవేందర్ రావు అధ్వర్యంలో హుస్నాబాద్ అభివృద్ధి ప్రధాత ఎమ్మెల్యే వొడితెల సతీష్ కుమార్ కు మద్దతుగా తామంతా ఉంటామని కోహెడ నాయీ బ్రాహ్మణ సంఘం నాయకులు పేర్కొన్నారు. నాయీ బ్రాహ్మణులు వినియోగించే విద్యుత్ ఛార్జీలకు మినహాయింపునిచ్చి కేసిఆర్ ప్రభుత్వం తమకు అండగా నిలిచిందని, గతంలో తమ బాధలు ఎవరూ పట్టించుకోలేదని వారు అన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేసి ప్రజల మన్ననలు పొందిన ప్రియతమ నాయకులు సతీష్ బాబు గారిని మరొకసారి ఎమ్మెల్యేగా గెలిపించుకుంటే ఇంకా ఎంతో అభివృద్ధిని చేసి చూపిస్తారనే ఉద్దేశ్యంతో పాక్స్ చైర్మన్ పేర్యాల దేవేందర్ రావు గారి సమక్షంలో తామంతా ఎమ్మెల్యే సతీష్ బాబు గారికి మద్దతు తెలపడానికి నిర్ణయించుకున్నట్లు నాయీ బ్రాహ్మణ సంఘం నాయకులు పేర్కొన్నారు. శ్రావణపల్లి కనకయ్య శ్రావణపల్లి శ్రీనివాస్ తూముల శ్రీధర్ సానపల్లి శేఖర్ గడ్డం మహేష్, రాజేష్, కనకయ్య విశ్వనాథ్ రవి లచ్చయ్య తిరుపతి రమేష్ వెంకన్న రాజేష్ వెంకటేష్ సాగర్ కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

## జుక్కల్ ఎన్నికల బరిలో సీనియర్ జర్నలిస్ట్ గంగాధర్ నామినేషన్ దాఖాలు




మద్నూర్ / నవంబర్ 07(అక్షరం న్యూస్ – కామారెడ్డి )

జుక్కల్ అసెంబ్లీ స్థానానికి బిచ్కుంద కేంద్రానికి చెందిన సీనియర్ జర్నలిస్టు గంగాధర్ వాగ్మారె నవరంగ్ కాంగ్రెస్ పార్టీ నుండి ఎన్నికల బరిలో తన అదృష్టాన్ని పరీక్షించుకోవడం జరుగుతుంది. మంగళవారం రోజున గంగాధర్ వాగ్మారె నామినేషన్ ఫారలను ఎన్నికల రిటర్నింగ్ అధికారి మను చౌద్రి కు ఇవ్వడం జరిగింది. నవరంగ్ కాంగ్రెస్ పార్టీ జుక్కల్ అభ్యర్థి గంగాధర్ వాగ్మారె మాట్లాడుతూ జుక్కల్ అభివృద్ధి, ప్రజల సంక్షేమం , గ్రామాలకు మౌలిక వసతులు , సదుపాయాలు , నిరోద్యోగ సమస్యలు , రైతుల యొక్క సమస్యలు , ముఖ్యంగా జర్నలిస్టల యొక్క జీవన విధానం వారి యొక్క కుటుంబ పోషణ , జర్నలిస్టులకు డబుల్ బెడఉరూమ్ ఇండ్ల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకోవెల్లి వారికీ న్యాయం చేస్తానని తెలిపారు. ఎన్నికల ప్రచార భాగంగా నియోజక వర్గం అన్ని గ్రామాలకు వెళ్లి ప్రభుత్వ వైఫల్యాలు తదితర అంశాలు తెలియజేసీ జుక్కల్ నియోజక వర్గం నుండి మొదటి సారిగా నవరంగ్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గంగాధర్ గెలువడం ఖాయం అని అభ్యర్థి దిమా వ్యక్త పర్చడం జరుగుతుంది.

## దత్తత గ్రామంలో ఎమ్మెల్యేకు భారీ షాక్...


**బీఆర్ఎస్ కు రాజీనామా చేసిన దగాపడ్డ ఉద్యమకారులు...**



మహబూబాబాద్/కేసముద్రం/నవంబర్ 7/అక్షరం న్యూస్:–ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ దత్తత గ్రామం ఉప్పరపల్లిలో దగాపడ్డ ఉద్యమకారులు బిఆర్ఎస్ పార్టీకి మంగళవారం నాడు మూకుమ్మడిగా రాజీనామాలు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రత్యేక రాష్ట్ర సాధనకై ముఖ్యమంత్రి కేసీఆర్ పిలుపుమేరకు ఆనాడు ఉద్యమంలో పాల్గొని అనేక కేసులపాలై ఆర్థికంగా నష్టపోయామని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రత్యేక రాష్ట్రంగా తెలంగాణ ఏర్పడిన తర్వాత శాసనసభ,స్థానిక ఎన్నికలలో అభ్యర్థులను గెలిపించామని పేర్కొన్నారు.కానీ నేడు బిఆర్ఎస్ పార్టీలో తమకు సముచిత స్థానం కరువైందన్నారు. సంక్షేమ పథకాలలో సైతం ఎలాంటి లబ్ధి చేకూరలేదన్నారు.గ్రామంలో ఉన్న నాయకుల ఒంటెద్దు పోకడలతో సంక్షేమ పథకాలలో నిరుపేదలను ఎంపిక చేయడం విస్మరించారని చెప్పారు.ఇలాంటి బలమైన కారణాలవల్ల బిఆర్ఎస్ పార్టీకి రాజీనామాలు చేశామని తెలిపారు. రాజీనామాలు చేసిన వారిలో మాజీ బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు శాగంటి రాములు,మాజీ వార్డు సభ్యులు ఆవుల లింగయ్య,మండల రైతు బంధు సమితి సభ్యులు ఏర్పుల వెంకన్న,అల్లి రమేష్,ఏర్పుల మహేందర్,మండల సాంబయ్య,తమ్మడబోయినరాజు,జనిగల . చంద్రయ్య, గుండబోయిన మల్లయ్య,బోనగిరి వెంకన్న, బోనగిరి రాజు,తండ ప్రసాద్,అంకిరెడ్డి రాంబాబు,ఓర్సు రాజు,ఆవుల నవీన్,ముదురుకోళ్ల ముఖేష్ తదితరులు ఉన్నారు....

## అలంపూర్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బీఫామ్ విజేయుడు

**మంత్రి కల్వకుంట్ల తారకరామారావు చేతుల మీదగా అలంపూర్ అభ్యర్థి విజేయుడుకు బీఫామ్**



గద్వాల్ జిల్లా/అయిజ మండలం/నవంబర్07/అక్షరం న్యూస్:–మండల పరిధిలో

అలంపూర్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బీఫామ్ విజేయుడు. మంత్రి కల్వకుంట్ల తారకరామారావు చేతుల మీదగా అలంపూర్ అభ్యర్థి విజేయుడుకు బీఫామ్. మంగళవారం రాత్రి నా హైదరాబాద్ లో మంత్రి కల్వకుంట్ల తారకరామారావు చేతుల మీదగా ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామి రెడ్డి బలపరిచి అలంపూర్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి విజేయుడు కు బీపామ్ అందజేసిన పార్టీ అధిష్టానం.

# రఘునందన్ రావు నామినేషన్

- **నామినేషన్ దాఖలు తర్వాత తల్లిదండ్రుల ఆశీర్వాదం**
- **దుబ్బాకలో రఘునందన్ గెలుపు ఖాయ%శీ**
- **ప్రజలంతా రెండోసారిగా గెలిపించడానికి సిద్ధం**
- **నేను గెలిచినా మూడేళ్లలో సమస్యలే పరిష్కారం**



దుబ్బాక/సిద్దిపేట,నవంబర్ 07(అక్షరం న్యూస్)

సిద్దిపేట జిల్లా దుబ్బాకలో ఐఓసీ కార్యాలయంలో బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి రఘునందన్ రావు మాజీ ఎంపీ జితేందర్ రెడ్డి బిజెపి పార్టీ జాతీయ అధికార ప్రతినిధి సంబిత్ పాత్ర తో కలిసి ఎన్నికల రిటర్నింగ్ అధికారి గరీమ అగర్వాల్ కు,నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు.. ఈ సందర్భంగా రఘునందన్ రావు మాట్లాడుతూ.. 20–20 ఉప ఎన్నికల్లో బిజెపి పార్టీ ఫలితం ఈ సారి కూడా దుబ్బాక రిపీట్ చేసి బిజెపి గెలుపు ఖాయమని ఎమ్మెల్యే అభ్యర్థి రఘునందన్ రావు అన్నారు. జనాభా ప్రతిపాదికన బడుగు బలహీన వర్గాలకు ముఖ్యమంత్రి చేయడానికి ప్రధాని నరేంద్ర మోడీ రెండుసార్లు తెలంగాణకు వస్తున్నారన్నారు. తాను గెలిచినా మూడేళ్లలో సమస్యలే పరిష్కారమే పరమవదిగా పని చేసిన తనను దుబ్బాక నియోజకవర్గ ప్రజలంతా రెండోసారిగా గెలిపించడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. బీజేపీ జాతీయ అధికార ప్రతినిధి సంబిత్ పాత్ర మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో ప్రజల్లో మార్పు వచ్చిందన్నారు.. జిహెచ్ఎంసి ఎన్నికల్లో 4 సీట్ల నుంచి 48 సీట్లు సాధించే స్థాయికి బిజెపి చేరిందన్నారు.. దుబ్బాకలో రఘునందన్ గెలుపు ఖాయమన్నారు.. దుబ్బాకకు తాను మొదటసారి వచ్చినట్లు తెలిపారు. జాతీయ రహదారి, డబుల్ బెడ్ రూమ్ లు ఇండ్లు, వంద పడకల ఆసుపత్రి, ఎమ్మెల్యే నామినేషన్ వేసే ఐఓసీ భవనం ఇలా నియోజకవర్గ అభివృద్ధి రఘునందన్ చేసారని దుబ్బాక ప్రజలు పని చేసే నాయకులు పట్టాం కట్టాలని కోరారు. ఎమ్మెల్యే రఘునందన్ రావు నామినేషన్ దాఖలు తర్వాత తల్లిదండ్రుల ఆశీర్వాదం తీసుకున్నారు..20–20 ఉప ఎన్నికల్లో బిజెపి పార్టీ ఫలితం ఈ సారి కూడా దుబ్బాక రిపీట్ చేసి బిజెపి గెలుపు ఖాయమని ఎమ్మెల్యే అభ్యర్థి రఘునందన్ రావుఅన్నారు. సిద్దిపేట జిల్లా దుబ్బాకలో ఐఓసీ కార్యాలయంలో బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి రఘునందన్ రావు మాజీ ఎంపీ జితేందర్ రెడ్డి బిజెపి పార్టీ జాతీయ అధికార ప్రతినిధి సంబిత్ పాత్ర తో కలిసి ఎన్నికల రిటర్నింగ్ అధికారి గరీమ అగర్వాల్ కు

నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు.. ఈ సందర్భంగా రఘునందన్ రావు మాట్లాడుతూ.. జనాభా ప్రతిపాదికన బడుగు బలహీన వర్గాలకు ముఖ్యమంత్రి చేయడానికి ప్రధాని నరేంద్ర మోడీ రెండుసార్లు తెలంగాణకు

వస్తున్నారన్నారు. తాను గెలిచినా మూడేళ్లలో సమస్యలే పరిష్కారమే పరమవదిగా పని చేసిన తనను దుబ్బాక నియోజకవర్గ ప్రజలంతా రెండోసారిగా గెలిపించడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. బీజేపీ జాతీయ అధికార ప్రతినిధి సంబిత్ పాత్ర మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో ప్రజల్లో మార్పు వచ్చిందన్నారు.. జిహెచ్ఎంసి ఎన్నికల్లో 4 సీట్ల నుంచి 48 సీట్లు సాధించే స్థాయికి బిజెపి చేరిందన్నారు.. దుబ్బాకలో రఘునందన్ గెలుపు ఖాయమన్నారు.. దుబ్బాకకు తాను మొదటసారి వచ్చినట్లు తెలిపారు. జాతీయ రహదారి, డబుల్ బెడ్ రూమ్ లు ఇండ్లు, వంద పడకల ఆసుపత్రి, ఎమ్మెల్యే నామినేషన్ వేసే ఐఓసీ భవనం ఇలా నియోజకవర్గ అభివృద్ధి రఘునందన్ చేసారని దుబ్బాక ప్రజలు పని చేసే నాయకులు పట్టాం కట్టాలని కోరారు. ఎమ్మెల్యే రఘునందన్ రావు నామినేషన్ దాఖలు తర్వాత తల్లిదండ్రుల ఆశీర్వాదం తీసుకున్నారు..

## అధికారులు, సిబ్బంది ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను పాటిస్తూ విధులు నిర్వహించాలి..




ఖమ్మం/ తల్లాడ నవంబర్ 7 (అక్షరంన్యూస్)

అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో అధికారులు, సిబ్బంది ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను పాటిస్తూ ఎన్నికల విధులను నిర్వహించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ అన్నారు. మంగళవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్, ఎన్నికల పరిశీలకులు అజయ్ వి. నాయక్, దీపక్ మిశ్ర, ఆర్. బాలకృష్ణన్, రాష్ట్ర డీజీపీ అంజనీ కుమార్, రాష్ట్ర స్థాయి ఉన్నత స్థాయి అధికారులతో కలిసి రాష్ట్ర శాసనసభకు జరగబోయే సాధారణ ఎన్నికల ఏర్పాట్లపై

జిల్లా ఎన్నికల అధికారులతో నిర్వహించిన వీడియో సమావేశంలో జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్, పోలీస్ కమీషనర్ విష్ణు ఎస్. వారియర్ తో కలిసి నూతన కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ మాట్లాడుతూ, నామినేషన్ ప్రక్రియ ముగిసిన తర్వాత పోటీలో ఉండే అభ్యర్థుల సంఖ్య ఆధారంగా అవసరమైన మేర ఈవిఎం యంత్రాలు సర్దుబాటు చేయాల్సి ఉంటుందని, అవసరమైతే అదనపు బ్యాలెట్ యూనిట్లను జిల్లాకు అందించడం జరుగుతుందని, నవంబర్ 18న రెండవ దశ ఈవీఎం యంత్రాల ర్యాండమైజేషన్ చేపట్టేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. పెండింగ్ ఓటరు నమోదు దరఖాస్తులను మూడు రోజుల వ్యవధిలో పరిష్కరించాలని అన్నారు. ఎన్నికల తనిఖీలలో నగదు, బంగారం, ఇతర ఆభరణాలు జప్తు చేసే సమయంలో ఈ.ఎస్.ఎం.ఎస్ యాప్ లో క్షేత్రస్థాయిలో వెంటనే నమోదు చేసేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎన్నికల ప్రచారం సంబంధించిసమావేశాలు, సభలు నిర్వహించుకునేందుకు రాజకీయ పార్టీల ప్రతినిధుల, అభ్యర్థుల నుంచి వచ్చే దరఖాస్తులకు ఎప్పటికప్పుడు సకాలంలో అనుమతులు మంజూరు చేయాలని అన్నారు. జిల్లాలో ఓటర్ స్లిప్పులు త్వరగా ముద్రించి పంపిణీ చేసే విధంగా కార్యాచరణ రూపొందించుకోవాలని, ఓటరు స్లిప్పుల పంపిణీ నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ముగిసిన వెంటనే ప్రారంభించాలని, జిల్లాలో ఒక నోడల్ అధికారిని నియమించి ప్రతిరోజు ఓటర్ స్లిప్పుల పంపిణీ పై సమీక్ష నిర్వహించాలని అన్నారు. గతంలో తక్కువ పోలింగ్ నమోదైన పోలింగ్ కేంద్రాలపై అధిక దృష్టి సారించి పోలింగ్ శాతం పెరిగే విధంగా విస్తృతంగా స్వీప్ కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ మాట్లాడుతూ, సువిధ అనుమతుల విషయమై చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. సి విజిల్ యాప్ పై వచ్చే ఫిర్యాదులు వెంటనే హాజరయ్యేలా చర్యలు చేపట్టామన్నారు.

ఈ వీడియో సమావేశంలో అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, అదనపు డిసిపి ప్రసాదరావు, సిపిఓ ఏ. శ్రీనివాస్, ఏసీపీ గణేష్, ఎస్బి సిఐ చిట్టిబాబు, కలెక్టరేట్ ఏవో అరుణ, కలెక్టరేట్ పర్యవేక్షకులు మీనన్, సత్యనారాయణ, ఎన్నికల విభాగ సూపరింటెండెంట్ రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

## మద్యం పట్టివేత.!



అమ్మిన వ్యక్తిపై కేసు నమోదు

వరంగల్, నెక్కొండ,నవంబర్ 07,అక్షరం న్యూస్: నెక్కొండ మండలంలోని వెంకటాపురం గ్రామంలో కొండపల్లి. వెంకటయ్య అనే వ్యక్తి ఐ.ఎం.ఎఫ్.ఎల్ లిక్కర్ అక్రమంగా అమ్ముతున్నాడనే సమాచారం మేరకు సీఐ హతిరాం, ఎస్సై జానీ పాషా, తన ఇంటి ఆవరణలో ఉన్న పరిసర ప్రాంతాల్లో తనిఖీ చేయగా అతని వద్ద నుండి 10 వేల రూపాయల విలువగల మద్యం పట్టుకుని కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నామని ఎస్సై జానీ పాషా తెలిపారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది శ్యాంసుందర్, చందు పాల్గొన్నారు.

## అధికారులతో పోస్టల్ బ్యాలెట్

**దరఖాస్తుల స్వీకరణ పై జిల్లా కలెక్టర్ సమీక్ష...**



ఖమ్మం/తల్లాడ నవంబర్ 7 (అక్షరంన్యూస్)

అత్యవసర సర్వీస్‌ల్లో ఉన్న వారికి పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటుహక్కును వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. మంగళవారం నూతన కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్లో అధికారులతో పోస్టల్ బ్యాలెట్ దరఖాస్తుల స్వీకరణ పై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అసెంబ్లీ సాధారణ ఎన్నికల నేపథ్యంలో కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాలతో 13 రకాల అత్యవసర సేవల రంగాలకు చెందిన సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ అవకాశం కల్పించినట్లు తెలిపారు. ఇప్పటికే ఎన్నికల విధుల్లో ఉన్న సిబ్బంది, అత్యవసర సర్వీస్‌లకు చెందిన సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటుహక్కును వినియోగించుకోనేందుకు వీలుగా ఫారం%--%12(ఈ)లు అందించారని వివరించారు. ఇందులో వైద్య, అగ్నిమాపక, విద్యుత్, పోలీస్, తదితర శాఖలు ఉన్నట్లు ఆయన అన్నారు. పోలింగ్ కవరేజి విధులు చేపట్టే పాత్రికేయులకు ఎన్నికల సంఘం పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించిందన్నారు. పాత్రికేయులు పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇవిఎం కదలికలకు ఉపయోగించే బస్సుల డ్రైవర్, కండక్టర్ లకు, హమాలీలకు పోస్టల్ బ్యాలెట్ సౌకర్యానికి చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, జిల్లా విద్యాధికారి సోమశేఖరశర్మ, జిల్లా వైద్య ఆరోగ్యాధికారి డా. బి. మాలతి, డిఆర్డీవో విద్యాచందన, జిల్లా సంక్షేమ అధికారిణి సుమ, కలెక్టరేట్ ఏవో అరుణ, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీనూతనకార్యాలయం ప్రారంభం





**కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/నవంబర్ 7/అక్ష రంన్యూస్:**

ఎల్లారెడ్డి నియోజకవర్గ కేంద్రం లోని నాగిరెడ్డిపేటమండలం గోపాల్ పెట్ లో సోమవారం టిపిసిసి ఉపాధ్యక్షుడు ఎ ల్లారెడ్డి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మదన్ మోహన్ పార్టీ కార్యాలయాన్ని ప్రా రంభించారు ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే నే బడుగు బలహీన వర్గాల బ్రతుకులు బా గుపడతాయని అన్నారు ప్రతి ఒక్క కాంగ్రె స్ పార్టీ కార్యకర్త బూతు స్థాయిలో కష్టపడి పార్టీని అధికారంలోకి తీసుకురావాలని సూచించారు పార్టీని కార్యకర్తలు మరింత ముందుకు సాగేందుకు వీలుగా నూతన కా ర్యాలయాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీనాయకులు వదల్పర్తి గ్రామ మాజీ సర్పంచ్ గుడిపల్లి రాంచందర్ రెడ్డి భీమ్ రెడ్డి విఠల్ రెడ్డి బో యిన విటల్ తదితరులు కార్యకర్తలు పా ల్గొన్నారు.

# కాంగ్రెస్ మనుషులు సూట్ కేసుతో వస్తున్నారు-జర జాగ్రత్త






- 75 ఏండ్ల స్వతంత్ర కాలంలో ఇంకా డబ్బులు పంచడం విచారం
- తెలంగాణ ప్రజలే బిఆర్ఎస్ కు బాస్ లు-మరెవరు బాస్ లేరు
- బిఆర్ఎస్ లో చేరిన బోడ జనార్ధన్,రాజా రమేష్,పత్తి శ్రీనివాస్,వైయస్సార్ పార్టీ నాయకుడు
- మందమర్రిలో భారీఎత్తున ఎన్నికల ఆశీర్వాద బహిరంగ సభ
- రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ ప్రసంగం

మంచిర్యాలబ్యూరో,నవంబరు7, (అక్షరం న్యూస్): ఈ నెల ఆఖరి తేదీలో జరిగే సార్వత్రిక అసెంబ్లీ ఎన్నికలలో సూట్ కేసులతో వచ్చే కాంగ్రెస్ పార్టీ నాయకులను నమ్మవద్దని భారత రాష్ట్ర సమితి బిఆర్ఎస్ వ్యవస్థాపకులు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు అన్నారు.ఆ క్రమంలో చూస్తే.. మంచిర్యాల జిల్లాలోని మందమర్రిలోని సింగరేణి హై స్కూల్ గ్రౌండ్ లో మంగళవారం మధ్యాహ్నం బిఆర్ఎస్ ఎన్నికల ఆశీర్వాద సభ పెద్దఎత్తున నిర్వహించారు.ఆ బహిరంగ సభకు సీఎం కేసీఆర్ ముఖ్యఅతిథిగా హాజరైనారు.ఆ సందర్భంగా కేసీఆర్ మాట్లాడుతూ..75 ఏళ్ల సుదీర్ఘ స్వతంత్ర భారతదేశంలో ఇప్పటికీ ఎన్నికలు వచ్చినా కూడా డబ్బులు పంచుతున్నట్లు తెలిపారు.ప్రజల ఓటు చాలా విలువైనదని ఈ దఫా జరిగే ఎన్నికలలో ఆలోచించి ప్రజలు చెన్నూరు బీఆర్ఎస్ అభ్యర్థి బాల్క సుమన్ కు ఓటు వేయాలని తెలిపారు.బిఆర్ఎస్ పార్టీకి ఘనమైన చరిత్ర ఉందన్నారు.ఆ నేపథ్యంలోనే తెలంగాణ రాష్ట్రాన్ని సక్కదిద్దుతుందని వెల్లడించారు.ముఖ్యంగా కేంద్రంలో ఢిల్లీ సర్కార్ గాని మరెవరు కానీ తెలంగాణ రాష్ట్రానికి ఎవరు బాసులు కాదని ఓటు వేసిన ప్రజలు మాత్రమే ఆ పార్టీ యొక్క బాస్ లన్నారు.అదేవిధంగా తెలంగాణ రాష్ట్రం ఉద్యమంలో చావుతో పోరాటం చేస్తూ 15 ఏళ్లుగా ఉద్యమం సాగించినట్లు స్పష్టం చేశారు.గతంలో కాంగ్రెస్ పాలనలో చాలా కష్టాలు ఎదుర్కొన్నట్లు తెలిపారు.కాంగ్రెస్ పాలనలో నీళ్ల కరెంటు తోపాటు ఎటువంటి సదుపాయాలు ప్రజలకు లేవని చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నట్లు వ్యాఖ్యానించారు.అంతేకాకుండా 134 ఏళ్ల సింగరేణి సుదీర్ఘ చరిత్రలో ప్రస్తుతం సింగరేణి బొగ్గు సంస్థలో ఎనిమిది మిలియన్ టన్నుల బొగ్గు నిక్షేపాలు ఇంకా ఇప్పటికి నిలువగా ఉన్నాయన్నారు. గతంలో సింగరేణి బొగ్గు సంస్థను కాంగ్రెస్ ప్రభుత్వం 49 శాతం వాటాతో కేంద్ర ప్రభుత్వానికి అప్పజెప్పినట్లు ఆరోపించారు.మందమర్రిలో లెదర్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయడంతో పాటు పట్టణ మున్సిపాలిటీలో ఎన్నికలు జరిగేలా చూస్తామన్నారు.కాగా సింగరేణి ప్రస్తుతం 2 వేల 184 కోట్ల లాభంలో నడుస్తుందని దసరా దీపావళి బోనస్ లో కార్మికులకు 1000 కోట్ల రూపాయలు పంచుతుందన్నారు.అలాగే 32 శాతం లాభాల వాటా ఇప్పించిన ఘనత బిఆర్ఎస్కే దక్కిందన్నారు.సింగరేణి వ్యాప్తంగా ఇప్పటివరకు 45 వేల ఇండ్ల పట్టాలు లబ్ధిదారులకు అందజేసినట్లు ప్రకటించారు.అదేవిధంగా డిపెండెంట్ జాబులు కూడా కల్పించినట్లు పేర్కొన్నారు.బిజెపి ప్రభుత్వం ప్రభుత్వ బొగ్గు సంస్థలను ప్రైవేటుపరం చేస్తున్న తరుణంలో రెండు బొగ్గు బ్లాక్ లను ప్రైవేటు పరం చేయబోతే బాల్క సుమన్ ఆధ్వర్యంలో జిల్లాలో ఆందోళన చేపట్టినట్లు తెలిపారు.అలాగే రైతు బంధు పథకంతో రైతులు చాలా సంతోషంగా ఉన్నట్లు ప్రసంగించారు.ఉచిత కరెంటు ధరణి పోర్టల్ ఏర్పాటు చేయడంతో రైతు భూమిని రైతుకే ఇచ్చినట్లు తెలిపారు.అయితే కాంగ్రెస్ పార్టీ నాయకులు రాహుల్ గాంధీ బట్టి విక్రమార్క రేవంత్ రెడ్డి మాటలను నమ్మవద్దని తెలిపారు.దళారుల రాజ్యం రావద్దని కోరారు.దేశంలోనే 24 గంటలు ఉచిత కరెంటు ఇస్తున్న ఘనత తెలంగాణ రాష్ట్రానికి దక్కినట్లు ప్రకటించారు.తెలంగాణలో రెసిడెన్షియల్ స్కూల్ స్థాపించడంతోపాటు కాలేజ్ గా మార్చినట్లు రాబోయే కాలంలో డిగ్రీ కాలేజ్ గా ఏర్పాటు చేస్తామన్నారు.జిల్లాలోని కాంగ్రెస్ నాయకుడు హైదరాబాదులో పేకాట క్లబ్ తో వ్యాపారం చేస్తున్నాడని ఆయన చెప్పే మాటలు వినవద్దన్నారు.అలాగే దళితులు అణిచివేతకు గురి అవుతున్న దృష్ట్యా బిఆర్ఎస్ ప్రభుత్వం దళిత బంధు ప్రవేశపెట్టినట్లు రాబోయే కాలంలో అందరికీ దళిత బంధువు అందేలా కృషి చేస్తామని పేర్కొన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం పార్లమెంటులో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను ఓడించిన ఘనత ఢిల్లీలో వాళ్లకే దక్కిందన్నారు.తెలంగాణ సెక్రటేరియట్ కు కూడా అంబేద్కర్ పేరు పెట్టినట్లు వెల్లడించారు.హైదరాబాదులో 125 అడుగుల ఆకాశాన్నంటే అంబేద్కర్ విగ్రహమును నిర్మించినట్లు తెలిపారు.ఈ దఫా మేనిఫెస్టోలో కొత్త అంశాలు ఏర్పాటు చేసి ప్రజలందరికీ సన్న బియ్యంతో పాటు ఆరోగ్య బీమా ఇన్సూరెన్స్ తక్కువ ధరకే వంట గ్యాస్ సమకూర్చే విధంగా పొందుపరిచినట్లు వెల్లడించారు.సింగరేణి కార్మికుల విషయమై తప్పకుండా న్యాయం చేస్తామని టాక్సీ పేరిట ఇబ్బందులను తొలగిస్తామని హామీ ఇచ్చారు.అదేవిధంగా మందమర్రి,రామకృష్ణాపూర్ ప్రజలను దృష్టిలో పెట్టుకొని మందమర్రిలో కొత్తగా డిగ్రీ కాలేజ్ ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు.ఆ నేపథ్యంలోనే చెన్నూరు బీఆర్ఎస్ అభ్యర్థి బాల్క సుమన్ యొక్క కారు గుర్తుకు ఓటు వేసి అందరు కూడా మెజార్టీతో గెలిపించాలని కోరారు.ఆ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మాజీ మంత్రి బోడ జనార్ధన్,డాక్టర్ రాజా రమేష్,బిజెపి నాయకుడు పత్తి శ్రీనివాస్,వైయస్ఆర్ పార్టీ నగేష్ సీఎం సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు.ఆ బహిరంగ సభకు బిఆర్ఎస్ పార్టీ చెన్నూరు అభ్యర్థి బాల్క సుమన్ అధ్యక్షత వహించారు.ఆ సభలో పెద్దపల్లి ఎంపీ వెంకటేష్ నేత,మంచిర్యాల బెల్లంపల్లి ఎమ్మెల్యేలు దివాకర్ రావు,చిన్నయ్య,ఎమ్మెల్సీలు మధుసూదనా చారి,దండే విటల్, మాజీ ఎమ్మెల్సీ బి వెంకట్రావు,టీబీజీకేఎస్ నాయకులు మల్లయ్య,రాజిరెడ్డి అలాగే మాజీ ఎమ్మెల్యే అరవింద్ రెడ్డి,ఫిలిం కార్పొరేట్ చైర్మన్ రామ్మోహన్రావు,స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ,బీజేపీ మాటలు నమ్మి ఆగం కావద్దు...

**ఎమ్మెల్యే రసమయి బాలకిషన్**

**బతుకమ్మలతో స్వాగతం పలికిన మహిళలు...**

కరీంనగర్, తిమ్మాపూర్ నవంబర్ 07 (అక్షరం న్యూస్)

తిమ్మాపూర్ మండలంలోని మక్తపల్లి, నల్లగొండ, కొత్తపల్లి బాలయ్యపల్లి, ఇందిరానగర్, మన్నెంపల్లి, పోరండ్ల గ్రామాల్లో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు.మొదటగా రసమయికి గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్, బీజేపీ మాటలు నమ్మి, ఆగం కావద్దని అన్నారు.బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే 5 వేలు పెన్షన్ అందజేస్తామని తెలిపారు.అలాగే బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు.ఎస్సీ నియోజకవర్గం అయిన మానకొండూర్ నియోజకవర్గంలో ఉన్న ప్రతి ఒక్క దళిత కుటుంబానికి దళిత బంధు ఇవ్వాలని ముఖ్యమంత్రి కేసీఆర్ ఆలోచన చేస్తున్నట్లు చెప్పారు. ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ సమక్షంలో నల్లగొండ గ్రామానికి చెందిన జింక మారుతి తో పాటు 50 మంది యువకులు



బిఆర్ఎస్ పార్టీలో చేరారు.వారికి రసమయి బాలకిషన్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచులు ఇనుకొండ జితేందర్ రెడ్డి, గాండ్ల భాగ్యలక్ష్మి శ్రీనివాస్, దన్నమనేని శోభ నర్సింగరావు, గనెమ్మ, ఎంపిటిసి కొత్త తిరుపతి రెడ్డి ,కవ్వంపల్లి పద్మ, నాయకులు గడ్డం నాగరాజు, బిఆర్ఎస్ పార్టీ తిమ్మాపూర్ మండల అధ్యక్షులు రావుల రమేష్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కేతిరెడ్డి దేవేందర్ రెడ్డి, నాయకులు తుమ్మనపల్లి శ్రీనివాస్ రావు, వైస్ ఎంపీపీ ల్యాగల వీరారెడ్డి, సర్పంచుల ఫోరం జిల్లా అధ్యక్షులు బోయిని కొమరయ్య, మండల ఉపాధ్యక్షులు గాండ్ల శ్రీనివాస్, నాయకులు గాండ్ల శ్రీనివాస్, గ్రామ శాఖ అధ్యక్షులు, సర్పంచులు మేడి అంజయ్య, ఉప సర్పంచ్ పొన్నం అనీల్ గౌడ్, సర్పంచ్ రెడ్డి త్రివేణి తిరుపతి రెడ్డి, ఉప సర్పంచ్ కిన్నెర సతీష్ ఎంపిటిసిలు తదితరులు పాల్గొన్నారు.

## వైరా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా మాలోతు రాందాస్ నాయక్ నియామకం..

- పలు దేవాలయాల్లో రాందాస్ నాయక్ ప్రత్యేక పూజలు..
- నవంబర్ 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో తన గెలుపుకు కార్యకర్తలు, నాయకులు కృషి చేయాలని కోరిన వైరా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రాందాస్ నాయక్




ఖమ్మం/ వైరా నవంబర్ 7 (అక్షరంన్యూస్)

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ జాతీయ నేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని కాంగ్రెస్ పార్టీ వైరా నియోజకవర్గ అభ్యర్థి మాలోతు రాందాస్ నాయక్ అన్నారు...ఖమ్మం జిల్లా వైరా నియోజకవర్గ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా రాందాస్ నాయక్ ను ప్రకటించడంతో మాలోత్ రాందాస్ నాయక్ పలు దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ పార్టీ ముఖ్య అనుచరులను కలుసుకొని తనకు మద్దతు ఇవ్వాలని కోరారు. నవంబర్ 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థి గెలుపు కోసం పార్టీ కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన వంద రోజుల్లో అమలు చేసే గ్యారెంటీ పథకాలను ఇంటింటికి విస్తృత ప్రచారం చేయాలని కోరారు. కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయం అని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ పది సంవత్సరాల పరిపాలనలో తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టారని పేదలకు సంక్షేమ పథకాలు అమలు చేయటం లో విఫలమయ్యారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు దాసరి డానియల్, వెంకట నర్సిరెడ్డి, సీతారాములు, మండల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ వైరా అభ్యర్థిగా మాలోతు రాందాస్ నాయక్...


**రాందాస్ నాయక్ కి వేలాది మంది ప్రజలు వైరా తరలివచ్చి శుభాకాంక్షలు వెల్లువ..**



ఖమ్మం/వైరా నవంబర్ 7 (అక్షరంన్యూస్)

వైరా నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా మాలోత్ రాందాస్ నాయక్ కి కేటాయించారు. జోరు వానలో బాణాసంచా కాలుస్తూ శుభాకాంక్షలు చెప్తూ ఆనందం ప్రజలు కార్యకర్తలు వ్యక్తం చేశారు...వైరా నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ టికెట్ కోసం ప్రజలు వేయికళ్లతో ఎదురు చూస్తూ ఇంకెప్పుడు ఇంకెప్పుడు అని రోజులు తరబడి టీవీల చుట్టూ వాట్సాప్ లో సోషల్ మీడియా మాధ్యమాలలో ఎదురు చూశారు. ఎట్టకేలకు ఈ నియోజకవర్గంలో 10 సంవత్సరాల నుంచి కష్టపడుతూ ప్రజల మధ్యలో ప్రజల మన్నాళ్లు పొందిన వైరా నియోజకవర్గ పిసిసి సభ్యులు ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షులు రాందాస్ నాయక్ కి వైరా నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ప్రకటించింది. ఈ ఆనందంలో వైరా నియోజకవర్గ కేంద్రానికి వేలాదిగా ప్రజలు చేరుకొని రాందాస్ నాయక్ కి శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా మంగళవారం ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ కూడా వైరా చేరుకొని రాందాస్ నాయక్ ని వైరా నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా నియమించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి ఓటు వేసి అఖండ మెజారిటీతో విజయన్ని అందించాలని దుర్గాప్రసాద్ ప్రచారాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఏదునూరి సీతారాములు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి, రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు దాసరి దానియేలు, జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు కొప్పురావురి శబరినాథ్, పొదిల హరినాథ్, వైరా నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పమ్మి అశోక్, పాలేటి నరసింహారావు, రాంపుడి రోశయ్య, గుగులోత్ రాము, పనితి శ్రీను వేల్పుల భారత్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్దయెత్తున పాల్గొన్నారు..

## ఎన్నికలపై అవగాహన



మెదక్ బ్యూరో/ శివంపేట/ నవంబర్ 07 (అక్షరం న్యూస్):

శివంపేట మండల కేంద్రంలోని రత్నాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థినీ విద్యార్థులకు మంగళవారం రత్నాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వేణుగోపాలరావు మరియు ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో ఎన్నికలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులచే మాక్ పోలింగ్ నమూనా ప్రదర్శించారు.అనంతరం విద్యార్థిని విద్యార్థులకు ఓటు హక్కు ఏ విధంగా వినియోగించుకోవాలో విద్యార్థిని విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు వివరించారు. మంచి సేవ చేసే రాజకీయ నాయకున్ని ఎన్నుకొని ఓటు విలువలను కాపాడాలని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులకు వివరించారు.మాక్ పోలింగ్ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నరసింహారెడ్డి, రవి, శ్రీనివాస్ రెడ్డి , కర్ణాకర్ ,బి శ్రీనివాస్ , విట్టల్ రెడ్డి , విజయలక్ష్మి, వి ,శ్రీనివాస్ .విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## 30 ఇండ్ల నిర్మాణం కోసం ఐదేండ్లు ఆగాలా...?

- **ఉత్సవ విగ్రహాల్లా శిలాఫలకాలు.**
- **షోపుటప్ ఎమ్మెల్యే రసమయి.**
- **బీజేపీ అభ్యర్థి ఆరెపల్లి మోహన్.**

కరీంనగర్, తిమ్మాపూర్ నవంబర్ 07 (అక్షరం న్యూస్)

తిమ్మాపూర్ మండలం అల్గునూర్ శివారు లోని చేపల కాలనీ లో 30 మంది లబ్ధిదారుల కోసం ఇండ్లు కట్టిస్తామని 21జూన్ 2018 లో శిలాఫలకం వేసి దాదాపు ఐదెండ్లు గడుస్తున్నాయి అట్టి ఇండ్ల నిర్మాణం పరిస్థితి ఎక్కడ వేసిన గొంగడి అక్కడి లాగానే ఉందని మానకొండూర్ అసెంబ్లీ బిజెపి అభ్యర్థి ఆరెపల్లి మోహన్ ఆరోపించారు.బీజేపీ ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం అల్గునూర్, మహాత్మానగర్ గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆరెపల్లి మాట్లాడుతూ అల్గునూర్ గ్రామం కార్పొరేషన్ లో కలిసినప్పటికి అభివృద్ధి లో చాలా వెనకబడి ఉందని అన్నారు.చేపల కాలనీ కి సంబందించిన ప్రజలకు డబుల్ బెడ్రూమ్ లు ఇస్తామని గతంలో వారికున్నటువంటి గుడిసెలను కూలదోయించిన వ్యక్తి రసమయి అని అన్నారు.గతంలో ఉన్నటువంటి నివాసాలను తొలగించడంతో కొత్త ఇండ్ల ఇస్తారని ఆశతో సొంతంగా ఇండ్లు కట్టుకోలేక, చలికి, ఎండలకు, వానలకు చేపల కాలనీ వాసులు ఇబ్బందిపడుతున్నారని అన్నారు.చాలా గ్రామాల్లో అభివృద్ధి పనుల పేరుతో వేసిన శిలాఫలకాలు ఉత్సవ విగ్రహాల్లా ఉన్నాయని ఆరెపల్లి విమర్శలు చేసారు. అల్గునూర్ లోని పలు వీధుల్లో మురికి కాలువల సమస్యల తీవ్రతరంగా ఉందని ఎన్నిసార్లు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లినా కూడా పట్టించుకోవడం లేదని కొందరు మహిళలు తనకు తెలిపినట్లు పేర్కొన్నారు.మహాత్మానగర్ లోని ఎస్ఆర్ఎస్పి స్థలాల్లో కొన్నేళ్లుగా స్థిరనివాసం ఏర్పాటు చేసుకొని ఉన్నవారి గురించి కూడా స్థానిక ఎమ్మెల్యే శాశ్వత పరిష్కారం దిశగా ఎందుకు ఆలోచన చేయలేదని అడిగారు.రాబోయే ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థిగా తనను గెలిపిస్తే ప్రజలెదుర్కొంటున్న సమస్యల పట్ల ప్రభుత్వ పరంగా సహాయం చేస్తానని అన్నారు.రసమయి కేవలం షోపుటప్ ఎమ్మెల్యే గా తయారయ్యాడని ఎద్దేవా చేసారు.బుదవారం మానకొండూర్ ఆర్వో కార్యాలయం లో ఉదయం 10 గంటలకు జరిగే నామినేషన్ కార్యక్రమానికి బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి,కరీంనగర్ అసెంబ్లీ అభ్యర్థి,బండి సంజయ్ వస్తున్నారని తెలిపారు.పార్టీ శ్రేణులు, మహిళలు, యువకులు, అభిమానులు పెద్దఎత్తున తరలివచ్చి తనకు మద్దతుతెలిపాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి, మాజీ జడ్పిటీసి ఎడ్ల జోగిరెడ్డి, జిల్లా ఈసీ మెంబర్ చింతం శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి కిన్నెర అనిల్, ఉపాధ్యక్షులు పబ్బ తిరుపతి, బోనాల వెంకటేష్, దళిత మోర్చా అధ్యక్షులు ఎల్కపల్లి స్వామి, రామిడి మహేందర్ రెడ్డి, బుర్ర నరేష్, తొర్తి సంతోష్, సిరిసిల్ల నర్సయ్య, రేగుల శ్రీనివాస్, ఎలుక మురళి, అజయ్, ఆవుల వేణు యాదవ్, జక్కుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలు ప్రజలకు వైద్యం చేసే విధంగా ఉండాలి




- **కానీ ఆసుపత్రికి వచ్చే వాళ్ళని మనుషుల్ని పెట్టి బయటికి తోసే విధంగా ఉండకూడదు**
- **జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో ని ప్రభుత్వ ఆసుపత్రిలో ఈ సంఘటన**
- **నిండు గర్భ ణినికీ వైద్యం అందించకుండా బయటకు పంపించడం.**
- **అమే తండ్రి నీ మెడపట్టుకొని గెంటి వెయ్యడం.**
- **చాలా దురదృష్ట కరమైన సంఘటన.**

గద్వాల్ జిల్లా/అయిజ మండలం/నవంబర్07/అక్షరం న్యూస్:-మండల పరిధిలో

ప్రభుత్వ ఆసుపత్రిలు ప్రజలకు వైద్యం చేసే విధంగా ఉండాలి కానీ ఆసుపత్రికి వచ్చే వాళ్ళని మనుషుల్ని పెట్టి బయటికి తోసే విధంగా ఉండకూడదు. జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో ని ప్రభుత్వ ఆసుపత్రిలో ఈ సంఘటన నిండు గర్భ ణినికీ వైద్యం అందించకుండా బయటకు పంపించడం. అమే తండ్రి నీ మెడపట్టుకొని గెంటి వెయ్యడం. చాలా దురదృష్ట కరమైన సంఘటన. నిజానికీ జోగులాంబ గద్వాల జిల్లా ప్రభుత్వ దవాఖానా లో ఇలాంటి సంఘటనలు చాలా చోటు చేసుకుంటున్నాయి. ముఖ్యంగా ఉన్నా డాక్టర్లు సమయ పాలన పాటించారు. ఎవరికి వారే ఏమున తీరే అనే రీతిగా. ఎప్పుడు ఎవ్వరు వస్తారో పోతారో అర్థం కానీ పరిస్థితి. తెలంగాణ ప్రభుత్వం పేద ప్రజలు కు అన్ని రకాలుగా వైద్యం ఉచితంగా అందించాలనే ప్రయత్నం చేయడం జరుగుతుంది.

కానీ గద్వాల ప్రభుత్వ హాస్పిటల్ లో జరుగుతున్న సంఘటనలు చూస్తే విచిత్రంగా అనిపిస్తుంది ఇక్కడ వైద్యం కోసం వచ్చిన ప్రజలను హాస్పిటల్ సిబ్బంది వెనికి పంపించే ప్రయత్నం చేస్తున్నారు అని అనిపిస్తుంది బహుశా ప్రవేట్ హాస్పిటల్స్ కు లాభం చేసే ప్రయత్నమా ? అధికారులతీరు అదేవిధంగా ఉంది తప్పు చేసిన వారిపై చర్యలు తీసుకునే బదులు ప్రజలకు సమాధానం చెప్తారు. అలా కాదు ఇలా జరిగింది ఇలా కాదు అలా జరిగింది అసలు ఇలాంటి సంఘటనలు జరగరాదు అని చెప్పారు. ప్రతిసారి ఎందుకు ఇలా జరుగుతుంది అని పరిశీలించి చర్యలు చేపట్టితే ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఆపవచ్చు.

## రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ గెలుపు ఖాయం : కార్పొరేటర్ పద్మావతి పాపయ్య యాదవ్



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / నవంబర్ 07/ అక్షరం న్యూస్ : రాబోయే ఎన్నికల్లో బీఆర్ ఎస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పని చేయడం జరుగుతుందని కార్పొరేటర్ పద్మావతి పాపయ్య యాదవ్ అన్నారు. మంగళవారం బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఏడవ డివిజన్ లో రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కు ఓటు వేయడానికి చేపట్టాల్సిన చర్యలపై సమావేశం నిర్వహించారు. అందులో భాగంగా రాధానగర్, తిరుమల గార్డెన్స్, పద్మశ్రీ హిల్స్, డాక్టర్స్ కాలనీ, పీఎన్‌టీ కాలనీ, నర్సారెడ్డి కాలనీ ప్రెసిడెంట్స్ తో కలిసి సలహాలు తీసుకుని ఎన్నికల కార్యాచరణ, ప్రణాళికలు రూపొందించారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# చొప్పదండి పేరుకే నియోజకవర్గ కేంద్రం











- **నియోజకవర్గంలో ఏకైక మున్సిపాలిటీ అయినా కూడా ఏ ఒక్క నియోజకవర్గ స్థాయి ప్రభుత్వ కార్యాలయం లేదు**
- **సబ్ రిజిస్ట్రార్ ఆఫీసు, ఎస్టీవో ఆఫీసు, ఎలెక్ట్రిసిటీ ఏడీఈ ఆఫీసు ,ఎలెక్ట్రిసిటీ ఈఆర్వో ఆఫీసు, ఐసీడీఎస్ ప్రాజెక్ట్ ఆఫీస్ ఇవేవీ చొప్పదండి లో లేవు..**
- **చొప్పదండి పట్టణం నుండి ఎవరు ఇప్పటి వరకు చొప్పదండి ఎమ్మెల్యే గా ఎన్నిక కాకపోవటము కూడా ఒక కారణం గా చెప్పవచ్చును .**

చొప్పదండి/కరీంనగర్ ,నవంబర్ 07 ( అక్షరం న్యూస్ )

కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గంలో నియోజకవర్గ కేంద్రం చొప్పదండి పట్టణమైనప్పటికీ చొప్పదండి పట్టణంలో నియోజకవర్గస్థాయి ప్రభుత్వ కార్యాలయం ఏ ఒక్కటీ లేదు .అలాగే చొప్పదండి నియోజకవర్గం లోని ఆరు మండలాలలో ఏకైక మున్సిపాలిటీ అయిన చొప్పదండి పట్టణం మున్సిపాలిటీ అయినప్పటికీ కేవలం మండల స్థాయి ప్రభుత్వ కార్యాలయం లు తప్ప నియోజకవర్గ స్థాయి ప్రభుత్వ కార్యాలయాలు ఇక్కడ ఏ ఒక్కటి లేదు.

చొప్పదండి పట్టణంలో ఇప్పటికీ కేవలం మండల స్థాయిలో ఉన్న ప్రభుత్వ కార్యాలయాలు తప్ప అంతకుమించి ప్రజలకు ఉపయోగపడే పెద్ద కార్యాలయాలు ఏవి లేవు. కేవలం ఒక్క ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ,అలాగే పోలీస్ డిపార్ట్మెంట్ వారి సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయం తప్ప మిగతా ఏ యొక్క నియోజకవర్గం గాని, మండల పై స్థాయి ప్రభుత్వం కార్యాలయం గాని చొప్పదండి పట్టణంలో లేదు

### వివిధ ఆఫీసులు :

నిత్యం ప్రజలకు అధికారులకు రైతులకు అవసరం ఉండే ప్రభుత్వ కార్యాలయాలు అయిన సబ్ రిజిస్టర్ ఆఫీస్ , ఎలక్ట్రిసిటీ ఎన్పీడీసీఎల్ సబ్ డివిజనల్ ఏ డి ఈ ఆఫీస్, సబ్ ట్రెజరీ ఎస్ టి ఓ ఆఫీస్ ,సమగ్ర శిశు అభివృద్ పథకము ఐసిడిఎస్ ఆఫీస్ పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగ అధికారి కార్యాలయం ,ఎలక్ట్రిసిటీ రెవెన్యూ కార్యాలయం ఈఆర్వో ఆఫీస్ లు ఇప్పటికీ చొప్పదండిలో లేవు.

### సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్ :

ముఖ్యంగా చొప్పదండి మండల , పట్టణ ప్రజలు ఇండ్ల స్థలాలు ఇండ్లు రిజిస్ట్రేషన్ చేసుకోవడానికి చొప్పదండి నుండి 25 కిలోమీటర్ల దూరంలో ఉన్న గంగాధర రిజిస్టేషన్ ఆఫీస్ కి వెళ్లాల్సి వస్తుంది చొప్పదండి నుండి గంగాధర కు నేరుగా బస్సు సౌకర్యం లేకపోవడం వలన ప్రైవేటు వాహనం అద్దెకు తీసుకొని వెళ్లాల్సి వస్తుంది. దీని వలన చోప్పదండి మండలంలోని ప్రజలు 25 కిలోమీటర్లు దూరంలో ఉన్న గంగాధరకు రిజిస్ట్రేషన్ కు వెళ్లాలంటే వ్యయ ప్రయాసలకు గురి కావలసి వస్తుంది . ఆన్లైన్లో రాని ఈసీల కోసం అదే విధంగా సర్టిఫైడ్ కాపీల కోసం కూడా గంగాధర సబ్ రిజిస్ట్రేషన్ ఆఫీస్ కు వెళ్లాల్సి వస్తుంది .ఆధార్ కార్డులో పెళ్లి అయిన అమ్మాయి ఇంటి పేరు అడ్రస్ మార్చుకునేందుకు, అలాగే నూతనముగా వివాహం చేసుకున్న వారు విదేశాలకు వెళ్లాలంటే మ్యారేజ్ రిజిస్ట్రేషన్ తప్పనిసరిగా. ఈయొక్క మ్యారేజ్ రిజిస్ట్రేషన్ కు కూడా గంగాధర కు వెళ్లాల్సి వస్తుంది నివాస స్థలాల మరియు ఇండ్ల బ్యాంకు లోన్ మార్టిగేజ్ కొరకు అదే విధంగా మార్టిగేజ్ రిలీజ్ కొరకు కూడా గంగాధర కు వెళ్లాల్సి వస్తుంది. అలాగే కొత్తగా వివాహం చేసుకున్న వారు అలాగే గతంలో వివాహం చేసుకున్న వారు కూడా వివాహ రిజిస్ట్రేషన్ కొరకు గంగాధర సబ్ రిజిస్ట్రేషన్ ఆఫీస్ కి వెల్ల వలసి వస్తుంది . ఈ వివాహ రిజిస్ట్రేషన్ కొరకు అబ్బాయి , అమ్మాయితో పాటు ముగ్గురు సాక్షులు కూడా సబ్ రిజిస్టర్ ఆఫీస్ కి వెళ్లాల్సి వస్తుంది . దీనితో సామాన్యులు ఎంతో వ్యయ ప్రయాసలకు గురి కావలసి వస్తుంది . ఇంకా విచిత్రము ఏమిటంటే 2016 అక్టోబర్ కి ముందు అనగా 2007 అక్టోబర్ వరకు చొప్పదండి మండలము లోని సగము గ్రామాలు గంగాధర రిజిస్ట్రేషన్ ఆఫీస్ కిందకి సగము మండలము లోని గ్రామాలు కరీంనగర్ రిజిస్ట్రేషన్ ఆఫీస్ కిందకి ఉండేవి. తర్వాత 2007 అక్టోబర్ నుండి చొప్పదండి మండలములోని సగము గ్రామాలు కరీంనగర్ రూరల్ అనగా తిమ్మాపూర్ రిజిస్ట్రేషన్ ఆఫీస్ కిందకి చొప్పదండి మండలము లోని సగము గ్రామాలు గంగాధర ఆఫీసు కిందకి ఉండేవి. అయితే 2016 అక్టోబర్ ఒకటవ తేదీ నుండి చోప్పదండి మండలం పూర్తిగా గంగాధర షబ్ రిజిస్ట్రేషన్ ఆఫీసు కిందకి వచ్చాయి. కావున చొప్పదండి లో తప్పకుండా సబ్ రిజిస్ట్రేషన్ ఆఫీసుని ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుకుంటున్నారు.

### విద్యుత్ ఏడీఈ ఆఫీస్, ఈఆర్వో ఆఫీస్ లు :

అలాగే ప్రజలు తమ ఎలక్ట్రిసిటీ మీటర్ కనెక్షన్ పేరు మార్చుకునేందుకు ఇంకా ఏదయినా ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ పరంగా కొంచెం పెద్ద పనుల కొరకు గంగాధర లోని ఎలక్ట్రిసిటీ ఏ డి ఈ ఆఫీసు కి వెళ్లాల్సి వస్తుంది. కావున చొప్పదండి లి ఏడీఈ ఆఫీసుని ఏర్పాటు చేయాలి.

అలాగే చొప్పదండి మండలంలోని ప్రజలు ఎలక్ట్రిసిటీ బిల్లులకు సంబంధించిన సమస్యలు ఏర్పడితే అలాగే నో డ్యూ సర్టిఫికెట్ కొరకు రామడుగులోని ఎలక్ట్రిసిటీ రెవెన్యూ ఆఫీసుకు వెళ్లాల్సి వస్తోందికావున చొప్పదండి లో ఎలెక్ట్రిసిటీ రెవెన్యూ ఆఫీసుని ఏర్పాటు చేయాలి.

### ఎస్టీవో ఆఫీస్ :

ఇవే కాకుండా మండలంలోని గ్రామపంచాయతీల సర్పంచులు ప్రజాప్రతినిధులు అధికారులు ఏదైనా ప్రభుత్వమునకు సంబంధించిన ఛాలన్ కట్టాలంటే కరీంనగర్లోని కలెక్టరేట్లోని ఎస్ టి ఓ ఆఫీస్ కు వెళ్లాల్సి వస్తుంది వివిధ శాఖల ప్రభుత్వ అధికారులు ఉద్యోగులు పెన్షనర్లు కూడా తమకు సంబంధించిన వేతనాలు పెన్షన్లకు సంబంధించిన వివిధ రకాల పనులకు కరీంనగర్లోని సబ్ ట్రెజరీ ఆఫీస్ కి వెళ్లాల్సి వస్తుంది దీనివలన ప్రజాప్రతినిధులు అధికారులు పెన్షనర్లు వ్యయ ప్రయాసలకు గురికావాల్సి వస్తుంది. కావున చొప్పదండి లో సబ్ ట్రెజరీ ఆఫీస్ ని ఏర్పాటు చేయాలి.అలాగే చొప్పదండి మండలంలోని అంగన్వాడి కార్యకర్తలు ,సిబ్బంది అంగన్ వాడీ సేవకులు నెలనెలా మీటింగ్ల కొరకు గంగాధర లోని ఐసిడిఎస్ సమీకృత శిశు అభివృద్ధి సేవ కార్యాలయంకు వెళ్లాల్సి వస్తుంది మండలంలోని అంగన్వాడీ సిబ్బంది ప్రతినెల తప్పకుండా మీటింగ్లకు అలాగే ఏ యొక్క వారికి సంబంధించిన చిన్న పని ఉన్నా కూడా గంగాధరకు వెళ్లాల్సి వస్తుంది. కావున చొప్పదండి లో ఐసీడీఎస్ ప్రాజెక్ట్ ఆఫీస్ ని ఏర్పాటు చేయాలి.

### గంగాధర నూతన కోర్టు :

ఇవి అన్నియు చాలవి అన్నట్లు కరీంనగర్ కోర్టు పరిధిలో ఉన్న చొప్పదండి మండలం ను నూతనంగా ఏర్పాటు కాబోతున్న గంగాధర కోర్టులో కలపాలని అనుకుంటున్నారు దీనివలన నేరుగా కరీంనగర్ కు రోడ్డు మరియు రవాణా మార్గము బస్సు సౌకర్యం ఉన్నది అదే గంగాధర కోర్టులో చొప్పదండి మండలాన్ని కలిపినట్లయితే గంగాధరకు చొప్పదండి నుండి నేరుగా రవాణా సౌకర్యము లేదు గంగాధరకు వెళ్లాల్సి ఉంటే కరీంనగర్ వెళ్లి గంగాధర కు వెళ్లాల్సి ఉంటుంది లేకపోతే ప్రత్యేకంగా వాహనాన్ని ఏర్పాటు చేసుకొని గంగాధర కు వెళ్లాల్సి ఉంటుంది దీని వలన గంగాధర కోర్టుకు వెళ్లాల్సిన వారికి ఎంతో రవణా చార్జీలు వ్యయ ప్రయాసలకు గురి అవుతారు. కావున ఇప్పటికైనా గంగధరలో నూతనంగా ఏర్పాటు చేయు కోర్టులో చొప్పదండి మండలాన్ని విలీనం చేద్దామనుకుంటున్న నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి

చొప్పదండిలో ఉన్నత సామాజిక ఆసుపత్రి స్థాపించినప్పటికీ ఉన్నత సామాజిక ఆసుపత్రిలో ఉండవలసినటువంటి పూర్తిస్థాయి సౌకర్యాలు ఇప్పటికీ సమకూరలేదు అదేవిధంగా పోస్ట్మార్టం సౌకర్యముకూడా ఏర్పాటు చేయలేదు. అయితే గత రెండు నెలల క్రితం స్తానీక ఎమ్మెల్యే 100 పడకల ఆస్పత్రిని 37 కోట్లతో మంజూరు చేసినారు . ఈ ఆస్పత్రి స్తానీక జూనియర్ కాలేజీ సమీపంలో ఏర్పాటు చేయాలని నిర్ణయించారు .

### పోస్ట్ మెట్రిక్ హాస్టల్స్ :

2008వ సంవత్సరంలో అప్పటి రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వం ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ లు లేని నియోజకవర్గం కేంద్రాలలో 65 ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ లను నూతనంగా ఏర్పాటు చేసినది అందులో భాగంగా చొప్పదండిలో కూడా నూతనంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేసినారు తర్వాత దీనికి పక్క భవనం రెండు కోట్ల రూపాయలతో నిర్మించినారు గత నాలుగు సంవత్సరాల నుంచి అడ్మిషన్లు లేక ఈ యొక్క డిగ్రీ కళాశాలలో అడ్మిషన్లు తీసుకోవడం లేదు.

2008లో అప్పటి ప్రభుత్వం ఏర్పాటు చేసినటువంటి బిసి బాలికల కళాశాల స్థాయి వసతి గృహం గత రెండు సంవత్సరాల క్రిందటి వరకు కళాశాల స్థాయి విద్యార్థులతో నడిచినది కానీ గత రెండు సంవత్సరాల క్రితం దీనిని కరీంనగర్ కి మార్చినారు అలాగే 2011లో చొప్పదండిలో ఏర్పడాల్సిన బిసి బాలుర కళాశాల స్తాయి విద్యార్థి వసతి గృహాన్ని చొప్పదండి లో ఏర్పరచకుండా అప్పటి శాసనసభ్యుడు రామడుగు మండలంలోని వెదిరలో ఏర్పాటు చేసినాడు .నియోజకవర్గ కేంద్రం మున్సిపాలిటీ అయిన చొప్పదండిలో ఇంటర్ డిగ్రీ పీజీ బీఫార్మసీ బీఈడీ కళాశాలలు ఉన్నాయి అదే వెదిర లో ఎటువంటి కళాశాలలు లేవు కావున ఈ యొక్క బీసీ బాలుర కళాశాల వసతి గృహాన్ని చొప్పదండి కి మార్చవలెను.

మొదటి సాధారణ ఎన్నికలప్పటినుండి చొప్పదండి శాసనసభ నియోజకవర్గ కేంద్రంగానే కొనసాగుతున్నది . అయితే అప్పటినుండి ఇప్పటివరకు ప్రభుత్వ కార్యాలయాలు కేటాయింపులో చొప్పదండి వివక్షతకు గురి అవుతూనే ఉన్నది. తాలూకా వ్యవస్థ బ్లాక్ వ్యవస్థ ఏర్పడినప్పుడే చొప్పదండికి మొండి చెయ్యి చూపడం జరిగింది .మొదట బ్లాక్ ను చొప్పదండి లోనే ఏర్పాటు చేద్దామనుకున్నప్పటికీ ఇక్కడి నాయకుల యొక్క నిర్లక్ష్యం వలన అది గంగాధర కు తరలిపోయినది. ముఖ్యం గా చొప్పదండి పట్టణం నుండి చొప్పదండి మండలం నుండి ఎవరు కూడా చొప్పదండి ఎమ్మెల్యే గా ఇప్పటి వరకు ఎన్నిక కాకపోవటం కూడా ఒక కారణం గా చెప్పుకోవచ్చును. ఎందుకంటే చొప్పదండి పట్టణం నుండి ఎన్నికయిన ఎమ్మెల్యే అయితే స్తానీక అవసరాలు తెలిసి వుండేవని ప్రజలు అనుకుంటున్నారు .

### ఇప్పటికయినా ఆఫీసుల ఏర్పాటుకు కృషి చేయాలి :

ఇప్పటికి అయిన చొప్పదండి పట్టణంలోని, అలాగే చొప్పదండి మండలంలోని ప్రజా ప్రతినిధులు అందరూ సమిష్టిగా చొప్పదండిలో ఏవైతే స్థానికంగా ఉండాల్సి న కార్యాలయాలను ఇప్పటికైనా ఎమ్మెల్యే సంబంధిత మంత్రులు సంబంధిత రాష్ట్రస్థాయి అధికారులకు విన్న వించి చొప్పదండిలో ఏర్పాటు చేయించాలని ప్రజలు కోరుతున్నారు.దీనివలన ప్రతి చిన్న పనికి గంగాధర కు వెళ్లాల్సిన భారం చొప్పదండి పట్టణం , మండల ప్రజలకు తప్పుతుందని ప్రజలు అనుకుంటున్నారు.

# దేశంలో దివ్యాంగులకు అధిక పెన్షన్ ఇస్తున్న ఏకైక ప్రభుత్వం కేసీఆర్ ప్రభుత్వం

- దివ్యాంగులకు అండగా నిలిచింది కేసీఆర్
- స్థానిక బిడ్డనైన నన్ను కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలి
- చొప్పదండి బీఆర్ఎస్ అభ్యర్థి సుంకె రవిశంకర్

చొప్పదండి /కరీంనగర్ ,నవంబర్ 07 (అక్షరం న్యూస్ కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం లోని గంగాధర మండలం మధురానగర్ వి ఏ ఎస్ ఫంక్షన్ హాల్లో దివ్యాంగుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు .

ఈ సమావేశంలో రవిశంకర్ మాట్లాడుతూ. దివ్యాంగుల సంక్షేమమే పరమావధిని ,దివ్యాంగులకు దేశంలో ఎక్కడ లేని విధంగా అత్యధిక పెన్షన్ 4016 రూపాయలు ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణఅని,

తెలంగాణలో నవంబర్ 30వ తేదీన జరగనున్న సార్వత్రిక ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని బీఆర్ఎస్ అధినేత ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించిన బీఆర్ఎస్ ఎన్నికల మేనిఫెస్టో రాష్ట్ర ప్రజల ఆశలకు అనుగుణంగా ఉందని, .అన్ని వర్గాల జీవితాల్లో వెలుగులు నింపేలా ఉంది.మేనిఫెస్టో, అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూసి ఓటు వెయ్యండి. తెల్లరేషన్ కార్డున్న ప్రతి పేదింటికి కేసీఆర్ బీమా పథకం కింద రూ.5లక్షలు బీమా ఇవ్వడం..ప్రతి కుటుంబానికి సన్నబియ్యం పంపిణీ చేస్తామనడం,ప్రతి పేదింటి మహిళకు రూ.400లకే గ్యాస్ సిలిండర్ సరఫరా చేస్తామని ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించారని అన్నారు .ప్రస్తుతం ఉన్న ఆసరాను రూ.5వేలకు,దివ్యాంగులకు రూ.6వేలకు పెంచడం అభాగ్యులకు ఆర్థిక భరోసానిస్తుంది.దేశానికి అన్నం పెట్టే రైతన్నకు పంటపెసునకే రవి శంకర్ కోరారు . పెట్టుబడి సాయాన్ని రూ.16వేలకు పెంచడం జరుగుతుందని ,బీఆర్ఎస్ ఎన్నికల మేనిఫెస్టో రైతులను,మహిళలను ,అన్ని వర్గాలను దృష్టిలో పెట్టుకుని రూపొందించడం కేసీఆర్ కార్యదక్షతను తెలియజేస్తుంది.బీఆర్ఎస్ ఎన్నికల మేనిఫెస్టో అన్ని వర్గాల జీవితాల్లో వెలుగులు నింపుతుందిని ,ఆరోగ్య శ్రీ చికిత్స మొత్తాన్ని 15లక్షలకు పెంచుతాం.వ్యవసాయానికి 24గంటల కరెంటు ఇవ్వడం లేదని విమర్శిస్తున్న కాంగ్రెస్, బిజెపి నాయకులు మీరు ఎప్పుడైనా ఎక్కడైనా కరెంటు తీగలు పట్టుకుంటే తెలుస్తుందని,స్థానిక బిడ్డనైన నన్ను ఆశీర్వదించాలని కోరారు.నియోజకవర్గ అభివృద్దే ధ్యేయంగా పని చేస్తున్నానని సుంకె రవిశంకర్ అన్నారు.గతంలో స్థానికేతరులు ఎమ్మెల్యేలుగా గెలిచి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయలేకపోయారు.ఎన్నికల ముందు వచ్చి తర్వాత వెళ్లిపోయే నాయకులకు ఈ ప్రాంతం మీద మమకారం ఉండదు.పార్టీలకు అతీతంగా నేను అభివృద్ధి, సంక్షేమ పథకాలను అందజేస్తున్నాని అన్నారు.అందరికీ అందుబాటులో ఉంటున్న.ఏ ఆపద వచ్చినా నేను అండగా నిలుస్తానని అన్నారు.

60 ఏండ్లు పరిపాలించిన కాంగ్రెస్ పార్టీ ఏమీ చేయలేదని అన్నారు.





## కాంగ్రెస్ అభ్యర్థి ఇందిరా మండలంలో పర్యటన



జనగామ జిల్లా/ రఘునాథపల్లి /(అక్షరం న్యూస్) నవంబర్ 7 :

స్టేషన్ఘన్పూర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సింగపురం ఇందిరా రఘునాథపల్లి పర్యటనలో భాగంగా నేడు( బుధవారం)ఉదయము 7:00కు కుర్చపల్లి 9 :00 అయ్యవారిగూడెం

సాయంత్రం 5:30 కు దాసన్న గూడెం 6:30 కు కోమల్ల 7:30 కు గోవర్ధనగిరి గ్రామాలలో ఎన్నికల పర్యటనలో పాల్గొంటారని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు కోళ్ల రవి గౌడ్ తెలిపారు . కావున ప్రజా ప్రతినిధులు, గ్రామ పార్టీ అధ్యక్షులు, మండల నాయకులు, జిల్లా నాయకులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, నాయకులు, హాజరై ఈ కార్యక్రమాన్ని దిగ్విజయం చేయాలని రవి గౌడ్ కోరారు

## బీఆర్ ఎస్ నుంచి కాంగ్రెస్ లో చేరిన 200 మంది యువకులు



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / నవంబర్ 07/ అక్షరం న్యూస్ : ప్రజలు కాంగ్రెస్ పార్టీని పూర్తి స్థాయిలో విశ్వసిస్తున్నారని రాజేంద్రనగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కస్తూరి నరేందర్ అన్నారు. మంగళవారం నార్సింగి మున్సిపల్ పరిధిలోని వట్టినాగులపల్లి గ్రామంలో ప్రదీప్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కస్తూరి నరేందర్ ముదిరాజ్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలోకి 200 మంది చేరారు. గౌల్లిదొడ్డి నుంచి 50 మంది బిఆర్ఎస్ నాయకులు గణేష్ సింగ్ చేరారు. ఈ సందర్భంగా కస్తూరి నరేందర్ మాట్లాడుతు బీఆర్ఎస్ ప్రభుత్వం వ్యతిరేక విధానాలను ప్రజలలోకి తీసుకెళ్లి ప్రభుత్వ వైఫల్యాలు ప్రజలకు వివరించాలి అన్నారు.కాంగ్రెస్ అధికారంలో ఉండగా ఎన్నో అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేసిందన్నారు. ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రజల మద్దతుతో తిరిగి అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో మద్దూరి నరేష్ కుమార్, సతీష్,శ్రీనివాస్,బాలకృష్ణ , ప్రేమ్ రావు, నాగరాజ్ ,స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా నామినేషన్ వేయనున్న మదన్మోహన్



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/నవంబర్ 7/అక్షరం న్యూస్: టిపిసిసి ఉపాధ్యక్షుడు ఎ ల్లారెడ్డి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్య ర్థిగా కలకుంట్ల మదన్ మోహన్ నేడు ఉద యం ఉదయం11 గంటలకుతన నామినే షన్ పత్రాన్ని దాఖలు చేయనున్నట్లు తెలి పారు కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి కా ర్యకర్తలతో కలిసి నడకన ఎల్లారెడ్డి ప్రధాన రహదారి గుండా వెళ్లి నామినేషన్ పత్రాన్ని దాఖలు చేయనున్నట్లు ఈ కార్యక్రమానికి నియోజకవర్గ ఆయా మండలాల ఎస్సీ ఎ స్టీ బిసి మైనారిటీ వర్గాలకు చెందిన అధ్య క్షులు ఉపాధ్యక్షులు జడ్పిటిసిలు ఎంపీటీ సీలు సర్పంచులు పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని సంపూర్ణ మద్దతు తెల పాలని విజ్ఞప్తి చేశారు

## కాంగ్రెస్,బిజెపిలను ప్రజలను నమ్మేస్థితి లేదు

- అభివృద్ధి చేసిన బిఆర్ఎస్‌కే పట్టం కట్టాలి
- మరోమారు ఎమ్మెల్యేగా సేవలందిస్తా
- కరీంగనర్ ప్రచారంలో మంత్రి గంగుల

కరీంనగర్,నవంబర్7 అక్షరం న్యూస్:

బీజేపీ కాంగ్రెస్ పార్టీలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. రానున్నది కెసిఆర్ బీఆర్ఎస్ ప్రభుత్వమేనని అన్నారు. అభివృద్ధి చేసిన వారికే ఓటు వేయండితనను గెలిపించి అసెంబ్లీకి పంపిస్తే కరీంనగర్ నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానని గంగుల అన్నారు. మంగళవారం రోజు ఎన్నికల ప్రచారంలో భాగంగా మాజీమంత్రి గంగుల కమలాకర్ ముగ్ధంపుర్ , మందులపల్లి గ్రామాల్లో ప్రచారం కొనసాగించారు గడప గడపకు వెళ్లి మరోసారి ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారుకాంగ్రెస్ బిజెపిలకు విలువైన ఓటు వేసి వృధా చేయొద్దని, ఆ రెండు పార్టీలు ఒకటేనని... వారికి అధికారం కట్టబెడితే... మరోసారి తెలంగాణను ఆంధ్రలో విలీనం చేసి... ఇక్కడి సంపదను కొల్లగొడుతారని గంగుల అన్నారు. కరీంనగర్ రూరల్ మండలంలోని ముగ్ధంపుర్ , మందులపల్లి గ్రామాల్లో మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్థులు మంగళ హారతులు, గజమలతో స్వాగతం పలికారు. డప్పు చప్పుళ్ళ మధ్య పాదయాత్రగా ఇంటింటికి తిరుగుతూ ఓటు అభ్యర్థించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఓటు అమూల్యమైనదని ఒక్క ఓటు తప్పు జరిగితే తెలంగాణ మళ్ళీ అంధకారం అవుతుందని అన్నారు. నిత్యం ప్రజల్లో ఉండే నాయకుడు కావాలా... లేదా ఎన్నికలప్పుడే కనిపించి ఆ తర్వాత కనిపించకుండా పోయి.. జైలుకు వెళ్లి వచ్చే నాయకుడు కావాలో ఆలోచించుకోవాలన్నారు.

# సింగరేణి తెలంగాణకు కొంగు బంగారం

- దాన్నిముంచింది కాంగ్రెస్ పార్టీనే
- సింగరేణిలో 49శాతం కేంద్రానికి కట్టబెట్టారు
- బిజెపి కూడా సింగరేణి ప్రైవీటీకరణకు కుట్ర
- చెన్నూరు సభలో సిఎం కెసిఆర్ విమర్శల దాడి

చెన్నూరు,నవంబర్7 అక్షరం న్యూస్:

అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో సీఎం కేసీఆర్ జోరు పెంచారు. ప్రత్యర్థి పార్టీలైన కాంగ్రెస్, బీజేపీలపై ఆయన వాడీవేడి విమర్శలు చేస్తున్నారు. తాజాగా చెన్నూరు నియోజకవర్గంలో జరిగిన ప్రజా ఆశీర్వాద సభలో సీఎం.. కాంగ్రెస్ పార్టీపై నిప్పులు చెరిగారు. నాటి కాంగ్రెస్ నేతల చేతగాని తనంవల్లే సింగరేణిలో కేంద్రానికి 49 శాతం వాటా ఇచ్చిందని మండిపడ్డారు. ఇప్పుడు బీజేపీ కూడా సింగరేణిని ప్రైవేటీకరించేందుకు కుట్ర చేస్తున్నదని ఆరోపించారు.తెలంగాణను మునగగొట్టింది వాళ్లే. ప్రాజెక్టులు కట్టకుండా బంద్ చేసింది వాళ్లే. సాగు నీళ్లు రాకుండా చేసింది వాళ్లే. సింగరేణి లాంటి కంపెనీలను ముంచింది కూడా కాంగ్రెస్ పార్టీనే. బాల్క సుమనో, కేసీఆరో కాదు. ఇది మీ అందరికి తెలుసు. అందుకే బాగా ఆలోచించి ఓటు ఎవరికి వేయాలో నిర్ణయం తీసుకోవాలని కోరుతున్నాని అన్నారు. 'సింగరేణి తెలంగాణకు కొంగు బంగారం. సింగరేణి 134 ఏళ్ల చరిత్ర ఉన్న కంపెనీ. మన అదృష్టానికి సింగరేణిని ప్రకృతి ప్రసాదించింది. ఇక్కడ బొగ్గు దొరుకుతున్నది. తెలంగాణలో 10 కోట్ల బిలియన్ టన్నుల బొగ్గు ఉన్నది. ఇప్పటివరకు ఒకటిన్నర కోట్ల బిలియన్ టన్నుల బొగ్గు కూడా వెలికి తీయలే. ఇంకా 8.5 కోట్ల బిలియన్ టన్నుల బొగ్గు ఉన్నది. అసుంటి సింగరేణిని మునగ గొట్టినోడు ఎవడు..? ఇది అచ్చంగా తెలంగాణ కంపెనీ. దీంట్లో ఎవరి వాటా లేకుండె. నిజాం కాలంలో పెట్టుకున్న కంపెనీ ఇది. నాటి కాంగ్రెస్ ప్రభుత్వం పరిపాలన చేతగాక కేంద్రం దగ్గర అప్పులు తెచ్చి?ంది. ఆ అప్పులు తిరిగి కట్టలేక సింగరేణిలో కేంద్రానికి వాటాను కట్టబెట్టింది. ఇంతచేసి ఇప్పుడు ఫోజులు కొట్టడానికి కాంగ్రెస్ పార్టీకి సిగ్గుండాలె. సింగరేణిని ఎవడమ్మిండు..? చేతగాక 49 శాతం వాటాను కేంద్రానికి కట్టబెట్టింది కాంగ్రెస్ పార్టీ కాదా..?' అని ఆగ్రహం వ్యక్తం చేశారు. 'సింగరేణి కార్మికులు చనిపోతే నాడు రూ.లక్ష ఇచ్చి చేతులు దులుపుకున్నరు. లక్ష చాలదని గొడవ చేసిన కార్మికులను జైళ్లల్ల పెట్టిండ్రు. తెలంగాణ ఏర్పడక ముందు సింగరేణికి రూ.414 కోట్ల లాభం ఉండె. తెలంగాణ వచ్చినంక ప్రణాళికతో ముందుకు పోవడంతో, కార్మికులు ఉత్సాహంగా పనులు చేయడంతో ఇప్పుడు రూ.2,184 కోట్ల లాభానికి సింగరేణి చేరుకుంది. కార్మికులకు దసరా, దీపావళి బోనస్ మునుపెన్నడూ మూడునాలుగు వందల కోట్ల రూపాయలు కూడా ఇవ్వలే. ఈ ఏడాది రూ.1000 కోట్ల లాభాలను కార్మికులకు పంచుతున్నం. కాంగ్రెస్ రాజ్యంల లాభాల్లో కార్మికులకు 18 శాతమే వాటా ఇచ్చిండ్రు. ఇప్పుడు 32 శాతం వాటా ఇస్తున్నం. ఒక్కో కార్మికునికి సగటున రూ.2.5 లక్షల వరకు వస్తున్నది' అని చెప్పారు. 'గతంలో సింగరేణి కార్మికులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలంటే బ్రహ్మాసోద్యం. కానీ ఇప్పుడు 45 వేల మంది కార్మికులకు ఇళ్ల స్థలాలు ఇచ్చినం. ఇంక్రిమెంట్‌లు ఇచ్చినం' అని సీఎం చెప్పారు. అదేవిధంగా 'డిపెండెంట్ ఉద్యోగాలను ఊడగొట్టింది కూడా కాంగ్రె స్ పార్టీనే. కాంగ్రెస్, కమ్యూనిస్ట్ యూనియన్‌లే డిపెండెంట్ ఉద్యోగాల ్తల్ మీద సంతకం పెట్టినయ్. మళ్లీ బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చినంకనే డిపెండెంట్ ఉద్యోగాలను పునరుద్ధరించినం. అంతకుముందు పదేళ్లు అధికారంలో ఉన్న కాంగ్రెస్ కల్పించిన ఉద్యోగాలు కేవలం 6,400. గత పదేళ్లలో బీఆర్ఎస్ పార్టీ కల్పించిన ఉద్యోగాలు 19,400. వాళ్లకు మాకు ఉన్న తేడా ఇది. కార్మికులు ఇండ్లు కట్టుకుంటమంటే రూ.10 లక్షల రుణం ఇస్తున్నం' అని సీఎం అన్నారు. బీజేపీపై కూడా సీఎం కేసీఆర్ విమర్శలు గుప్పించారు. 'ప్రధాని మోదీకి ప్రైవేటైజేషన్ పిచ్చిపట్టకుంది. విమానాలు ప్రైవేటైజేషన్, రైళ్లు ప్రైవేటైజేషన్, ఓడలు ప్రైవేటైజేషన్, చివరికి బొగ్గు కూడా ప్రైవేటైజేషన్ అం టడు ప్రధాని నరేంద్ర మోదీ. మన బొగ్గును మనమెందుకు ప్రైవేటైజ్ చేయా లె..? మళ్ల వాన్ని బిచ్చమెందుకు అడుక్కోవాలె..? సింగరేణితో ఎంతో మందికి ఉద్యోగాలు. ఎంతో మందికి ఉపాధి అవకాశాలు. ఇన్ని కల్పిస్తున్న ఈ సింగ రేణి బొగ్గును కూడా ఊడగొట్టాలని వాళ్లు ప్రైవేటైజేషన్ దుకాణం పెట్టిన్రు. కాంగ్రెస్ కథ అట్లుంటే, బీజేపీ పార్టీ వైఖరి ఇట్లున్నది' అని ఎద్దేవా చేశారు.

## ఇక ఫోన్ నంబర్ లేకున్నా కూడా వాట్సాప్ !

న్యూ ఢిల్లీ, నవంబర్ 7అక్షరం న్యూస్:

వాట్సాప్ ఖాతా ఫోన్ నంబర్‌తో అనుసంధానమై ఉంటుంది. ఒకవేళ ఆ ఫోన్ నంబర్ యాక్టివ్ లేకపోతే, ఫోన్ ఎక్కడైనా పోతే.. దాంట్లో ఉన్న వాట్సాప్ ఖాతాను కూడా యూజర్ కోల్పోయినట్టే. ఈ సమస్యను తొలిగించేందుకు ఫోన్‌నంబర్ అవసరం లేకుండా వాట్సాప్ సేవల్ని పొందే కొత్త ఫీచర్‌ను అందుబాటులోకి తీసుకొస్తున్నట్టు కంపెనీవర్గాలు తెలిపాయి. ఫోన్ నంబర్‌తో కాకుండా యూజర్ల ఈ-మెయిల్ వెరిఫికేషన్‌తో వాట్సాప్ ఖాతాను అనుసంధానం చేసే ప్రక్రియపై కంపెనీ పరీక్షలు నిర్వహిస్తున్నట్టు సమాచారం. వాట్సాప్ లేటెస్ట్ అప్‌డేట్‌తో మరిన్ని ఫీచర్స్, గోప్యతపై మెరుగైన పద్ధతుల్ని తీసుకురాబోతోంది.




Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609